

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 30 పేజీలు : 10+4 వెల : 6.50



ఈటలకు బిజెపి హైకమాండ్ నుంచి పిలుపు 2లో

మరింత ముందుకు నైరుతి.. 3 రోజులు వర్షసూచన 3లో


## మాగుంట బెయిలు 5 రోజులకు కుదింపు

### ఢిల్లీ లిక్కర్ స్కాం

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితుడుగా వున్న వైఎస్సార్సీ ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన రెండు వారాల మధ్యంతర బెయిల్‌ను సుప్రీం కోర్టు ఐదు రోజులకు కుదించింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు జూన్ 12వ తేదీన రాఘవ లొంగిపోవాలని ధర్మాసనంఆదేశించింది. తన అమ్మమ్మకు అనారోగ్య కారణాలు చూపుతూ తనకు ఆరు వారాల మధ్యంతర బెయిల్ కావాలని రాఘవ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. దీనిపై విచారించిన హైకోర్టు రాఘవకు రెండు వారాల మధ్యంతర బెయిల్‌ను గురువారం మంజూరు చే యడం విదితమే. అయితే రాఘవకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన రెండు వారాల మధ్యంతర బెయిల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అధికారులు సుప్రీం కోర్టులో గురువారం నాడు సవాల్ చేశారు. రాఘవపై వున్న అభియోగాలు తీవ్రమైనవైనందున ఆయనకు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను వెంటనే రద్దు చేయా

≫2



## పేపర్ లీక్ స్కాం రూ. 1.63 కోట్లు!

- ఇప్పటిదాకా 49 మంది అరెస్టు
- వారిలో 16 మంది దళారులు
- కొనసాగుతున్న విచారణ
- గ్రూప్-1 పేపర్‌ను అందుకొన్నవారిలో ముగ్గురు పిఎస్‌సి ఉద్యోగులే
- చార్జిషీటు దాఖలు చేసిన సిట్

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో మూడు నెలల వ్యవధిలోనే ఈ కేసును విచారిస్తున్న సిసిఎస్ సిట్ అధికారులు ఛార్జిషీట్‌ను నాంపల్లి కోర్టులో దాఖలు చేశారు. దీనికి సంబంధించి శుక్రవారం నాడు సిట్ అధికారులు కోర్టులో ఛార్జిషీట్ పత్రాలను అందజేశారు. ఈకేసులో ఇప్పటి వరకు 49 మందిని అరెస్టు చేశామని, ఇదే సమయంలో నిందితుల తరపున 1.63కోట్లరూపాయల లావాదేవీలు జరిగాయని తేలినట్లు సిట్ అధికారులు వెల్లడించారు. దీనికి సంబంధించిన అన్ని వివరాలను స్వాధీనం చేసుకున్నామని, మరికొందరు నిందితులను అరెస్టు చేయాల్సి వుందని సిట్ అధికారులు కోర్టుకు తెలిపారు. అరెస్టయిన 49 మందిలో 16 మంది దళారులుగా వ్యవహరించారని, గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష రాసిన ప్రశాంత్ అనే నిందితుడు న్యూజీలాండ్‌లోవున్నట్లు తేలిందని అధికారులు తెలిపారు. ఎఇఇ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ అయిన తరువాత 13 మందికి, డిఎఒ పేపర్ లీక్ అయిన తరువాత ఎనిమిది మందికి, గ్రూప్ 1 ప్రిలిమ్స్ పేపర్ లీక్ అయిన తరువాత నలుగురికి

≫2

ఆ నలుగురికి గ్రూప్-1 హాల్ టిక్కెట్లు ఇవ్వండి :హైకోర్టు 7లో

## దివ్యాంగుల పెన్షన్ మరో వెయ్యి పెంపు

### ధరణి వద్దన్నవారిని బంగాళాఖాతంలో కలపాలి

### సింగరేణిని ప్రైవేటుపరం చేయనివ్వం: నస్పూర్‌లో సిఎం కెసిఆర్

### కులవృత్తులవారికి లక్ష సాయం పంపిణీ





శుక్రవారం నస్పూర్‌లో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్. హాజరైన జనసందోహం

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో/నస్పూర్, జూన్ 9, ప్రభాతవార్త:** తన మూడు సంవత్సరాల కష్టంలో ధరణి పోర్టల్ ఏర్పాటు చేశానని, దీంతో రాష్ట్రంలో రైతుల కష్టాలు తీరాయని, దళారీ వ్యవస్థ కనుమరుగైందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని అన్న వాళ్లనే బంగాళాఖాతంలో కలపాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి మొదటగా నస్పూర్ పట్టణంలో నిర్మించిన బిఆర్‌ఎస్ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల భవనాన్ని ప్రారంభించి, సర్వమత పూజలు, ప్రార్థనలలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌ను కలెక్టర్ ఛాంబర్‌లో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నుండి 1658 కోట్ల రూపాయల వ్యవయంతో చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోదాదాపు లక్షఎకరాలకు నీరందించే చెన్నూర్ ఎత్తిపోతల పథకం, మందమర్రి మండలంలో సుమారు 500కోట్లతో ఏర్పాటు చేయనున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ, మంచి

≫2



## చేప ప్రసాదం సజావుగా పంపిణీ

### క్యూలో నిలబడిన వేలాదిమంది

**గోషామహల్,జూన్ 9 ప్రభాతవార్త:** కరోనా ప్రభావం వల్ల మూడు సంవత్సరాల పాటు నిలిచి పోయిన చేప ప్రసాదం.తిరిగి ఈ యేడు మృగశిర కార్తె బత్తిని కుటుంబీకులు ఆస్తమా వ్యాధి గ్రస్తులకు ఉచితంగా పంపిణి చేసే చేప ప్రసాదానికి శుక్రవారం భారత దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో తరలి రావడం కనిపించింది.మృగశిర కార్తె ఉదయం 8.గంటలకు ప్రారంభం కావడంతో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బత్తిని కుటుంబీకులు పంపిణి చేసే చేప ప్రసాదాన్ని తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. చేప ప్రసాదానికి భారీ ఎత్తున ఉబ్బసం వ్యాధి గ్రస్తులు చేప ప్రసాదం వేసుకునేందుకు తరలి వచ్చారు.బత్తిని సోదరులు తయారు చేసిన చేప ప్రసాదం

≫2

## 119 సీట్లకు అభ్యర్థులు రెడీ

### సిట్టింగ్‌లందరికి టిక్కెట్లు ఇచ్చే దమ్ము కెసిఆర్‌కు ఉందా?: పిసిసి చీఫ్ రేవంత్



శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 9 ప్రభాతవార్త:** తెలంగాణలోని 119 నియోజకవర్గాలలో మాకు అభ్యర్థులు రెడీగా ఉన్నారని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మీడియా చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి ఎవరైనా రావచ్చునన్నారు. మహారాష్ట్ర నుంచి బిఆర్‌ఎస్‌లో చేరుతున్న వారంతా కిరాయిమనుషులే అన్నారు. సిట్టింగ్‌లందరికి టికెట్లు ఇస్తామని దమ్ముంటే ప్రకటించమని కెసిఆర్‌కు సవాల్ చేస్తున్నా అన్నారు. డికె అరుణకు బిజెపి అధ్యక్షులు చేస్తే మంచిదే అన్నారు. బిజెపిని కూడా కాంగ్రెస్ వాళ్లే నడిపిస్తున్నట్లు అవుతుందన్నారు. బిజెపిని నడిపే బలం ఆ పార్టీ వాళ్లకు లేదని ఒప్పుకున్నట్లే కదా అన్నారు. బిఆర్‌ఎస్ వాళ్లు కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తున్నారని, అంటే వాళ్లు కాంగ్రెస్‌ను చూసి భయపడుతున్నారని అర్థమవుతుందన్నారు. పొత్తుల విషయంలో ఎన్నిలప్పుడు హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందన్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల తెలంగాణలో 5శాతం కాంగ్రెస్ పుంజుకుందన్నారు. వచ్చే ఎన్నికలలో ఎవరు సిఎం అనేదాంట్లో బిఆర్‌ఎస్‌వాళ్లకే స్పష్టత లేదన్నారు. స్పీకర్ పోచారం కెటిఆర్ సిఎం అవుతారన్నారు. కెటిఆర్, కెసిఆర్ సిఎం అవుతారు అంటున్నాడు, కాంగ్రెస్ సిఎం అభ్యర్థి ఎవరూ అని కెటిఆర్ అడుగుతున్నారన్నారు. కాంగ్రెస్ సిఎం అభ్యర్థిని ప్రకటన చేస్తే బిఆర్‌ఎస్ దుకాణం బంద్‌చేసుకుంటుందన్నారు. 119 నియోజకవర్గాలలో మాకు అభ్యర్థులు రెడీగా ఉన్నారన్నారు. పార్టీలోకి ఎవరైనా రావచ్చు. తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు అయితే ఇప్పుడు ఆయన నినాదం లిక్కర్, లీకులు, లిఫ్టులుగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఓపిఎస్ ఓల్డ్ పెన్షన్ విధానం అమలు చేస్తామన్నారు. ఓఆర్ఆర్ లీజు విషయంలో లీగల్ నోటీసులు రేపు సమాధానం చెప్తామన్నారు.

**'అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ రద్దు చేస్తాం'**

రాజకీయ భవిష్యత్తుకు యూత్ కాంగ్రెస్ ఒక మంచి వేదిక అని, పోరాడే వారికి భవిష్యత్తు ఉంటుందని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం యూత్‌కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సమావేశంలో టిపిసిసి

≫2



## బడిబాట ద్వారా 1.36 లక్షల మంది

### సోమవారం నుంచి స్కూళ్లు ఆరంభం

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 3 నుంచి ప్రారంభమైన బడిబాట ద్వారా 1,36,537 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పొందారు. వారిలో అంగన్‌వాడీల నుంచి వచ్చిన వారు ఉండగా.. ప్రైవేటు స్కూల్స్ నుంచి వచ్చిన వారు కూడా ఉన్నారు. మొత్తంగా 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఈ నెల 3 నుంచి బడిబాట ముగిసే(శుక్రవారం) నాటికి 1,36,537 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. శుక్రవారం ఒక్క రోజే కొత్తగా 8568 మంది 1వ తరగతిలో చేరారు. ఈ నెల 3 నుంచి ప్రారంభమైన బడిబాట ద్వారా వారం రోజుల్లో 1,36,537 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చుకో గలిగారు. సోమవారం (జూన్12) నుంచి పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం తిరిగి పునః ప్రారంభం కానున్నాయి. అయితే పాఠశాలలు పునః ప్రారంభం అయినప్పటికీ గ్రామాల్లో బడిబయట ఉన్న బడిఈడు పిల్లలను తిరిగి స్కూల్స్‌లో చేర్పించేందుకు చర్యలు తీసుకోనున్నారు.

అయితే సోషల్ మీడియాలో ప్రచారం సాగుతున్నట్టుగా ప్రభుత్వ పాఠశాలలకు వేసవి సెలవుల పొడిగింపు లేనట్టు స్పష్టమవుతుంది. శుక్రవారం రాత్రి వరకు కూడా పాఠశాలలకు వేసవి సెలవులు పొడిగిస్తున్నట్టు అధికారికంగా ఎటువంటి ఉత్తర్వులు వెలువడలేదు. కాబట్టి సోమవారం నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి.

జులై 1 నుంచి అమర్‌నాథ్ యాత్ర 5లో

## కాంగ్రెస్‌తోనే నా ప్రయాణం

### కేడర్‌కు సంకేతాలిచ్చిన పొంగులేటి



**ఖమ్మం, జూన్ 9, ప్రభాతవార్త ప్రతినిధి :** తమ భవిష్యత్ రాజకీయ ప్రయాణం కాంగ్రెస్ పార్టీతోనే కొనసాగుతుందని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పకనే చెప్పారు. శుక్రవారం ఉదయం ఖమ్మంలో ఏర్పాటు చేసిన ముఖ్య అనుచరుల సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలుచేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరితేనే మంచి భవిష్యత్ ఉంటుందని అనుచరులందరూ తమ అభిప్రాయాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో మీ మాటే నామాట అంటూ కాంగ్రెస్‌లో చేరికపై స్పష్టమైన సంకేతాలిచ్చారు. వారం రోజుల వ్యవధిలోనే హైదరాబాద్ కేంద్రంగా ప్రకటన చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. చేరబోయే పార్టీలో విధివిధానాలు మాట్లాడుకున్నాక జాతీయ, రాష్ట్ర నేతలను ఆహ్వానించి ఖమ్మంలో కనీవిని ఎరుగని రీతిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసుకుందామని అన్నారు. కార్యకర్తల మదిలో ఏముందో తనకు

≫2


ప్రియురాలిని హత్యచేసిన పూజారి
- పెళ్లి చేసుకోమని పట్టుబట్టడంతో హత్య
- వివాహేతర సంబంధమే కారణం
- హత్య శంషాబాద్‌లోచేసి సరూర్‌నగర్ సెప్టిక్ ట్యాంక్‌లో వేశాడు
- తహసిల్దార్ కార్యాలయం వెనుక వెలికి తీసిన మృతదేహం

3లో







శుక్రవారం గోదావరిఖనిలో బ్రిడ్జివద్ద గోదావరి నదీపూజ చేస్తున్న సిఎం కెసిఆర్

# గోదావరి నదికి సిఎం కెసిఆర్ ప్రత్యేక పూజలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** మంచిర్యాల నుంచి గోదావరిఖని వెళ్లే బ్రిడ్జీపై నుంచి గోదావరి నదికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి కెసిఆర్ తిరుగు ప్రయాణం సమయంలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని గోదావరి నది బ్రిడ్జీపై ఆగి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు జిల్లాకలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్య నారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లు ఘన స్వాగతం పలికారు. గోదావరి నదిలోకి పూలను జల్లి, హారతి ఇచ్చి సిఎం కెసిఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక రాష్ట్రంలో నిర్మించుకున్న సాగునీటి ప్రాజెక్టుల ఫలితంగా 365 రోజుల పాటు మండు టెండలోనూ గోదావరి నది సజీవంగా ఉండటం పట్ల సిఎం కెసిఆర్ సంతృప్తి వ్యక్తంచేశారు. కార్య క్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తది తరులున్నారు.

# కాంగ్రెస్‌తోనే నా ప్రయాణం

≫ అర్థమైందని వారి ఆకాంక్షల మేరకే తన నిర్ణయం ఉంటుందని పొంగులేటి స్పష్టం చేశారు. ఓ పార్టీలోకి పోతున్నామంటే కొందరు విందులు చేసుకున్నారన్నారు. సొల్లు కబుర్లు, జోకుడు గాళ్లు కూడా పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని దానికి తన చిరునవ్వే సమాధానం అన్నారు. తన చిరునవ్వే సదరు నాయకులకు రాజకీయ సమాధానమని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి దండ వేస్తే శుద్ధి చేయించడం మీ నీచ సంస్కృతికి నిదర్శనం అన్నారు. ఇటువంటి నాయకులకు ప్రజలే తగిన సమాధానం చెబుతారన్నారు.
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాదు.. యావత్ రాష్ట్ర ప్రజల దృష్టి మొత్తం ఖమ్మంపైనే ఉందన్నారు. కార్యకర్తల అందరితో కలిసి రాజకీయ యుద్ధం చేస్తామన్నారు. పదవే కావాలనుకుంటే 2018లోనే పార్టీ ఫిరాయించేవాడినని, గడిచిన నాలుగున్నరేళ్లు తనకు పదవి లేదనే ఆలోచనే రాలేదన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా తానొక్కడికే పదవి ఉండేదని, కానీ ఇంతమంది ప్రజల అభిమానం తనకు దక్కేది కాదన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో ఖమ్మంలో మీటింగ్ ఏర్పాటు చేసి లక్షలాది మంది కార్యకర్తల సమక్షంలో పార్టీలో చేరుతానని స్పష్టం చేశారు. మనం చేరబోయే పార్టీ అగ్రనేతలందరూ ఖమ్మం వస్తారన్నారు. ఓ నెలా రెండు నెలలు ఇబ్బందులు ఉంటాయని తెలిపారు. పోలీసులు, అధికారులుకూడా గాలి ఎటువీస్తుందో చూస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి అభిమా నులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మరో వెయ్యి పెంపు

≫ ర్యాల, అంతర్గాం మధ్య గోదావరి నదిపై 164 కోట్ల రూపాయలతో నిర్మించనున్న వంతెన నిర్మాణ పనులను, హాజీపూర్ మండలం గుడిపేటలో 205 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వైద్య కళాశాల భవన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభలో కేసీఆర్ మాట్లాడుతూ దళితబంధు ద్వారా దళితులు అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందని, గతంలో 50 వేల మందికి అందించడం జరిగిందని, రెండవ విడతలో 1,30,000 మంది లబ్ధిదారులకు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణాలో దళితులకు, గిరిజనులకు, ముస్లిం, మైనార్టీ, బిసి పిల్లల కోసం ఒక వెయ్యి రెసిడెన్షియల్ పాఠశాలలను ఆంగ్ల మాద్యమంలో ప్రారంభించడం జరిగిందని, ఇందులో చదివే విద్యార్థులు ఆంగంలో దారాళంగా మాట్లాడే పరిస్థితిని కల్పించామన్నారు. దివ్యాంగులు పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచుతున్నట్లు ప్రకటించారు. మంచిర్యాల జిల్లా ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాష్ట్రంలో భూములు ధరలు భారీగా పెరిగాయన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్స వాలను రాష్ట్ర వాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.
కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్లలో చేయని అభివృద్ధి, ఇప్పుడు అధికారంలోకి వస్తే చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. 50 ఏండ్లలో జరగని అభివృద్ధిని 9 ఏండ్లలో చేసి, బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. సింగరేణి తెలంగాణ ప్రజల స్వంత ఆస్తి అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సింగరేణిని ఆగం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత సింగరేణి అద్భుత ప్రగతి సాధిస్తుందన్నారు. కారుణ్య నియామకాలతో సింగరేణి కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపామన్నారు. సింగరేణిని విస్తరించి ఉద్యోగాల గనిగా మారుస్తామన్నారు. జిఓ నెం 76 క్రింద సింగరేణి స్థలాల్లో నివాసాలు ఏర్పరుచుకున్న 22 వేల మందికి పట్టాలు పంపిణీ చేశామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి 2184 కోట్ల లాభాలు సాధించిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పలు ప్రభుత్వరంగ సంస్థలో పాటు సింగరేణి సంస్థను ప్రైవేట్‌పరం చేయాలని కుట్రలు పన్నుతుందన్నారు. కేంద్రం కుటిల చర్యలను ప్రజలు తిప్పికొట్టాలని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజాహిత సంక్షేమ కార్యక్రమాలతో విజయం పథంలో కొనుసాగుతున్న తెలంగా రాష్ట్రం దేశానికే ఆదర్శమని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతో పాటు ఆయిల్‌ఫామ్ సాగు విస్తీర్ణంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని, పట్టణాలు, పల్లెల అభివృద్ధిపై ప్రత్యేక కార్యాచరణ అమలు చేయడంతో జాతీయ స్థాయిలో అనేక అవార్డులు సాధించడం జరిగిందన్నారు.
వెనుకబడిన తరగతుల కుల వృత్తుల వారికి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకం క్రింద అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. రెండవ విడత గొర్రెల పంపిణీలో భాగంగా లబ్దిదారులకు యూనిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, ఎమ్మెల్సీ దండే విఠల్,జడ్పీ ఛైర్మన్లు నల్లాల భాగ్యలక్ష్మి, కోవ లక్ష్మి, ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, రేఖ నాయక్, ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, తెబొగకాసం రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర మల్లయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 5 రోజులకు కుదింపు

≫ లని వారు కోరారు. మధ్యంతర బెయి ల్ కోసం రాఘవ చూపిన కారణాలన్నీ అబద్ధాలేనని ఈడీ సుప్రీం కోర్టుకు వివరించింది. మొదల అమ్మమ్మకు అనారోగ్యం అని చెప్పిన రాఘవ ఆ తరువాత నానమ్మకు ఆరోగ్యం బాగోలేదని చెప్పాడని, చివరగా తన భార్య ఆత్మహత్యకు యత్నించిందని పేర్కొన్నాడని, వీటన్నింటిని పరిశీలించే క్రమంలో తన పిటిషన్‌ను రాఘవ వెనక్కు తీసుకున్నాడని ఈడీ తెలిపింది. డబ్బున్న వ్యక్తులు ఇలా చేయడం పరిపాటిగా మారిందని ఈడీ తరపు న్యాయ వాదులు వాదించారు. దీనిపై సుప్రీం కోర్టు ధర్మాసనం శుక్రవారం నాడు విచారణ జరిపి రాఘవకు హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను ఐదు రోజులకు కుదిస్తూ ఆదేశాలు జారీ చేసింది.
రాఘవ ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై బయట కు జైలు నుంచి రావడంతో జూన్ 12వ తేదీన ఆయన కోర్టులో లొంగిపోవాలని ధర్మాసనం ఆదేశించింది.



శుక్రవారం హైదరాబాద్‌లో చేప ప్రసాదం పంపిణీచేస్తున్న మంత్రి తలసాని

# చేప ప్రసాదం సజావుగా పంపిణీ

≫ వేసు కునేందుకుగాను క్యూలో నిల్చున్నారు. ప్రసాదం కోసం పంపిణి మూడు సంవత్సరాల పాటు నిలిచి పోవడంతో ఈ యేడాది ఉబ్బసం వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరిగే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు నగరానికి చెందిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రంగంలోకి దిగి చేపప్రసాదం ఏర్పాట్లపై గ్రేటర్ హైదరాబాద్‌లో వివిధ విభాగా లకు చెందిన అధికారులతో తరుచుగా సమావేశాలు ఏర్పాటు చేసి వివిధ రాష్ట్రాల నుంచి తరలి వచ్చే రోగులతో పాటు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు. మంత్రి తలసానిశ్రీనివాస్ యాదవ్ ఎప్పటికప్పుడు అధికారు లతో సమీక్షిస్తూ ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా సూచనలు, సలహాలు ఇచ్చారు. పోలీసు విభాగం, రెవెన్యూ అధికారులతో పాటు ఆయా విభాగాల అధికారులు విధులను నిర్వహించారు. నగర పోలీసు కమీషనర్ సి.వి.ఆనంద్ పర్యవేక్షణలో ట్రాఫిక్ డిసిపి, అదనపు డిసిపి, టాస్క్‌ఫోర్స్ డిసిపిలు, ఎసిపిలు, సిఐలు, ఎస్ఐలు అదనపు పోలీసుబలగా లతో బందో బస్తును ఏర్పాటు చేశారు.

**అధికంగా ఉత్తరాదివాసులే...**

చేప ప్రసాదం కోసం ఉత్తర భారతీయులు, అధికసంఖ్యలో తరలివచ్చారు. కాగా చేపప్రసాదం కోసం నగర ప్రజలు సాయంత్రం నుంచి చేప ప్రసాదం కోసం తరలిరావడం కనిపించింది. అస్తమా వ్యాధిగ్రస్థులు చేప ప్రసాదం పొందేందుకు గతంలో కంటే అధికంగా వ్యాధిగ్రస్తులు తరలిరావడం కనిపించింది. కాగా చేపప్రసాదం కోసం వేలాది మంది తరలివచ్చే ఎగ్జిబిషన్ మైదానంలో భారీ పోలీసు బలగాలను ఏర్పాట్లు చేశారు.

**దూద్‌బౌలిలో బత్తిని నివాసంలో ప్రత్యేకపూజలు..**

బత్తిని హరినాథ్‌గౌడ్ సోదరులు దూద్‌బౌలిలో తమ నివాసంలో పూర్వీకుల ఆచారం ప్రకారం ప్రత్యేక పూజలు చేసి చేప ప్రసాదాన్ని భారీ పోలీసు బందో బస్తుమధ్య నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానికి తీసుకుని వచ్చారు. బత్తిని సోదరులు ఉచితంగా చేప ప్రసాదం ఆస్తమా రోగులకుఅందిస్తున్నారు. ఆర్‌టిసి రైల్వే స్టేషన్లు, బస్‌స్టాండ్‌లతో పాటు విమానాశ్రయం తదితర ప్రాంతాలనుంచి స్పెషల్ బస్సులు నడిపారు.

# భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ డిస్మిస్

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి సిబిఐ కోర్టు డిస్మిస్ చేసింది. ఈ మేరకు శుక్రవారం నాడు సిబిఐ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గత ఏప్రిల్ నెల 16వ తేదీన భాస్కర్ రెడ్డిని సిబిఐ అధి కారులు కడపలో అరెస్టు చేయడం తెలిసిందే. అంతకు ముందు పలుమార్లు ఆయనను సిబిఐ విచారించడం విదితమే. అప్పటి నుంచి చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీ గా వున్న భాస్కర్ రెడ్డి వివేకా హత్య కేసులో ఏ7గా వున్నారు. విచారణ తరువాత భాస్కర్ రెడ్డిని ఎ8గా మార్చారు.

# ఈటలకు బిజెపి హైకమాండ్ నుంచి పిలుపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్9:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై బిజెపి ఫోకస్ చేయనుంది. బిజెపి నేత, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఢిల్లీకి బయలుదేరారు. ఈటల రాజేందర్‌కు బిజెపి హైకమాండ్ నుంచి పిలుపు వచ్చింది. రాజేందర్‌కు ప్రచార కమిటీ ఛైర్మన్ పదవి ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం చేరికల కమిటీ ఛైర్మన్‌గా ఆయనఉన్నారు. ఈటలతో పాటు డికె అరుణకుకూడా కీలకపదవి దక్కనున్నట్లు సమాచారం. మొత్తంగా తెలంగాణ బిజెపిలో కీలక పరిణామం చోటు చేసుకునే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.

# రూ. 1.63 కోట్లు!

≫ చేరినట్లు విచారణలో తేలిందని సిట్ అధికారులు తెలిపారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పేపర్ లీక్ అయిన తరువాత ఈ పేపర్‌ను అందుకున్న వారిలో ముగ్గురు టిఎస్‌పి ఎస్‌సి ఉద్యోగులు వున్నారని, మరో వ్యక్తి బయటి వాడని సిట్ అధికా రులు తెలిపారు. ప్రస్తుతం ఈకేసువిచారణదశలోనే వుందని అధికారులు వెల్లడించారు.
ఇటీవల ఈ కేసుకు సంబంధించి పెద్దపల్లి విద్యుత్ విభాగం డిఇ పూల రమేష్ సహకారంతో ఎఇఇ, డీఎఒ పరీక్షలో చూచిరాతకు పాల్పడిన ముగ్గురిని అరెస్టు చేశామని, వీరంతా హైటెక్ పద్ధతిన కాపీయింగ్‌కు పాల్పడినట్లు తేలిందని, వీరి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ వస్తువులను రామాంతపూర్‌లోని సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపామని సిట్ అధికారులు తెలిపారు. వీటిని విశ్లేషిస్తున్న సమయంలో మరి కొంత సమాచారం వెలుగు చూసిందని, ఇడి రమేష్ ఎఇఇ ప్రశ్నా పత్రాన్ని మరికొందరికి విక్రయించినట్లు తేలిందని వారు తెలిపారు. ఈకేసులో మరి కొందరు అరెస్టయ్యే వీలుందని, ఈ నేపథ్యంలో అదనపు ఛార్జిషీట్‌ను దాఖలు చేయాలని భా విస్తున్నామని సిట్ అధికారులు కోర్టుకు తెలిపారు.

**సిబిఐ విచారణ అవసరం వుందా...? అని ప్రశ్నించిన హైకోర్టు**

రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నా పత్రాల స్కాం కేసును సిబిఐకి బదలాయించాల్సిన అవసరం ఏమిటని హైకోర్టు శుక్రవారం ప్రశ్నించింది. ఈ స్కాంపై విచారణను సిట్ నుంచి సిబిఐకి బదలాయించాలని ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు బల్మూరి వెంకట్ సహా పలువురు అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన హైకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. దీనిపై వాదనలు వినిపించిన సర్కారు న్యాయవాది ఈ కేసును సిట్ సవ్యంగానే విచారిస్తోందని తెలిపారు. ఇప్పటి వరకు 49 మందిని అరెస్టు చేయగా శుక్రవారం నాడే ఛార్జిషీట్‌ను కూడా దాఖలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.
అయితే బల్మూరి వెంకట్ సహా ఇతర అభ్యర్థుల తరపున వాదించిన న్యాయవాది ఈ కేసు విచారణలో సిట్‌పై ఒత్తిడి వుందని, ఈ నేపథ్యంలో సిబిఐకి బదలాయించాలని కోరారు. దీనిపై జోక్యం చేసుకున్న హైకోర్టు సిట్ విచారిస్తున్న తరుణంలో టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంపై సిబిఐ విచారణ చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించింది. దీనిపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని సిట్‌తో పాటు టిఎస్‌పిఎస్‌సి అధికారులను ఆదేశించి, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

# 119 సీట్లకు అభ్యర్థులు రెడీ

≫ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ క్రియాశీలత పాత్రపై సమావేశంలో చర్చించారు. నాయకుడిగా మారడానికి యూత్ కాంగ్రెస్ ఒక వేదిక అన్నారు. ఇందుకు మాణిక్‌రావు ఠాక్రే మనకు ఉదాహరణగా పేర్కొన్నారు. 1200 మంది విద్యార్థి, యువత ప్రాణత్యాగాలతో తెలంగాణ ఏర్పడిందన్నారు. డబుల్ ఇంజన్ అంటే ఆదానీ, ప్రధాని అన్నారు. దేశాన్ని దోచుకోవడమే ఈ డబుల్ ఇంజన్ పని అన్నారు. వన్ నేషన్ వన్ పార్టీ అనేది బిజెపి రహస్య ఎజెండా అన్నారు. బిజెపి కుట్రలను చేధించి దేశంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. సెప్టెంబరు 17న కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తున్నామన్నారు. త్వరలో ఎన్నికలు రాబోతున్నాయన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకోసం మీరంతా కష్టపడి పనిచేయాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించి సోనియాగాంధీకి కానుక ఇవ్వాలన్నారు. 2024లో కాంగ్రెస్‌ను గెలిపించి రాహుల్‌ను ప్రధానిని చేయాలన్నారు. ఇందుకు అవసరమైన కార్యచరణపై యూత్ కాంగ్రెస్‌కు సమావేశంలో దిశా నిర్దేశం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో కొట్లాడేవారు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి నాయకులవుతారని సూచించాము. కష్టపడితే నాయకులు అవు తారు, దేశ భవిష్యత్తును మార్చుతారన్నారు. మోడి, కెసిఆర్‌లను గద్దె దించాలంటే యూత్ కాంగ్రెస్ క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. గడీల పాలన పునరుద్ధరించడానికి కెసిఆర్ ధరణిని తీసుకుని వచ్చార న్నారు. కొద్ది మంది భూస్వాముల కోసమే ధరణి తెచ్చారన్నారు. ధరణిని రద్దు చేస్తామన్నారు. రంగారెడ్డి, సంగారెడ్డి, మల్కాజిగిరి జిల్లాల్లో భూ అవకతకలు జరిగాయన్నారు.
గడీల పాలన పునరుద్ధరిదంచడానికే కెసిఆర్ ధరణి తీసుకుని వచ్చారన్నారు. బినామీల పేరిట సిఎం కెసిఆర్ వేల ఎకరాలకు కొట్టేశారన్నారు. కొద్దిమంది భూస్వాముల కోసమేనని, దీన్ని పూర్తిగా ఎత్తేవేస్తామన్నారు. 97శాతం భూవివాదాలకు ధరణి పోర్టల్ కారణం అన్నారు. 2004 నుంచి 2014 వరకు జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధం అన్నారు. 2014 తరువాత జరిగిన అభివృద్ధిపై కెటిఆర్, హరీష్ చర్చకు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ చేయనిది ఏదైనా మీరుచేసిఉంటే మేము క్షమాపణ చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామ న్నారు. కెసిఆర్ రద్దైన వెయ్యి రూపాయిలాంటి వాడు అని, మోడీ రెండు వేల రూపాయల లాంటి వాడని అన్నారు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు ఒక్క అవకాశంఇవ్వాలని, ఈ దొంగల పాలననుంచి విముక్తి కల్పిస్తా మన్నారు. తెలంగాణకు మంచి రోజులు రాబోతున్నాయని, కర్ణాటక ఫలితాలు తెలంగాణలో పునరావృతం అవుతాయన్నారు.

## వారం - వర్జ్యం

**10-6-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
సప్తమి సా.05-47; శతభిషం రా.07-34
వర్జ్యం రా.01-34 ల 03-04
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

**వృషభం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సమస్యలుంటాయి. ధన లాభం.

**మిథునం:** క్రయ-విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**కర్కాటకం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**సింహం:** ధార్మిక చింతన అలవడుతుంది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**కన్య:** వ్యాపారులకు లాభం. ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**తుల:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**వృశ్చికం:** ఉద్యోగం లభిస్తుంది. కుటుం బంలో శుభ కార్య ప్రస్తావన వస్తుంది.

**ధనుస్సు:** సాహస నిర్ణయాలు అమలు చేస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మకరం:** ఉన్నతాధికారం లభిస్తుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**కుంభం:** ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడు తుంది. వ్యాపారులకు యథాతథం.

**మీనం:** తీర్థ యాత్రలు చేస్తారు ఆర్థికంగా బాగుంటుంది. పనులు సకాలంలో పూర్తి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:09/06/23

| DAY - SINGAM SERIES Dr No:190 | DAY - KUIL SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.100000/- 132459 | 1st Prize Rs.100000/- 836836 |
| 2nd Prize Rs.7000/- 36490 | 2nd Prize Rs.7000/- 78997 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10076 14097 24629 25630 26715 | 04206 11851 23360 26939 29470 |
| 38203 47981 59569 77953 83111 | 35797 70184 70737 74100 98394 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0562 0605 2812 4180 5192 5632 8387 | 0324 0664 2186 2783 6269 7364 7571 |
| 8548 9647 9924 | 8279 8909 9912 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1562 2674 3026 3171 4367 6077 7374 | 0797 1249 2168 3107 3658 4887 5199 |
| 8730 9266 9672 | 6522 7368 9287 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1463 3251 4262 5498 6973 8805 | 0008 1636 3759 4508 5880 7324 9033 |
| 0491 1532 3345 4417 5743 7109 8878 | 0080 1797 3773 4514 5920 7633 9039 |
| 0644 1578 3405 4454 5813 7226 9163 | 0172 2264 3943 4576 6028 8029 9063 |
| 0743 1755 3408 4635 5882 7299 9256 | 0393 2343 3982 4592 6030 8085 9106 |
| 0762 1884 3432 4817 5883 7609 9297 | 0425 2349 3988 4652 6053 8154 9331 |
| 0899 1907 3602 4850 6004 7794 9467 | 0445 2414 4053 4695 6063 8250 9402 |
| 0956 2275 3651 4890 6018 8052 9543 | 0515 2434 4086 4745 6274 8319 9493 |
| 0982 2403 3729 4917 6131 8152 9878 | 0704 2492 4212 4772 6306 8341 9582 |
| 1008 2450 3776 4982 6218 8404 9920 | 0747 2609 4286 4803 6370 8440 9638 |
| 1061 2561 3811 5055 6546 8454 9948 | 0856 2742 4326 5257 6443 8545 9986 |
| 1136 2729 3903 5144 6598 8455 | 0886 2749 4358 5472 6725 8588 |
| 1141 2770 3942 5176 6617 8508 | 1047 3096 4369 5525 6776 8590 |
| 1159 3200 3976 5248 6760 8527 | 1359 3263 4396 5734 6790 8804 |
| 1221 3219 4118 5415 6938 8766 | 1447 3282 4409 5827 6918 8840 |
| 1236 3248 4168 5481 6955 8790 | 1629 3676 4440 5870 7214 8854 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:09/06/23

| DAY - ROSA SERIES Dr No:190 | DAY - DEAR SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.100000/- 717767 | 1st Prize Rs.100000/- 485321 |
| 2nd Prize Rs.7000/- 66470 | 2nd Prize Rs.7000/- 08886 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 28913 38813 48926 49460 54705 | 07488 33096 35578 40928 54814 |
| 62326 63630 77456 82838 97464 | 72385 77381 91692 97326 98270 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0276 0729 1121 1628 3386 4905 4926 | 0903 2698 3361 4436 4714 7098 7525 |
| 5452 8154 9596 | 7642 9646 9760 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1003 1230 1669 1818 2379 3675 4280 | 0130 0186 2394 3912 4115 4467 5598 |
| 7226 8451 9811 | 6595 7820 8900 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0073 2140 3678 4949 6553 7530 9005 | 0018 1614 3371 4645 6017 7409 8679 |
| 0100 2191 3784 4970 6587 7608 9036 | 0346 1881 3392 4996 6094 7480 9101 |
| 0306 2277 3786 5280 6678 7678 9271 | 0349 1916 3433 5021 6157 7503 9233 |
| 0602 2278 3873 5344 6813 7681 9416 | 0552 2291 3437 5074 6302 7583 9422 |
| 0622 2289 3915 5346 6866 7808 9604 | 0575 2369 3547 5084 6310 7604 9434 |
| 0881 2314 3948 5596 6903 8222 9647 | 0601 2568 3672 5206 6489 7786 9717 |
| 0988 2647 3982 5608 6988 8304 9767 | 0855 2647 3727 5425 6523 7926 9860 |
| 0994 3017 4150 5680 7007 8338 9781 | 1033 2735 3985 5450 6600 7927 9926 |
| 1083 3094 4421 5815 7069 8488 9880 | 1073 2796 4057 5502 6649 7985 9936 |
| 1097 3180 4489 5850 7072 8538 9952 | 1134 2984 4187 5559 6661 7989 9960 |
| 1266 3220 4512 5871 7082 8585 | 1197 3053 4309 5711 6718 8115 |
| 1361 3455 4545 5941 7164 8804 | 1258 3165 4325 5738 6805 8380 |
| 1627 3501 4680 5972 7212 8953 | 1263 3254 4425 5744 6934 8514 |
| 1927 3538 4743 6381 7373 8987 | 1293 3308 4430 5791 7235 8575 |
| 2088 3669 4899 6427 7529 8998 | 1466 3345 4497 5806 7402 8587 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:09/06/23

| DAY - THANGAM SERIES Dr No:190 | DAY - VAIRAM SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.100000/- 597487 | 1st Prize Rs.50000/- 229548 |
| 2nd Prize Rs.7000/- 15428 | 2nd Prize Rs.7000/- 75990 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 25083 29219 34895 44223 55902 | 07462 08235 16310 22966 24636 |
| 56642 56878 64691 76951 90628 | 49690 53581 68101 74098 83219 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0770 1101 1152 1735 2157 2720 3138 | 0187 1922 2494 3306 3957 4591 5787 |
| 3958 8573 9937 | 6631 6777 7945 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2614 3139 3974 4355 4922 4945 5800 | 0238 0952 1008 1412 4416 4502 4739 |
| 6534 7683 8729 | 7025 7101 9481 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0066 1221 2721 4870 6111 7521 8935 | 0010 1249 2927 4642 6482 7656 8925 |
| 0105 1258 2793 5073 6117 7791 9186 | 0030 1281 2946 4772 6507 7827 8959 |
| 0220 1418 3137 5132 6368 7832 9194 | 0121 1293 3147 5009 6565 7861 8979 |
| 0280 1525 3241 5212 6587 7841 9265 | 0231 1563 3712 5014 6596 7962 9079 |
| 0284 1637 3308 5270 6614 7920 9293 | 0367 1775 3727 5379 6625 7985 9310 |
| 0414 1667 3537 5285 6630 8054 9328 | 0382 1938 3810 5404 6651 8014 9382 |
| 0467 1716 3551 5346 6707 8251 9349 | 0560 1965 3837 5580 6946 8158 9388 |
| 0479 1736 3955 5697 6947 8291 9388 | 0600 1985 3846 5606 7024 8248 9405 |
| 0490 1871 4179 5701 6963 8500 9772 | 0628 2001 4059 5704 7112 8304 9648 |
| 0517 1982 4198 5771 7037 8523 9989 | 0767 2155 4173 5830 7373 8393 9748 |
| 0565 2207 4228 5779 7131 8547 | 0822 2187 4182 5935 7392 8394 |
| 0590 2318 4325 5781 7157 8621 | 0903 2554 4260 5963 7455 8472 |
| 1127 2340 4594 5812 7207 8657 | 1099 2644 4287 6240 7527 8623 |
| 1142 2375 4674 5911 7375 8801 | 1176 2645 4457 6343 7596 8670 |
| 1157 2443 4740 6000 7519 8859 | 1207 2751 4625 6438 7612 8679 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:09/06/23

| DAY - NALLANERAM SERIES Dr No:190 | DAY - MANI SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.50000/- 719267 | 1st Prize Rs.50000/- 536346 |
| 2nd Prize Rs.7000/- 13391 | 2nd Prize Rs.7000/- 91785 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 20120 25194 34891 37957 62240 | 08633 10501 21113 37401 47088 |
| 75858 80957 89764 92820 94109 | 54967 68523 97037 99337 99424 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1062 3532 4552 5512 5575 5648 6318 | 0543 1977 2340 3477 3700 4604 5693 |
| 8259 8492 8790 | 8158 8313 9225 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2654 2735 5735 6695 7752 8194 8981 | 1516 2190 3871 4740 5280 5397 7811 |
| 9345 9852 9988 | 7880 9214 9892 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0158 2031 3333 4681 6326 7645 8474 | 0024 2119 3352 4928 6115 7339 9054 |
| 0161 2227 3605 4696 6366 7668 8710 | 0110 2139 3438 5206 6195 7371 9124 |
| 0567 2283 3715 4831 6430 7734 8756 | 0170 2184 3621 5229 6323 7381 9293 |
| 0635 2286 3720 4929 6443 7770 8786 | 0219 2336 3706 5265 6327 7397 9446 |
| 0665 2369 3749 5063 6454 7771 8868 | 0370 2391 3889 5299 6353 7399 9538 |
| 0829 2605 4010 5129 6680 7846 9107 | 0868 2582 3930 5357 6368 7595 9568 |
| 0863 2659 4033 5301 6844 7931 9119 | 0936 2778 4138 5443 6378 7711 9643 |
| 0969 2726 4097 5459 7109 7954 9236 | 1036 2837 4166 5617 6402 7882 9667 |
| 1009 2770 4122 5678 7132 8241 9628 | 1064 2900 4212 5650 6488 7935 9843 |
| 1025 2871 4331 5809 7205 8260 9989 | 1111 3068 4305 5683 6710 8006 9967 |
| 1159 2915 4335 5959 7211 8344 | 1125 3086 4439 5760 6933 8330 |
| 1468 3093 4416 6030 7227 8364 | 1173 3223 4573 5791 6961 8960 |
| 1621 3160 4525 6214 7343 8375 | 1701 3228 4601 5885 7108 8984 |
| 1746 3224 4651 6222 7484 8402 | 1773 3256 4823 5915 7170 8997 |
| 1864 3256 4659 6272 7528 8456 | 1932 3262 4828 6071 7292 9041 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:09/06/23

| DAY - KUMARAN SERIES Dr No:190 | DAY - VISHNU SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.50000/- 558626 | 1st Prize Rs.50000/- 667714 |
| 2nd Prize Rs.7000/- 49407 | 2nd Prize Rs.7000/- 38645 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14121 27673 30113 39589 39930 | 00914 01353 16226 23227 32197 |
| 43288 43315 68835 75260 94348 | 35107 37546 51546 74831 89262 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0555 0807 1177 1671 3586 5699 5706 | 1106 1413 1936 2653 3402 4095 6317 |
| 6331 6485 7747 | 6585 7142 8021 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2444 2522 2816 4132 4293 4931 6468 | 0745 2293 3116 4241 5072 6105 7101 |
| 6573 6997 8759 | 7855 8065 8280 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0007 1273 3244 4735 6516 8143 9302 | 0111 1573 2599 3911 5196 6680 8751 |
| 0436 1379 3329 4840 6628 8203 9548 | 0262 1664 2603 3919 5202 6726 8977 |
| 0440 1514 3425 4847 6649 8253 9613 | 0269 1704 2836 4059 5287 6974 9058 |
| 0446 1625 3445 5066 6734 8304 9636 | 0273 1719 2923 4150 5681 7051 9067 |
| 0572 1778 3529 5163 6985 8335 9674 | 0294 1823 3123 4380 5742 7067 9166 |
| 0624 1799 3657 5179 7023 8433 9703 | 0316 1828 3126 4464 5951 7155 9322 |
| 0690 1824 3844 5281 7175 8475 9824 | 0785 1837 3246 4571 5978 7442 9476 |
| 0709 1892 3860 5334 7199 8536 9851 | 0902 1844 3389 4681 6056 7667 9557 |
| 0710 1992 4094 5447 7369 8544 9854 | 1226 1954 3432 4691 6096 7747 9798 |
| 0785 2104 4147 5553 7518 8580 9859 | 1277 2036 3487 4711 6117 8020 9976 |
| 0832 2273 4327 5689 7589 9079 | 1340 2084 3518 4719 6153 8060 |
| 0875 2416 4382 5904 7833 9103 | 1390 2117 3722 4812 6161 8165 |
| 0964 3055 4418 5918 7875 9155 | 1403 2144 3763 4851 6316 8253 |
| 0983 3068 4478 6232 7933 9185 | 1497 2226 3806 4861 6399 8434 |
| 1088 3111 4557 6314 8041 9245 | 1508 2363 3819 5044 6674 8640 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:09/06/23

| SWARNALAXMI SERIES Dr No:190 | DAY - LION SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.50000/- 417907 | 1st Prize Rs.50000/- 351326 |
| 2nd Prize Rs.7000/- 52993 | 2nd Prize Rs.7000/- 62437 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17609 28429 28898 39806 41337 | 16304 27256 38189 49820 51894 |
| 52417 63504 74791 85452 96560 | 62657 73275 84495 95320 95987 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0706 2259 3116 3711 5027 5635 6097 | 1570 2476 2642 3014 4548 4963 5233 |
| 6417 6720 8895 | 5502 8513 8585 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0320 0374 2788 3478 4132 4711 4893 | 1638 2159 2708 3639 4282 6224 6962 |
| 5430 7315 9486 | 7693 8557 9071 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0038 2152 3271 4654 5656 7343 8876 | 0077 0909 2554 4397 5628 7341 8727 |
| 0046 2254 3339 4842 5853 7438 8922 | 0104 1093 2732 4463 5761 7412 8745 |
| 0241 2307 3387 4899 5877 7569 9085 | 0230 1142 2842 4541 5962 7583 8909 |
| 0510 2355 3410 4951 5918 7573 9378 | 0271 1261 2973 4946 6056 7723 8984 |
| 0603 2386 3584 5026 6115 7925 9428 | 0358 1331 3053 5003 6140 7910 9036 |
| 0850 2412 3653 5030 6420 8021 9498 | 0394 1404 3292 5082 6268 7975 9189 |
| 0910 2516 3681 5063 6652 8184 9619 | 0409 1668 3495 5278 6290 7993 9290 |
| 1130 2523 3846 5138 6832 8208 9621 | 0414 1713 3540 5283 6629 8030 9757 |
| 1176 2566 3865 5185 6863 8368 9837 | 0419 1885 3963 5286 6697 8122 9930 |
| 1183 2699 3874 5246 6912 8403 9898 | 0463 1946 3987 5305 6732 8309 9993 |
| 1282 2810 4030 5284 6982 8584 | 0470 2015 4195 5321 6749 8455 |
| 1416 2811 4044 5429 7052 8772 | 0506 2336 4241 5404 6788 8534 |
| 1442 3018 4118 5431 7123 8803 | 0698 2369 4285 5428 6887 8579 |
| 1443 3043 4144 5501 7160 8809 | 0750 2434 4314 5465 6987 8586 |
| 1520 3171 4227 5554 7258 8814 | 0860 2469 4328 5466 7108 8660 |

# మాంసం ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిన తెలంగాణ

## కుల వృత్తులకు ప్రభుత్వ ప్రోత్సాహం

## గొర్రెల పంపిణీ కార్యక్రమంలో మంత్రి జగదీశ్‌రెడ్డి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** మాంసాన్ని దిగుమతి చేసుకునే స్థాయిలో ఉన్న తెలంగాణ నేడు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిందని, నల్లగొండ పొట్టేలు మాంసానికి మంచి డిమాండ్ ఉందని, తెలంగాణలో కులవృత్తులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని టేకుమట్ల గ్రామంలో శుక్రవారం రెండవ విడత గొర్రెల పంపిణీ చేసిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాంసం ఉత్పత్తులకు డిమాండ్ పెరిగిందన్నారు. మాంసానికి ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని గొర్రెలను పెంచగలిగితే గొర్రెల కాపరులు ఆర్థికంగా బలపడతారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పం కూడా అదే అన్నారు. గొర్రెల పంపిణీపై కొందరు చేస్తున్న విమర్శలు సరైంది కాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోని నేతలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా నేడు విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. రానున్న రోజుల్లో గొర్రెల పెంపకం రాష్ట్రానికి పెద్ద పెట్టుబడిగా మారనుందన్నారు. గొర్రెల పెంపకానికి అనుబంధంగా పరిశ్రమలు ఏర్పాటు చేసే వెసులుబాటు ఉందన్నారు. ప్రతి లబ్దిదారుడికి గొర్రెలు పంపిణీ చేస్తామన్నారు. కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి రవీందర్‌రెడ్డి, జడ్పీటీసి భిక్షం, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు**

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ అగ్రభాగాన నిలిచిందని ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ప్రజారంజక పాలన అందిస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానికంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంక్షేమ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నేడు తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. తెలంగాణలో రైతుబంధు, దళిత బంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, గృహాలు, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతాంగానికి ఉచితంగా విద్యుత్ సరఫరా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. గత పాలకుల పాలనలో విద్యుత్ రంగం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. 2014 తరువాత జిల్లాలో రూ. 34 వేల కోట్లతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశామన్నారు. గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ నుండి రూ. 5 లక్షల నిధులతో సూపర్ మార్కెట్ ఏర్పాటుకు, చికెన్, మటన్ సెంటర్లతో పాటు టిఫిన్ సెంటర్లు పెట్టుకునేందుకు గాను ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన 215 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు.



గొర్రెలను పంపిణీ చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

# ప్రపంచ కాలుష్య దేశాల్లో భారత్‌కు రెండోర్యాంక్

### మొదటి స్వచ్ఛ దేశంగా డెన్మార్క్

**న్యూఢిల్లీ, జూన్ 7:** పర్యావరణ పరిరక్షణ పనితీరు సూచీలోభారత్ అధ్వాన్నంగా ఉంది. యేల్ అండ్ కొలంబియా యూనివర్సిటీ పరిశోధకులు నిర్వహించిన సర్వేలో ప్రపంచవ్యాప్తంగా సుస్థిర పర్యావరణం ఉన్న దేశాలపరంగా భారత్ చివరిలో ఉంది. మొత్తం 180 దేశాల్లో వాతావరణ మార్పులు, పర్యావరణపరంగా ప్రజారోగ్యం, జీవవైవిధ్యం వంటిఅంశాలపై చేసిన పరిశోధనల్లో 40 పనితీరు అంశాలను పరిగణనలోనికి తీసుకున్నారు. ఆప్రకారం పర్యావరణ పరిరక్షణ పరంగా 180 దేశాలకు ర్యాంకులు ఇచ్చారు. మొత్తంగాచూస్తే భారత్ 18.9 స్కోరుతో ఉంది. డెన్మార్క్ ప్రపంచంలోనే అత్యుత్తమ సుస్థిర పర్యావరణదేశంగా నిలిచింది. అమెరికా మొత్తం 22 సంపన్నదేశాల్లో 20వ ర్యాంకుతో ఉంది.మొత్తంప్రపంచ వ్యాప్తంగాచూస్తే 43వ ర్యాంకుతో ఉంది. ఈ సర్వేలో భారత్, నైజీరియా దేశాలు పర్యావరణ పనితీరుసూచీపరంగా అధ్వాన్న ర్యాంకులతో ఉన్నాయి. చివరినుంచి రెండుర్యాంకులతో ఉన్నాయి. కేవలం కొన్ని దేశాలు డెన్మార్క్, యునైటెడ్ కింగ్‌డమ్‌వంటి దేశాలు కర్బన ఉద్గారాల లక్ష్యాలను ఛేదించే స్థాయిలో ఉన్నాయి. 2050 నాటికి ఈ దేశాలు పూర్తిస్థాయిలో కాలుష్య ఉద్గారాలను తప్పించుకోగలవని తెలుస్తోంది. హరితవాయు ఉద్గారాలపరంగాచూస్తే చైనా, భారత్; రష్యా దేశాలు లోపభూయిష్టంగా ఉన్నట్లు తేలింది. పర్యావరణ పనితీరుసూచీ (ఇపిఐ)పరంగా చైనా, భారత్; అమెరికా, రష్యా దేశాలో ప్రపంచంలోని కలుషితవాయు ఉద్గారాల్లో 50శాతం వాటాతో ఉన్నాయి. ఇదే ధోరణి కొనసాగితే ప్రపంచ స్వచ్ఛవాతావరణపరిస్థితులకు భారీ ఎత్తున నష్టం వాటిల్లుతుందని యేల్, కొలంబియా వర్సిటీ పరిశోధకులు హెచ్చరించారు.

# డిసెంబరులో ఎన్నికలు వచ్చే అవకాశం

### ఎలా సిద్ధం కావాలనే అంశంపై చర్చించాం

### టిపిసిసి ఇంటలెక్చువల్ సెల్ చైర్మన్ శ్యామ్‌మోహన్

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** డిసెంబరులో ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని, ఎన్నికలకు ఎలా సన్నద్ధం అవ్వాలన్న అంశంపై ఇంటలెక్చువల్ సమావేశంలో చర్చిం చామని టిపిసిసి ఇంటలెక్చువల్ సెల్ చైర్మన్ శ్యామ్ మోహన్ తెలిపారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. చార్మినార్‌లోని మదీనా సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. అలా ఏర్పాటు చేయడం ద్వారా అక్కడి ప్రజలు మంచి స్ఫూర్తిగా ఆలోచించాలని ఉద్దేశ్యం అన్నారు. అన్ని జిల్లాల నుంచి అన్ని పార్టీల నుంచి ఎవ్వరూ ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ ద్వారం తెరిచే ఉంటుందన్నారు. కర్ణాటక ఎన్నికలతో కాంగ్రెస్ మంచి జోష్ వచ్చిందన్నారు. తప్పకుండా తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారంలో వస్తుందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో అనేది ప్రజలను ఉద్దేశించి ఉంటుందన్నారు. ప్రతి రంగ నుంచి మేధావులు కాంగ్రెస్‌పార్టీలోకి రావడం పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. చాలా మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు. మెదక్ నుంచి ప్రియాంకగాంధీ పోటీ చేయిస్తే బాగుంటుందని హై కమాండ్‌ను కోరుతున్నామన్నారు. దీని ద్వారా కాంగ్రెస్ పార్టీ తెలంగానలో మరింత బలంగా చేకూరుతుందన్నారు.

## కాంగ్రెస్ నేతలపై కల్వకుంట్ల కవిత ధ్వజం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 9:** కాంగ్రెస్ పార్టీపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ వాస్తవాలను ఎప్పటికీ గమనించలేదని విమర్శించారు. ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలను తిప్పికొడుతూ ఆమె ట్వీట్ చేశారు. కాంగ్రెస్ నేతలు' టూరిస్టులు' అని చురకలంటించారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలోని ప్రభుత్వ పరిపాలన మోడల్‌ని... ఏ పార్టీకి విమర్శించే నైతికత లేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను,కల్పిస్తున్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను ప్రతి పౌరుడు 'టూరిస్టులు' ప్రశంసించిన విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తించుకుంటే మంచిదని కవిత హితవు పలికారు.

## మరింత ముందుకు నైరుతి

### తెలంగాణకు మూడురోజుల పాటు వర్ష సూచన

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** కేరళలోకి ప్రవేశించిన నైరుతి రుతు పవనాలు మరింత ముందుకు కదులుతున్నాయి. రాబోయే 12 గంటల్లో దేశంలోని పలు ప్రాంతాల్లోకి రుతుపవనాలు ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. మరో నాలుగు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలోలన నైరుతి రుతుపవనాలు విస్తరించనున్నాయి. కాగా తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకావం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో రెండు రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇదే సమయంలో గంటలకు 30 నుండి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే ఛాన్సు ఉందని తెలియచేసింది. మరోపక్క దక్షిణ చత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లోని ఒడిశాలో ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుండి 1.5 కిలో మీటర్ల ఎత్తు వరకూ వ్యాపించి ఉంది. దిగువ స్థాయిలోని గాలులు ముఖ్యంగా వాయువ్య మరియు పశ్చిమ దిశల నుండి తెలంగాణ రాష్ట్రం వైపునకు వీస్తున్నాయని వివరించింది. దీంతో తెలంగాణలో అక్కడక్కడ రేపు, ఎల్లుండి కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

## తెలంగాణకు ఇద్దరు కొత్త ఎఐసిసి ఇన్‌చార్జ్‌లు

### బోసురాజు, నదీమ్‌లను రిలీవ్ చేసిన అధిష్ఠానం

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** తెలంగాణకు ఇద్దరు కొత్త ఏఐసిసి ఇంచార్జ్‌లు నియమిస్తూ ఏఐసిసి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ ఆదేశాలు జారీ చేశారు. కొత్త ఏఐసిసి సెక్రటరీలుగా మన్సూర్ అలీ ఖాన్, కర్ణాటకకు చెందిన పిసి విష్ణునాథ్‌లను నియమించారు. కాగా పిసి విష్ణునాథ్ కర్ణాటకలో విధులు నిర్వహిస్తుండగా, అక్కడి నుంచి రిలీవ్ చేసి తెలంగాణాకు నియమించారు. ప్రస్తుతం ఉన్న ఎన్ఎస్ బోసురాజు, నదీమ్ జావిద్‌లను అభినందిస్తూ వారిని రిలీవ్ చేసింది.

## చైల్డ్ హెల్ప్‌లైన్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త :** తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పలు పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ మేరకు వీటికి సంబంధించి ఆయా జిల్లాల్లో శుక్రవారం నోటిఫికేషన్స్ విడుదలయ్యాయి. చైల్డ్ హెల్ప్ లైన్ నందు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పలు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ రిలీజ్ అయింది. రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లాలో మొత్తం 8 పోస్టులకు గాను కో ఆర్డినేటర్ ఒకటి, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్‌వైజర్ పోస్టులు 3, కేస్ వర్కర్స్3 పోస్టులను భర్తీ చేయనున్నారు. అలాగే భువనగిరి జిల్లాలో 8 పోస్టుల్లో ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పోస్టు 1, కౌన్సిలర్ పోస్టు 1, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ పోస్టులు 3 ఉన్నాయి. దీంతో పాటు, కేస్ వర్కర్స్‌లో కూడా మరో 3 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వికారాబాద్ జిల్లాలో 8 పోస్టులకు గాను కో ఆర్డినేటర్ పోస్టు 1, కౌన్సిలర్ పోస్టు 1, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ పోస్టులు 3, కేస్ వర్కర్స్ పోస్టులు 3, జనగామ జిల్లాలో 8 పోస్టులకు కో ఆర్డినేటర్ 1, కౌన్సిలర్ 1, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ పోస్టులు 3, కేస్ వర్కర్స్ పోస్టులు 3, కామారెడ్డి జిల్లాలో 8 పోస్టులను భర్తీ చేయనుండగా, వీటిలో కో ఆర్డినేటర్ పోస్టు 1, కౌన్సిలర్ పోస్టు 1. చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ పోస్టులు 3, కేస్ వర్కర్స్3 పోస్టులను భర్తీ చేయనున్నారు.

## బ్యాంకులు, ఎటిఎంల్లో కనిపించని రూ. 100 నోట్లు

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** తెలంగాణలో 100 రూపాయల నోటుకు రెక్కలొచ్చాయి. బ్యాంకులు, ఏటీఎంలలో సైతం ఈ నోట్లు ఎక్కడా కనిపించడం లేదు. ప్రైవేటు నుండి జాతీయ బ్యాంకుల వరకూ అలాగే ఏ ఏటీఎంలలోనూ ముఖ్యంగా హైదరాబాద్‌లో 100 రూపాయల నోటు కనిపించకపోగా, ఎక్కడ చూసినా 500 రూపాయల నోట్లే దర్శనమిస్తున్నాయి.

## మరింత తీవ్రతరం కానున్న బిపార్జోయ్ తుఫాను

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త :** వచ్చే మరికొన్ని గంటల్లో బిపార్జోయ్ తుపాను మరింత తీవ్రతరం కానుంది. ఇది మరో రెండు రోజుల్లో ఉత్తర వాయువ్య దిశగా పయనిస్తుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 8వ తేదీ రాత్రి 11.30 గంటలకు గోవాకు పశ్చిమ-నైరుతి దిశలో 840 కిలోమీర్లు, ముంబైకి పశ్చిమ-నైరుతి దిశలో 870 కిలోమీటర్ల దూరంలో ఉన్న తూర్పు-మధ్య అరేబియా సముద్రంపై ఈ ప్రభావం చాలా ఉందని తెలిపింది.

సైక్లోన్ బిపార్జోయ్ కారణంగా గాలి వేగం పెరిగే అవకాశం ఉందని, అది ఈ నెల 10, 11 తేదీల్లో మరింత తీవ్రతరం కానుందని భారత వాతావరణ శాఖ పేర్కొంది.

# సంక్షేమ రంగంలో రాష్ట్రం నంబర్‌వన్

### తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

**నిడమనూరు, జూన్ 9, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ కట్టుబడి అకుంఠిత దీక్షతో కృషి చేస్తున్నారని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సంక్షేమ దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ అగ్రభాగాన నిలిచిందని ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్నామన్నారు. నేడు తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. తెలంగాణలో రైతుబంధు, దళిత బంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, గృహాలు, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతాంగానికి ఉచితంగా విద్యుత్ సరఫరా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. గత పాలకుల పాలనలో విద్యుత్ రంగం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. కడుపులో పడిన బిడ్డ నుండి వృద్ధాప్య పెన్షన్ వరకు సంక్షేమ పథకాలను రూపుదిద్ది ముందుకు తీసుకెళ్తున్న వ్యక్తి కెసిఆర్ అన్నారు. పక్క రాష్ట్రాల్లో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో భూగర్భ జలాలు పెంచుతూ విద్యుత్ ఉత్పత్తిని పెంచిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ బెదిరింపులను సైతం లెక్క చేయకుండా సీఎం కెసిఆర్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా 11 మంది బీసీ కులవృత్తుల లబ్దిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున చెక్కులను అందజేశారు. కులాంతర వివాహాలు చేసుకున్న ముగ్గురికి రూ. 2.50 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. 24 మంది గొల్ల, కురుములకు రెండవ విడత గొర్రెల పంపిణీ, 130 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, 81 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 19 మంది లబ్దిదారులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్కరికి రూ. 50 వేల చొప్పున రూ. 9.50 లక్షలు విలు వ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవెల్లి విజయేందర్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, ఎంపిపి బొల్లం జయమ్మ, జడ్పీటీసి నందికొండ రామేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, జవాజి వెంకటేశ్వర్లు గ్రామశాఖ అధ్యక్షులు, వార్డు మెంబర్లు, తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రియురాలిని హత్య చేసిన పూజారి

### పెళ్లి చేసుకోమని పట్టుబట్టడంతో కడతేర్చాడు

### వివాహేతర సంబంధమే కారణం

### శంషాబాద్‌లో హత్యచేసి

### సరూర్‌నగర్ సెప్టిక్ ట్యాంక్‌లో వేశాడు

### తహశీల్దార్ కార్యాలయం వెనక వెలికితీసిన మృతదేహం



అప్సర (ఫైల్)

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జూన్ 9, ప్రభాతవార్త :** ఓ యువతతో అక్రమ సంబంధం పెట్టుకున్న పూజారి ఆమెను హత్య చేశాడు. వివాహితుడైన పూజారి మరో యువతితో ప్రేమాయణం సాగించగా వివాహం చేసుకోవాలని యువతి పట్టుబట్టడంతో పూజారి హత్య చేసేందుకు బరితెగించాడు. ప్రతిరోజు దేవాలయానికి వచ్చే ఓ యువతిపై పూజారి కన్నేశాడు. చాలాకాలంగా ఆమెతో చనువుగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఇరువురి బంధం బలపడి స్నేహంగా మారింది. స్నేహం కాస్త వివాహేతర సంబంధంగా మారింది. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సరూర్‌నగర్ బంగారు మైసమ్మ దేవాలయంలో వెంకటసాయికృష్ణ(37) పూజారిగా పనిచేస్తున్నాడు.

వెంకటసాయికృష్ణకు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే సరూర్‌నగర్ డివిజన్ వెంకటేశ్వరకాలనీలో నివాసం ఉంటున్న అప్సర(30) ప్రతిరోజు దేవాలయానికి వచ్చేది. దీంతో వీరి ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడి అది కాస్త ప్రేమగా మారింది. పూజారి నిత్యం అప్సర నివాసానికి కూడా వెళ్లేవాడు. స్నేహం కాస్త ప్రేమగా మారడంతో అప్సర తనను వివాహం చేసుకోవాలని కోరింది. దీంతో ఇద్దరి మధ్య భేదాభిప్రాయాలు వచ్చి గొడవపడ్డారు. అప్సర తరచు తనను పెళ్లి చేసుకోవాలని తీవ్రంగా వత్తిడి తీసుకురావడంతో వెంకటసాయికృష్ణ ఆమెను ఎలాగైనా అంతం అందించాలనే నిర్ణయానికి వచ్చాడు. కాగా ఈనెల మూడో తేదీన తన స్నేహితులతో కలిసి భద్రాచలం వెళ్తున్నానని తనను శంషాబాద్ వద్ద వదిలి పెట్టాలని వెంకటసాయికృష్ణను కోరడంతో అతను కారులో అప్సరను తీసుకొని సుల్తాన్‌పల్లి వద్ద వదిలిపెట్టాడు.

సుల్తాన్‌పల్లి వద్ద తనను వివాహం చేసుకోవాలని అప్సర ఒత్తిడి తేవడంతో ఇరువురి మధ్య వాగ్వాదం పెరిగింది. ఈ క్రమంలో కోపోద్రిక్తుడైన వెంకటసాయికృష్ణ బండరాయితో అప్సర తలపై మోదడంతో ఆమె తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే అప్సర మృతదేహాన్ని తన కారులో పెట్టి ఈనెల 4వ తేదీన సరూర్‌నగర్ మండల కార్యాలయం వద్ద ఉన్న సెప్టిక్ ట్యాంకులో అమృతదేహాన్ని పడేశాడు. కురుగంటి అరుణ, శ్రీధర్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. తండ్రి కాశీలో ఉంటుండగా, పెద్ద కుమార్తె తన భర్తతో చెన్నైలో స్థిరపడగా, చిన్నకుమార్తె అప్సర తల్లితో కలిసి సరూర్‌నగర్ వెంకటేశ్వరకాలనీ రోడ్‌నంబర్ 15లోని బంగారు మైసమ్మ ఆలయ సమీపంలోని ఓ అద్దె ఇంట్లో ఉంటుంది. షేర్‌మార్కెటింగ్‌లో కొంతకాలం పాటు పని చేసింది. ప్రస్తుతం ఖాళీగా ఉంటుంది.

**గోశాలకు వెళ్లవస్తామని చెప్పి..**

ఈ నెల మూడో తేదీన స్నేహితులతో కలిసి శంషాబాద్ సమీపంలోని సుల్తాన్‌పల్లి గోషాలకు వెళ్తున్నట్లు చెప్పి, అప్సరను కూడా వెంట తీసుకెళ్లాడు. మరుసటి రోజు ఉదయం ఇంటికి వచ్చి అప్సర స్నేహితుల కారులో వెళ్లిందని ఆమె తల్లితో నమ్మబలికాడు. అలాఎలా పంపిస్తావని తల్లి నిలదీసి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు ఆమెతో కలిసి శంషాబాద్‌కు వెళ్లాడు.



వెంకటసాయికృష్ణ (ఫైల్)

అప్సర కనిపించడం లేదని ఫోన్ కూడా పనిచేయడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా వెంకటసాయికృష్ణపైనే పోలీసులకు అనుమానం వెంకటకృష్ణసాయి అప్సర ఫోన్‌లను, సిసి కెమెరా ఫుటేజీలను కూడా పోలీసులు పరిశీలించారు. పోలీసులు సాయికృష్ణను విచారించగా అసలు విషయం బయటపడింది. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేస్తుండటంతో తానే హత్య చేసినట్లు అంగీకరించాడు.

మృతదేహాన్ని ఆలయ సమీపంలోని పురాతన సెప్టిక్ ట్యాంక్‌లో వేసి, ఎవరికి అనుమానం రాకుండా పైకప్పును కూడా సిమెంట్‌తో మూసివేశాడు. ఇదిలా ఉంటే నింధితుడు సరూర్‌నగర్ పాత శివాలయం, విజయ రామాలయం పూజారిగా కూడా పని చేశాడు. మూడేళ్లుగా బంగారు మైసమ్మ ఆలయంలో ప్రధాన పూజారిగా వ్యవహరిస్తున్నాడు. తాజాగా గురువారం సరూర్‌నగర్ బొడ్రాయి పునఃప్రతిష్ఠంభన కార్యక్రమంలోనూ పాల్గొనడం గమనార్హం.

**జెసిబితో మృతదేహం వెలికి..**

సరూర్నగర్ మండల కార్యాలయం వెనక భాగంలో ఉన్న సెప్టిక్‌ట్యాంకు వద్ద అప్సర మృతదేహాన్ని ఉంచినట్లు నిందితుడు చెప్పడంతో మృతదేహాన్ని వెలికి తీసేందుకు పోలీసులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. సరూర్‌నగర్ తహసిల్దార్ జయశ్రీ సమక్షంలో పంచనామా నిర్వహించి సెప్టిక్‌ట్యాంకును జెసిబి సహాయంతో తవ్వి మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

**వెంటనే ఉరితీయాలి: మృతురాలి తల్లి అరుణ**

వాడు మనిషి కాదు మృగం. అభం శుభం తెలియని నా బిడ్డకు మాయమాటలు చెప్పి మోసం చేశాడు. చివరకు పొట్టన పెట్టుకున్నాడు. వాడిని బహిరంగంగా ఉరి తీయాలని మృతురాలు అప్సర తల్లి అరుణ డిమాండ్ చేశారు. దేవాలయానికి వెళ్లిన వారికి కూడా భద్రత లేకుండా పోయింది. ఏదైనా సమస్య ఉంటే మాట్లాడుకుంటే సరిపోయేది. నా బిడ్డకు జరిగిన అన్యాయం మరే బిడ్డకు జరగకూడదని కన్నీరు మున్నీరుగా విలపించడం స్థానికులను కలిచివేసింది.

## దాడిలో గాయపడిన వ్యక్తి మృతి

### గ్రామంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు

**చిన్నశంకరంపేట, జూన్ 9, ప్రభాతవార్త:** ఉద్దేశ పూర్వకంగా ఓ వ్యక్తిపై ముగ్గురు దాడి చేయగా గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం సూరారం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన యాదగిరి(50)కి భార్య మంజుల,కుమారుడు మహేష్, కుమార్తేలు ప్రణతి,మమతలు ఉన్నారు. విరు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాగా గత నెల 21న వరి పంటను కోసి వడ్లను గ్రామానికి చెందిన సురేష్ యొక్క ఖాళీ స్థలంలో ఆరబెట్టారు. అర్ధరాత్రి వర్షం కురవడంతో వడ్లపైన టార్పలిన్లు కప్పి సురేష్ పొలంలో నుండి ఓ బండరాయిని తీసుకొచ్చి వాటిపైన ఉంచారు. ఇది గమనించిన మహిపాల్,కిషన్,సురేష్ ముగ్గురు కలిసి యాదగిరిని విచక్షణరహితంగా కొట్టారు. యాదగిరి ఒంటరిగా దొరకడంతో పాతకక్షలు మనసులో ఉంచుకొని అతనిపై ఉద్దేశపూర్వకంగానే వారు హత్యాయత్నం చేసినట్లు విచారణలో రుజువు కాగా ఆ ముగ్గురిని ఆదివారం రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యాదగిరి మృతి చెందగా గ్రామంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు గ్రామానికి చేరుకొని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు. ఉదయం యాదగిరి మరణించిన విషయం తెలిసిన వెంటనే సురేష్, మహిపాల్, కిషన్ కుటుంబసభ్యులు ఇంటికి తాళంవేసి పరారయ్యారు. ఉదయమే గ్రామంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చిన్నశంకరంపేట, చేగుంట, నిజాంపేట, రామాయంపేట ఎస్ఐలు గ్రామానికి వెళ్లి బందోబస్తు నిర్వహించారు.

## పంచాయతీరాజ్ ఉపాధ్యాయ ప్రధాన సంపాదకుడుగా ఇన్నారెడ్డి

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాత వార్త:** ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ సంఘంకు సంబంధించిన అధికార మాసపత్రిక పంచా యతీరాజ్ ఉపాధ్యాయ ప్రధాన సంపాద కుడుగా తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి నియ మితులయ్యారు. హైదరా బాద్‌లోని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశంలో జరిగిన తీర్మానం మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావులు శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. 30వేల పత్రికలతో అత్యధిక సర్క్యులేషన్ కలిగిన మాసపత్రికగా పంచాయతీరాజ్ ఉపాధ్యాయ పత్రికకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. మాస పత్రిక ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు. ప్రతి విషయాన్ని ఉపాధ్యాయులకు తెలిసేలా చేయనున్నట్లు చెప్పారు. పత్రిక ప్రధాన సంపాదకులుగా ఎన్నికైన ఇన్నారెడ్డి ప్రస్తుతం మంచిర్యాల జిల్లా పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తున్నారని సంఘం నాయకులు తెలిపారు. నియామకానికి సహక రిం చిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి ఇతరులకు ఇన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యవసాయ 'వర్సిటీ డిప్లొమో కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాత వార్త:** హైదరాబాద్ రాజేంద్ర నగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాల యంలోని వివిధ వ్యవసాయ డిప్లమో కోర్సుల్లో ప్రవేశానికి నోటి ఫికేషన్ విడులైంది. 2023- 24 విద్యా సంవత్సరానికి సంబం ధించి ప్రవేశాల కోసం దరఖాస్తులను అహ్వానిస్తున్నట్లు యూని వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటరమణ తెలిపారు. వ్యవసాయ, సేంద్రీయ, ఇంజనీరింగ్ విభాగాల్లో డిప్లొమా కోర్సులు, సీట్ల సంఖ్య, ఫీజు వివరాలను యూనివర్సిటీ వెబ్ సైట్‌లో పొందుపరచినట్లు వెల్లడించారు. వీటికి సంబంధిం కౌన్సిలింగ్ జూలై నెల మొదటి వారంలో ఉంటుందని చెప్పారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 24వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# 14 నుంచి పోలీసు కొలువుల భర్తీ ప్రక్రియ

## ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టులకు అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోలీసు కొలువుల భర్తీ తుది అంకానికి చేరుకుంది. గత మార్చి, ఏప్రిల్ నెలలో జరిగిన తుది రాత పరీక్షలో అర్హత సాధించిన లక్షా 9906 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను ఈ నెల 14వ తేదీ నుంచి 26వ తేదీ వరకు జరగనున్నాయి. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 18 కేంద్రాలను ఎ ంపిక చేశారు. ఆయా ప్రాంతాలకు చెందిన అభ్యర్థులు ఆయా ప్రాంతాలలోని కేంద్రాలలో హాజరయ్యే విధంగా పోలీసు నియామక మండలి ఏర్పాట్లు చేసింది. ఇందు కోసం ఆదిలాబాద్‌లో ఎస్‌పి కార్యాలయంలో గల ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో మొదటి కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 4918 మందికి సర్టిఫికేట్లను పరిశీలించనున్నా రు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ సిటిసి గ్రౌండ్స్‌లో రెండవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 8509 మంది సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. హైదరాబాద్‌లోని గో షామహల్‌లో గల శివకుమార్‌లాల్ స్టేడియంలో మూడవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 7459 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. కరీంనగర్‌లో పోలీసు జిల్లా కేంద్రంలో నాలుగవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 5814 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు.

ఖమ్మం జిల్లాలో సాయుధ బలగం కేంద్రంలో ఐదవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 5814 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. కొత్తగూడెం జిల్లా పోలీసు కేంద్రంలో ఆరవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ నాలుగు వేల మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీసు కేంద్రంలో ఏడవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 7034 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా సాయుధ బలగం కేంద్రంలో ఎనిమిదవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 4896 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. నాగర్‌కర్నూలు జిల్లా పోలీసు కేంద్రంలో తొమ్మిదవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 3865 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. గద్వాల్ జిల్లా పోలీసు కేంద్రంలో పదవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 4967 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలిం చనున్నారు. నల్లగొండ జిల్లా పోలీసు కేంద్రంలో 11వ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 7480 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు.

నిజామాబాద్ జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో 12వ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 5313 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. రాచకొండ కమిషనరేట్ వరకు వస్తే అంబర్‌పేట్‌లోని సాయుధ బలగం కేంద్రంలో 13వ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 7737 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో 14వ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 6341 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు.

సంగారెడ్డి జిల్లా సాయుధ బలగం కేంద్రం లో 15వ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 7065 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. సిద్దిపేట్ పోలీసు కమిషనరేట్‌లో 16వ కేంద్రాన్ని ఏర్పాటు చే యగా ఇక్కడ 4409 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. సూర్యాపేట్ జిల్లా పోలీసు కేంద్రంలో 17వ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 5968 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను వరిశీలించనున్నారు. వరంగల్ జిల్లా పోలీసు కమిషనరేట్‌లో 18 కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 7706 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీ లించనున్నారు. కాగా సర్టిఫికేట్ల పరిశీలన నిమిత్తం హాజరయ్యే అభ్యర్థులు ఇందుకు సంబంధించిన లెటర్‌ను పోలీసు వెబ్‌సైట్ నుంచి ఈ నెల 11వ తేదీ ఉదయం ఎని మిది గంటల నుంఇచ 13వ తేదీ రాత్రి ఎనిమిది గంటల వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పోలీసు నియామక మండలి తెలిపింది.

సర్టిఫికేట్ల పరిశీలన నిమిత్తం వచ్చే అ భ్యర్థులు ఉదయం తొమ్మిది గంటలకు తమకు కేటాయించిన కేంద్రాల వద్దకు హాజరు కావాల్సి వుంటుంది. ఇదే సమయంలో తమ విద్యార్హత సర్టిఫికేట్లతో పాటు కుల ధృవీకరణ పత్రాలు, ఇతర సర్టిపికేట్లను ఒరిజినల్ తేవాల్సి వుంటుంది.

వార్త


కన్పించే శత్రువు శాపంలా అన్పించవచ్చు కాని, నటించే మిత్రుడు శత్రువుకన్నా ప్రమాదకరం.

-జాన్‌గే

# మాటలతో ధరలు తగ్గవు!

'ప దాల కన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు, మనసు కన్నా గొప్పది సంకల్పం, మన పాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగానే ప్రజలకు ఇక్కట్ల మీద ఇక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తున్నది. ఇతర సమస్యల మాట ఎలావున్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజా జీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోనికి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ త్రికరణశుద్ధిగా జరగడంలేదేమోననిపిస్తున్నది. ధరల నియంత్రణకు సమీక్షలు, సమావేశాలకు కొరతలేదు. కమిటీల మీద కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, అక్రమంగా నిల్వ చేసే దళారులపై చర్యలు తీసుకుంటాం, అవసరమైతే ఎస్మాచట్టాన్ని ప్రయోగిస్తామంటూ హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ విషయంలో గతంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలుతెచ్చారు. బ్లాక్ మార్కెటర్లను జైళ్లకు పంపించారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. అవి రానురాను తగ్గిపోతున్నాయి. అధికారులను, వారి వారి విధులను స్వేచ్ఛగా చేయనివ్వడం లేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయజోక్యం, తమ సిఫార్సులకు రాజకీయ ఒత్తిడిలకు లొంగని సమర్థవంతమైన అధికారులను బదలీవేటుతో శంకరగిరి మాన్యాలు పట్టించడం ఏనాటి నుంచో ఆరంభమైంది. అందుకే అప్పటి భయభక్తులు ఇప్పుడు లేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిందనే చెప్పొచ్చు. బిల్లు, బెల్లు అనే తీరులోనే వ్యవహరించేవారే ఎక్కువైపోయారు. దీనికితోడు రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు మరికొందరు అక్రమ వ్యాపారస్తులతో మమేకమవుతున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇదేమీ కొత్త విషయం కాదు. ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. రాజకీయమే ఒకవ్యాపకంగా జీవించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బుసంపాదనే ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలా రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంతవరకు ఉందని చెప్పకతప్పదు. కొందరు బడా వ్యాపారులతో మరికొందరు రాజకీయ నాయకులు అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. చివరకు ఈ భారమంతా ప్రజలు భరించకతప్పడం లేదు. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేవనే ధీమా అక్రమవ్యాపారుల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి ముఖ్యకారణాల్లో ఇదొకటి. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం కూడా ఉందనేది నిర్వివాదం. పప్పుదినుసులే కాదు పేదలు నిత్యంవాడే కారం, ఉప్పు, నూనెలు వంటి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పప్పుదినుసుల సాగు వివిధ కారణాలతో తగ్గిపోతున్నమాట వాస్తవమే. చీడపీడలుపెద్ద ఎత్తున నష్టంచేసి ఉత్పత్తులను గణనీయంగా తగ్గిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో దిగుబడులు తగ్గుతాయని ముందుగానే ఊహించిన కొందరు దళారులు పావులు కదిపి సరుకులను అక్రమంగా నిల్వ చేసుకుంటున్నారు. కానీ ఈ విషయంలో పాలకులకు ముందుచూపులేకపోవడం దురదృష్టకరం. దీంతో దళారులు కృత్రిమ కొరత సృష్టించి ధరలను పెంచుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు పటిష్టమైన ఒక వ్యవస్థను ఎంతో ముందుచూపుతో మన పెద్దలు ఏర్పాటు చేశారు. కానీ ఆ వ్యవస్థ కూడా రానురాను నిర్వీర్యమైపోతున్నది. ప్రజలకు నిత్యం అవసరమయ్యే సరుకుల కొరత ఏర్పడినప్పుడు సామాన్యులకు అందుబాటులో లేకుండా ధరలు పెరుగుతున్నప్పుడు ఒక పద్ధతి ప్రకారం ప్రజలకు కొంతలో కొంతమేరకైనా సరుకులు అందించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటుచేశారు. కాలక్రమేణ అదే ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. అటు రైతులకు నష్టం లేకుండా, ఇటు వినియోగదారులకు భారంలేకుండా సమన్వయ పరుస్తూ ఈ వ్యవస్థ కొంతకాలం ఎంతో సమర్థవంతంగా పనిచేసింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. అటు రైతుకు గిట్టుబాటుకాక అల్లాడుతుంటే ఇటు మార్కెట్లో చూస్తే వినియోగదారులు కొనలేక నానాయాతలు పడుతున్నారు. ఆ ఉత్పత్తులన్నీ ఏమవుతున్నాయి? ఎక్కడెక్కడ గోదాముల్లో ఉంటున్నాయి? అవి ఎవరివి? నిబంధనలను అతిక్రమించి దాచిన అక్రమ నిల్వలు ఎన్ని? తదితర వివరాలు అధికారులకు తెలియకుండా పోయే అవకాశం ఏమాత్రం లేదు. వాటిని బయటపెట్టి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురాగలిగితే కొంతమేరకైనా ధరలు తగ్గే అవకాశాలు ఉంటాయి. అంతేకాదు కొన్ని రాష్ట్రాల్లో రైతుల కోసం కట్టిన గోదాములు కొందరు దళారులకు కల్పతరువుగా మారిపోయాయి. రైతుల పేరుమీదనే ఆ గోదాములలో రైతుల సరుకులు నింపి బ్యాంకుల నుండి రుణాలు తీసుకొని రేట్లు బాగా పెంచుకొని అమ్ముకుంటున్న సంఘటనలు కోకొల్లలు. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి, నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు కానీ కూలీనాలి చేసుకునేవారు రెక్కాడితేకానీ డొక్కాడని వారు, నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి వారు, పరిమితివర్గాలదే సమస్య అంతా. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రాల పాలకులు అదుపులేకుండా పెరిగిపోతున్న ధరల విషయంలో మాటలు, హెచ్చరికలతో కాకుండా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

శాస్త్ర పండితుడైనప్పటికి, లోకజ్ఞానం లేకుంటే మూర్ఖునితో సమానమే.



చాణక్యుడు

ఎవరినీ నొప్పించకుండా మంచిని సాధించగలిగిందే ఉత్తమ విధానం.



పుల్లర్

## ప్రజావాక్కు

### నామమాత్రపు క్రీడా ప్రాంగణాలు ఎందుకు?

ఈ మధ్యకాలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసింది. కానీ అది పూర్తిస్థాయిలో దాని లక్ష్యాన్ని చేరేందుకు చాలా దూరంలో ఉంది. క్రీడా ప్రాంగణం అనేబోర్డు ఉన్నకమాన్లు మాత్రమేమనకు ప్రతి గ్రామంలో కనిపిస్తాయి. కానీ ఆ బోర్డు వెనుక గుట్టలు బండలు చెట్లు ఇటువంటి వాటి ముందు క్రీడా ప్రాంగణం అనే బోర్డు పెట్టి చేతులు దులుపుకుంటున్నారు. దీనివల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇలాంటిప్రాంగణాలు గ్రామానికి ఒకటిఅవసరం లేదు. మండల స్థాయిలో అన్ని సదుపాయాలతో అన్ని ఆటలకు అవసరమైన వస్తువులను ఇచ్చి అన్ని సౌకర్యాలను కల్పించి గ్రామ గ్రామాల నుంచి ఆసక్తిగల యువకులకు వివిధ స్థాయిల్లో పోటీలు నిర్వహించి వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసి అలా జిల్లా స్థాయినుంచి జాతీయస్థాయివరకు క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఉన్నప్పుడే వాటికి సరైన అర్థం ఉంటుంది.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేటజిల్లా

### కేంద్రం నిర్ణయాలు భేష్!

ప్రధాని మోడీ నేతృత్వంలో బుధవారం జరిగిన ఆర్థిక కేబినెట్ సమావేశం ఈ ఖరీఫ్‌లో 14 పంటలకు సంబంధించిన కనీస మద్దతు ధరలు 5.3 శాతం నుండి 10.35 శాతం వరకు పెంచింది. దీనివలన రైతులకు లాభం చేకూరనుంది. అలాగే ఈ సమావేశంలో ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బి.ఎస్.ఎన్.ఎల్‌కు ఇప్పటివరకు 3,22,000 కోట్ల మొత్తాన్ని పునరుద్ధరణ ప్రణాళికగా ప్రకటించడం, అధీకృత మూలధనం పెంపు 4జి, 5జి స్పెక్ట్రమ్ కేటాయింపు వంటి నిర్ణయాలు తీసుకోవడం వలన దేశవ్యాప్తంగా మారుమూల ప్రాంతాలకు మరిన్ని మెరుగైన సేవలు అందుతాయి. ఈ రెండూ హర్షణీయాలే.

-డి.జె. మోహనరావు, శ్రీకాకుళంజిలా

### మనసులో మాట

గడప, గడపకు కార్యక్రమంలో గుంటూరు తూర్పు శాసన సభ్యులు మహిళలు సర్వనాశనం అవ్వాలని శాపనార్థాలు పెట్టారు. నిజానికి నాలుగు సంవత్సరాలుగా అదే కార్యక్రమం అమరావతితో మొదలై రాష్ట్రమంతా నిర్విఘ్నంగా కొనసాగుతున్నది. గౌరవ శాసనసభ్యులుమనసులోని మాట నర్మగర్భంగా చెప్పారు. ఒక్క ఛాన్స్ ఇచ్చి ఇప్పటికే సర్వనాశనం అయ్యారు. ఇంకా కసి తీరక శాపనార్థాలు పెట్టడం భావ్యంకాదు. పై నుంచి కింది వరకు ఒకే భావజాలంతో క్రమశిక్షణతో అమలు జరుగుతున్న ఈకార్యక్రమానికి పై వాళ్ల సహకారం కూడా తోడవడం కొసమెరుపు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### జెవికె కిట్లు స్కూల్ పాయింట్‌కే చేర్చాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వస్కూళ్లలో చదివేవిద్యార్థులకు జగనన్న విద్యాకానుకద్వారా షూస్, యూనిఫామ్, సాక్స్, బెల్ట్, టెక్స్ట్‌బుక్స్, వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్ ఉచితంగా పంపిణీ చేయడం హర్షణీయం. ఈ విధంగా విద్యాసామగ్రి పేద పిల్లలకు ఇవ్వడంద్వారా వారికి నాణ్యమైన విద్యను అందచేయడానికి తోడ్పడుతుంది. జెవికె కిట్లను ప్రభుత్వం స్కూళ్ల తెరిచే రోజు నాటికే స్కూల్‌పాయింట్ వద్దకు చేరుస్తామని చెబుతోంది. కానీ కాంప్లెక్స్ స్కూళ్ల వద్దకు మాత్రమే చేరుస్తున్నారు. అక్కడి నుండి ఉపాధ్యాయులు తమతమ స్కూళ్లకు తీసుకొని పోవాల్సి వస్తుంది. గత రెండు ఏళ్లలో ఉపాధ్యాయులు స్కూళ్లకు తీసుకొనిపోవడంలో ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులకు ఇబ్బంది అవుతుంది. గతంలో ఉపాధ్యాయులు వీటిని తమ సొంతబైకుల మీద తీసుకొని వెళ్తూ ప్రమాదాలకు గురయ్యారు. కనుక జెవికె కిట్లలోని అన్ని ఐటమ్స్ ఒకేసారి స్కూల్ పాయింట్ వద్దకు చేర్చాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### అన్ని పాఠశాలలను అభివృద్ధి చేయాలి

మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా తెలంగాణలో మూడో వంతు ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే అభివృద్ధి చేస్తున్నారు. మొత్తం పాఠశాలలను అభివృద్ధి చేయాలి. ప్రభుత్వరంగంలో మరిన్ని ఐఐటి, ఇతర పరిశోధనసంస్థలు, ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చొరవచూపాలి. విద్యారంగంలోని ఖాళీలన్నిటినీ భర్తీ చేసి తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలి. విద్యారంగ అభివృద్ధికి నిధులు కేటాయించాలి. విద్యారంగానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు జరపాలి. నూతనంగా ఏర్పాటుచేసిన జిల్లాల్లో ప్రభుత్వరంగంలో డైట్, బిఈడి, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఫార్మసీ, వ్యవసాయ కళాశాలలు, నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### బోగీల సంఖ్య పెంచాలి

రైళ్లు భారత ప్రజల జీవనాడులుగా పేరు గావించినవి. మొన్నటి కరోనా లాక్‌డౌన్ ఎత్తివేసిన తరువాత క్రమక్రమంగా అన్ని రైళ్లను పునరుద్ధరించారు. కానీ ఉన్నత తరగతి ప్రజలు ప్రయాణించే ప్రీమియం రైళ్లుఎక్కువగా అన్ని మార్గాల్లో ప్రవేశపెడుతున్నారు. సాధారణ మెయిల్, ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లను పూర్తిస్థాయిలో నడుపుటలేదు. ప్యాసింజర్ రైళ్లను రద్దు చేసి అవే రైళ్లను ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చి సాధారణ బోగీలను తగ్గించడంతో పేద ప్రజలు రైళ్లలో ప్రయాణించడం కష్టదాయకంగా ఉంది.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజారోగ్యానికి పొంచివున్న ప్రమాదం

**ఇరవైశాతానికిపైగా డాక్టర్లు, స్పెషలిస్టులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. అక్కడ తమ నైపుణ్యాన్ని మరింత పెంచుకొని అక్కడే స్థిరపడేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక్కడి ప్రజల డబ్బుతో చదివి స్వదేశాన్ని, బంధుమిత్రులను వదిలి వేలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న విదేశాలకు చేరుకొని అక్కడి ప్రజలకు సేవచేయాలని ఎందుకు ఆరాటపడుతున్నారో పాలకులు మనస్సు పెట్టి ఆలోచించాలి. వారికి అక్కడ లభిస్తున్న సదుపాయాలు, జీతభత్యాలు ఇక్కడ మన పాలకులు ఇవ్వలేకపోవడం వల్లనే అక్కడికి పోతున్నారనేది అందరికి తెలిసిందే. ఇన్ని లోపాలతో వైద్యఆరోగ్య వ్యవస్థ కొట్టుమిట్టాడుతున్న తరుణంలో కొవిడ్ లాంటి మరో ఉపద్రవం ఏది వచ్చినా తట్టుకునే పరిస్థితుల్లో భారత్ లేదు.**

దామెర్ల సాయిబాబ

'అప్పిచ్చువాడు వైద్యుడు... ఎప్పుడూ ఎడతెగక పారు ఏరు...'లాంటి వసతులు ఉన్న చోటునే నివాసానికి ఎంపిక చేసుకోవాలని సుమతీశతకకారుడు ఏనాడో చెప్పారు. వైద్యానికి ఎంత ప్రాముఖ్యత ఉందో ఇంతకుమించిన ఉదాహరణ చెప్పక్కర్లేదు. ఆరోగ్యమే మహాభాగ్యమంటూ ప్రజారోగ్యమే తమ ధ్యేయమని పాలకులు ఎంతగా చెపుతున్నా, స్వాతంత్య్రం వచ్చిన తరువాత కూడా వైద్యరంగానికి అంతగా ప్రాముఖ్యత ఇవ్వలేదనే చెప్పొచ్చు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు అందించే దిశలో పాలకులు అడుగులు వేయలేదనే విషయం అటు కేంద్ర పాలకులు కానీ, ఇటు రాష్ట్రాల అధినేతలు కానీ వైద్యరంగానికి కేటాయించిన నిధులే వెల్లడిస్తున్నాయి. 140 కోట్లకుపైగా జనాభా కలిగిన భారత్ తన జిడిపిలో కేవలం ఒకటిన్నరశాతం ఆరోగ్యసేవలకు వ్యయం చేస్తున్నదంటే అర్థం చేసుకోవచ్చు. కొన్ని రాష్ట్రాలు కేవలం తమ డిఎస్‌డిపిలో ఒక్కశాతం కూడా నిధులు జనారోగ్యానికి కేటాయించలేకపోతున్నారంటే ఏ మాత్రం ప్రాధాన్యత ఇస్తున్నారో బోధపడుతున్నది. అలాని ఏమీ చేయలేదని చెప్పడం లేదు. ప్రజారోగ్యం కోసం దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టారు, పెడుతున్నారు. డాక్టర్లు, సిబ్బంది ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్న మాట కూడా కాదనలేం. కానీ పెరుగుతున్న రోగాలు, జనాభాకు అనుగుణంగా అది సరిపోవడంలేదనే విషయం కూడా పాలకులకు తెలియందికాదు. సమస్యలు వచ్చినప్పుడు సమర్థత బయటపడుతుందంటారు. మొన్న కరోనా మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్నదనే విషయం ఎంతో ముందుగానే సమాచారం ఉంది. చైనాలో ఆ రక్కసి ఆవిర్భావం తరువాత భారత్‌లోకి ఆ రాక్షసి ప్రవేశించడానికి కొంతసమయం ఉన్నా ముందుజాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమయ్యారు. ఒక దశలో దాన్ని నియంత్రించేందుకు ప్రయత్నాలు చేసినా, అందుకు తగిన అవసరమైన వనరులు లేక చతికిలపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కరోనా వైరస్‌ను నియంత్రించడంలో కానీ, చివరకు కరోనా సోకిన వారికి కనీస వైద్యం అందించి ఆదుకోవడంలో డొల్లతనం బయటపడింది. అవసరం మేరకు పడకలు లేవు. సిబ్బందిలేరు. మందులు లేవు, చివరకు రోగనిర్ధారణ పరీక్షలను కూడా సమయానికి చేయలేని నిస్సహాయస్థితి. మెడికల్ హబ్‌గా దేశంలోనే గుర్తింపు తెచ్చుకున్న హైదరాబాద్‌లోనే ఈ పరిస్థితి నెలకొన్నదంటే దేశంలో మారుమూలఉన్న గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. వ్యాధిబారిన పడినవారి చికిత్స సంగతి దేవుడెరుగు. రోగనిర్ధారణకు అవసరమైన పరీక్షలు చేయించుకోవడం కూడా గగనమైపోయింది. పడకలు కావాలన్నా, పరీక్షలు చేయించుకోవాలన్నా ముందుగా రిజర్వు చేసుకోవాలని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు సూచించాయి. కరోనాపై చేస్తున్న యుద్ధంలో ముందువరసలో ఉన్న డాక్టర్లు ఇతర సిబ్బందిని ఆవైరస్ రక్కసి వదిలిపెట్టలేదు. దేశవ్యాప్తంగా ఎందరో డాక్టర్లు ఆ రక్కసికి బలైపోయారు. చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్న రోగుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోయింది. చెస్ట్ ఆస్పత్రిలో శ్వాస ఆడడం లేదని, ఆక్సిజన్ పెట్టడం లేదని, ఒక యువకుడు వాట్సాప్ వీడియో ద్వారా తన తండ్రికి తెలియచేసిన మరో గంటలోనే ప్రాణంవదిలాడు. మరొక ఇంజినీర్ శ్వాసకోశ సమస్యతో ఏ ఆస్పత్రికి వెళ్లినా చేర్చుకునేందుకు నిరాకరించారు. ఆ తర్వాత కార్పొరేట్ ఆస్పత్రుల చుట్టూ తిరిగాడు. ఒకటికాదు, రెండుకాదు అరడజన్ ఆస్పత్రుల మెట్లెక్కి ప్రాణాలు కాపాడాలంటూ ప్రాధేయపడ్డాడు. చివరకు తిరిగి తిరిగి ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి చేరుకోవడంతో అక్కడ చికిత్స అందిస్తుండగా ప్రాణాలు వదిలాడు. గుండెను పిండిచేసే హృదయవిదారకమైన ఇలాంటి సంఘటనలు దేశంలో కోకొల్లలుగా జరిగాయి. ఇక మరొకపక్క కొవిడ్ బాధితులకు చికిత్స పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసిన కొన్ని కార్పొరేట్ ఆస్పత్రుల యాజమాన్యాల తీరుపై నేటికీ కథలుకథలుగా చెప్పుకుంటున్నారు. కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులు ప్యాకేజీలు ప్రకటించారు. బీదాబిక్కేకాదు మధ్యతరగతి ప్రజలు కూడా అటువైపు కన్నెత్తి చూడలేని పరిస్థితులు ఆనాడు దాపురించాయి. దేశంలో నేటికీ అనేక ప్రాంతాల్లో అదే

ఒక్క మాట

పరిస్థితి కొనసాగుతున్నది. డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదు. అవసరం మేరకు సిబ్బంది లేరు. ఒకవేళ వారంతా ఉన్నా మందులు ఉండవు. ప్రాణాపాయం నుండి కాపాడే అత్యవసర మందులు సరేసరి. కనీసం మామూలు మందులు కూడా కొన్ని ఆస్పత్రుల్లో అందుబాటులో ఉండడం లేదు. బయటకువెళ్లి కొనితెచ్చుకోమని చీటీలు రాసి ఇవ్వడం పరిపాటిగా మారిపోయింది. దీనికితోడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇచ్చేమందులు వాడితే పనిచేయవని, రోగాలు తగ్గవనే అనుమానాలు పెరిగిపోతున్నాయి. ఇంకొక పక్క నకిలీ, నాసిరకం మందులు విజృంభించి పోతున్నాయి. వీటిని నియంత్రించడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కోట్లాది కుటుంబాలకు వైద్యం అందుబాటులో లేదు. భారత్ జనాభాలో 30 శాతానికి ఆరోగ్యబీమా సౌకర్యం లేదని నీతిఆయోగ్ ఏనాడో వెల్లడించింది. సర్వజన ఆరోగ్య రక్షణ కోసం 2018 సెప్టెంబరులో ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జనారోగ్య పథకాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోనే ప్రభుత్వ రాయితీ మీద నడిచే అతిపెద్ద పథకం ఇది. అయినా నేటికీ ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో కనీస వైద్యానికి నోచుకొని కోట్లాది మంది నిరుపేదలున్నారు. గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ సమస్యను కొందరు మరింతగా పెంచుతున్నారు. ఆస్పత్రుల్లో అటెండర్లుగా, వార్డుబాయ్‌లుగా పనిచేస్తున్న వారు గ్రామాల్లో డాక్టర్లుగా బాహాటంగా బోర్డుపెట్టుకొని వైద్యులుగా చెలామణి అవుతున్నారు. కనీసం మందుల పేర్లు కూడా స్పష్టంగా రాయలేనివారు ఈ డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్న చిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఇలాంటి వారు కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులకు రోగులకు మధ్య దళారులుగా వ్యవహరిస్తున్నారు. ఎలాంటి అర్హతలు లేని ఇలాంటి వైద్యులు చేసే చికిత్సతో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ పరిస్థితి దేశవ్యాప్తంగా అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించేఅంశం. నేటికీ భారత్ ప్రజారోగ్యవ్యవస్థ కొవిడ్ వంటి ఉపద్రవాలను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజారోగ్యాన్ని కాపాడే పరిస్థితుల్లో లేదని చెప్పొచ్చు. నగరాల్లో జనాభా పెరగడానికి అనారోగ్య సమస్యలు కూడా కారణాలవుతున్నాయి. గ్రామాల్లో వైద్యం అందుబాటులో లేకపోవడంతో నగరాలకు వలసబాట పట్టి అక్కడే ఏదో జీవనోపాధి చూసుకొని కాలం గడుపుతున్న నిరుపేదలు పెద్దసంఖ్యలోనే ఉన్నారు. రానురాను నగరాలకువలసలు పెరిగిపోతున్నాయి. డాక్టర్ల కొరతతీవ్రంగా ఉంది. అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగ తదితర అన్నివిభాగాల్లో కలిపి భారతదేశంలో లక్షమంది జనాభాకు ఎనభైమంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టాకలిగిన అర్హులు లక్షకు ముప్పైఆరుమంది మాత్రమే. ప్రమాణాల ప్రకారం రోగుల నిష్పత్తి ప్రతి వెయ్యి మందికి ఒక డాక్టర్ ఉండాలి. కానీ భారత్‌లో లక్షాపదహారువేల మందికి ఒక డాక్టర్ ఉన్నాడు. ప్రతియేటా దేశవ్యాప్తంగా దాదాపు అరవైవేల మందికిపైగా ఎంబిబిఎస్ పట్టాతో డాక్టర్లుగా బయటకు వస్తున్నారు. ఇందులో అధికశాతం మంది ప్రైవేట్ విద్యాకళాశాలలో చదివినవారే. భారీగా రుసుము చెల్లించి, ఇతర ఖర్చులు పెట్టి డిగ్రీలు పొందినవారే. ప్రభుత్వరంగంలో కానీ, గ్రామీణ ప్రాంతాల్లో కానీ పనిచేయడానికి అంతగా ఇష్టపడడం లేదు. ఇరవైశాతానికిపైగా డాక్టర్లు, స్పెషలిస్టులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. అక్కడ తమ నైపుణ్యాన్ని మరింత పెంచుకొని అక్కడే స్థిరపడేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక్కడి ప్రజల డబ్బుతో చదివి స్వదేశాన్ని, బంధుమిత్రులను వదిలి వేలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న విదేశాలకు చేరుకొని అక్కడి ప్రజలకు సేవచేయాలని ఎందుకు ఆరాటపడుతున్నారో పాలకులు మనస్సు పెట్టి ఆలోచించాలి. వారికి అక్కడ లభిస్తున్న సదుపాయాలు, జీతభత్యాలు ఇక్కడ మన పాలకులు ఇవ్వలేకపోవడం వల్లనే అక్కడికి పోతున్నారనేది అందరికి తెలిసిందే. ఇన్ని లోపాలతో వైద్యఆరోగ్య వ్యవస్థ కొట్టుమిట్టాడుతున్న తరుణంలో కొవిడ్ లాంటి మరో ఉపద్రవం ఏది వచ్చినా తట్టుకునే పరిస్థితుల్లో భారత్ లేదు. క్షేత్రస్థాయిలో వాస్తవికతను దృష్టిలోఉంచుకొని వైద్య, విద్యరంగాలకు అవసరమైన ప్రాధాన్యత ఇవ్వాలి. అంతేకానీ దాహమైనప్పుడు బావి తవ్వకున్నట్లుగా ఇలాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడు ఏదో హడావుడి చేస్తే ప్రయోజనం ఉండదనే విషయాన్ని పాలకులు గుర్తించాలి. ●

# ఎన్ని చట్టాలు తెచ్చినా ఆగని అఘాయిత్యాలు!

బి. మధుసూదన్‌రెడ్డి

ఈ మధ్యకాలంలో బాలికలపై జరుగుతున్న పైశాచిక హత్యాచారాలు అత్యంత హృదయవిదారకం. ప్రతి ఒక్కరి మనస్సుల్ని తీవ్రంగా గాయపరిచేవే! ఈ మధ్యకాలంలో అన్నెంపున్నెం ఎరుగని బాలికపై జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యాచారాలు, సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయి. అయితే ఈ ఘోర, కిరాతక, దుర్మార్గపు చర్యలకు పాల్పడింది ఎక్కువ శాతం టీనేజ్ కుర్రాళ్లు కావడం, అందులో పెద్ద పెద్ద హోదాలలో ఉన్న వారి పిల్లలు సైతం ఉండడం ఏమాత్రం జీర్ణించుకోలేని విషయం. దీన్నిబట్టి ఈ సమాజంలో డబ్బు, గొప్ప పేరు ప్రతిష్టలు ఉన్న కొంతమంది తల్లిదండ్రులు విపరీత, విచ్చలవిడి స్వేచ్ఛను తమ పిల్లలకు ఇవ్వడం కూడా చేజేతులారా తమ పిల్లలను పెడద్రోవలో పయనించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లయింది. ఒక విధంగా చెప్పాలంటే దిశ వంటి కఠిన చట్టాలను ఎన్ని తీసుకువచ్చినా ఆడపిల్లల భద్రత రోజురోజుకు తీవ్ర ప్రశ్నార్థకంగా మారుతుండటం అత్యంత ఆందోళన కలిగించే విషయం. దీనికంతటికి ప్రధానకారణాలు ఒక్కసారి పరిశీలిస్తే తల్లిదండ్రులు తమతమ పనుల్లో తీరిక లేకుండా ఉంటూ తమ పిల్లల పర్యవేక్షణ విషయాన్ని గాలికి వదిలేయడం, కొంత మంది తల్లిదండ్రులు పట్టించుకున్నా పిల్లలు వినకపోవడం, ఏదోలా వేలాది రూపాయల ఫీజులు కట్టి కాలేజీలకు పంపిస్తే తమ బాధ్యత తీరిపోయిందని భావించి, తమ పిల్లల వ్యవహారశైలి, చెడు నడవడిక పట్ల అత్యంత అశ్రద్ధగా వ్యవహరించడంతో టీనేజ్ కుర్రాళ్ల అదుపుతప్పి చెడు స్నేహాల బారినపడి, మత్తుపదార్థాలకు వివిధ రకాల వ్యసనాలకు అలవాటుపడి ఇలాంటి పైశాచిక హత్యాచారాలకు తెగబడుతున్నారు అనేది ఎవరు కాదనలేని వాస్తవం. అదే విధంగా యూట్యూబ్ వంటి ఛానెళ్లు, సినిమాలు, సీరియల్స్‌లో చూపించే అత్యంత అసభ్యకరమైన జుగుప్సాకరమైన సన్నివేశాలు, అగ్రవేశాలు, ఉద్రేకం, హింసాకాండతో కూడిన ఎపిసోడ్లు కూడా టీనేజ్ కుర్రాళ్లపై విపరీత ప్రభావం చూపి వారు తమ విలువైన జీవితాలను ఇలా సర్వనాశనం చేసుకోవడానికి కేంద్ర బిందువుగా నిలుస్తున్నాయి అనేది అక్షర సత్యం. ఏదిఏమైనా ప్రస్తుత సమాజంలో ప్రతిరోజూ ఏదో ఒక నిర్మానుష్యమైన ప్రదేశంలో ఆడపిల్లలపై అఘాయిత్యాలు పేట్రేగిపోతూ, నిరాటంకంగా యధేచ్ఛగా కొనసాగుతూ ఆడప్లిలలు గల తల్లిదండ్రులకు ఎనలేని తీవ్ర గర్భశోకాన్ని తీరని ఆవేదనను మిగుల్చుతున్నాయనే చేదువాస్తవం మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరి హృదయాలను తీవ్రంగా గాయపరిచేదే. ఏమైనా అత్యంత రక్షణాత్మక బ్రహ్మాస్త్రం వంటి శక్తివంతమైన దిశ యాప్‌ను ప్రతి ఇంటిలోని ఆడపిల్లలు డౌన్‌లోడ్ చేసుకునే విధంగా మరింతగా చైతన్యం, అవగాహన తీసుకురావాల్సిన గురుతర బాధ్యత పోలీసు డిపార్టుమెంట్ వారిపై ఎంతైనా ఉంది. అదే విధంగా చెడు దోవలో, వక్రమార్గాన పయనిస్తూ, ఆడపిల్లల పట్ల అసభ్యంగా, నీచంగా ప్రవర్తించే టీనేజ్ కుర్రాళ్లపై పోలీసు డిపార్ట్‌మెంట్ వారు అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ, వారిపై కొరడా ఝుళిపించాల్సిన అవశ్యకతతోపాటు చట్టం అంటే తమ చుట్టం కాదని, అది ఒక చెలగాటం అని, దానితో పెట్టుకుంటే తమ జీవితాలకు నామరూపాలు ఉండవని, తమ బతుకులు అధోగతిపాలు అవ్వడం, జైలు ఊచలు లెక్కబెట్టడం తథ్యం అనే భయాన్ని మన పోలీసు డిపార్టుమెంట్, న్యాయవ్యవస్థ ఈ టీనేజ్ కుర్రాళ్లకు కలిగించేలా చేయడం తక్షణ కర్తవ్యం, బాధ్యత వారిపై ఎంతైనా ఉంది. ఈ సందర్భంగా ఆడపిల్లలపై జరిగే అఘాయిత్యాలకు పూర్తిస్థాయిలో సంపూర్ణంగా ఫుల్‌స్టాప్ పడాలి. వారి రక్షణ ప్రశ్నార్థకం కాకుండా వారికి అన్ని విధాలా స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు కల్పించేలా ప్రతి ఒక్క ప్రజానీకం యుద్ధ ప్రాతిపదికన అవిరళ కృషి సల్పాలి. ●

# మావోయిస్టుల మనసు మారదా?



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

మావోయిస్టు అగ్రనాయకుడు కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్ అనారోగ్యంతో ఇటీవల కన్నుమూశారు. ఈ మేరకు ఆ పార్టీ మీడియా ప్రతినిధి అభయ్ ఒక ప్రకటనలో తెలిపారు. కోటి రూపాయల రివార్డుగల క్యాడర్‌ను కోల్పోయిన ఆ పార్టీకిది తీరని నష్టం. కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యుడిని పోగొట్టుకోవడమంటే వారి ఉద్యమానికిది పెద్ద దెబ్బ. దండకారణ్యంలో సెంట్రల్ రీజినల్ బ్యూరో కార్యదర్శిగా ఎన్నో దాడులకు వ్యూహరచన చేసి అనేక మంది పోలీసులు, రాజకీయ నాయకుల హత్యల వెనుక ఆయన హస్తముందని బలంగా విశ్వసిస్తున్నారు. ఆ రకంగా పార్టీలో ఆయనకు గుర్తింపు లభించింది. ఏకంగా అలా పొలిట్‌బ్యూరోలో స్థానం సంపాదించారు. గత సంవత్సరం తెలంగాణ మావోయిస్టుపార్టీ కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యుడు నారాయణ అలియాస్ హరిభూషణ్, మరో ప్రముఖ నాయకురాలు భారతక్క కొవిడ్ మహమ్మారి బారినపడి అనారోగ్యంతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. వాస్తవానికి కొవిడ్‌కు గురై అసువులు బాసిన మావోయిస్టులు చాలా మందే ఉన్నారు. బయట ప్రపంచానికి తెలియని ఇంకా ఎందరో అనారోగ్యంతో దండకారణ్యంలో కాలం చేశారు. తాజాగా కటకం సుదర్శన్ దండకారణ్యంలో గుండెపోటుకు గురై మరణించాడు. మూడేళ్ల క్రితం రామన్న అనే మరో మావోయిస్టు నాయకుడు సైతం గుండెపోటుతో మరణించాడు. అంతకుముందు సంవత్సరం మరో మావోయిస్టు అగ్రనేత అక్కిరాజు హరగోపాల్ అలియాస్ ఆర్కే దండకారణ్యంలోనే అనారోగ్యంతో కన్నుమూసిన విషయం విదితమే. అంతకు పూర్వం మలేరియా కారణంగా మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులతోపాటు మరికొందరు ముఖ్యులు మరణించారన్న సంగతి మరవరాదు. ఇలా అన్నీ దుర్వార్తలే తప్ప ప్రజలు గొప్పముందడుగు వేశారని గాని, వారి జ్ఞానస్థాయి పెరిగి ఆర్థికంగా ఎదిగారని గాని మంచి వార్తలేవీ లేవు. దశాబ్దాల తరబడి ఇలా అడవుల్లో అరణ్యాలలో మావోలు కన్నుమూస్తే ఏమిటి ప్రయోజనం? ఏ ప్రజలకు ఉపయోగం? అన్న ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతుంది. కాని సమాధానం కనిపించదు. 2021 సంవత్సరంలోనే తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో గడ్చిరోలి జిల్లా అడవుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మహారాష్ట్రకు చెందిన కేంద్ర కమిటీ ముఖ్యనాయకుడు మిలింద్ తేల్‌తుమ్డే మరణించాడు. అతనితోపాటు మరో 15 మంది ముఖ్య మావోయిస్టులు మృతి చెందారు. అనేక అత్యాధునిక ఆయుధాలను కోల్పోయారు. కోలుకోలేని భారీ నష్టం చవిచూశారు. ఇదంతా దేనికి సంకేతం? మావోలు యుద్ధం చేస్తున్నారనడానికి ఇంతకన్నా బలమైన ఉదా



హరణ ఇంకేముంటుంది? దశాబ్దం క్రితం ఉత్తర తెలంగాణ నుంచి మావోయిస్టుపార్టీలో ఉన్నతస్థాయికి ఎదిగిన కీలక నాయకుడు మల్లోజులకోటేశ్వరరావు అలియాస్ కిషన్ దశాబ్దం కిందట పశ్చిమబెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కన్నుమూశాడు. మరో కీలక నాయకుడు రాజ్‌కుమార్ అలియాస్ ఆజాద్ సైతం ఆదిలాబాద్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఇలా చెప్పుకుంటూపోతే అన్నీ నిరాశజనకమైన సంగతులే. ఇలా ఒక్కొక్కరు అసువులు బాస్తే, కొత్త తరం నాయకత్వం మృగ్యమవుతూ ఉంటే ఎక్కడికీ ప్రస్థానం? అన్న ప్రశ్న తప్పని సరిగా ప్రతి చైతన్యవంతమైన పౌరుడు వేసుకోవలసిన సమయమిది. విచిత్రమేమిటంటే ఛత్తీస్‌గఢ్‌లో పార్టీలో ఆధిపత్యం కోసం, విరోధంతో మావోయిస్టు నాయకులనే కిందిస్థాయి వారు కాల్చిచంపిన సంఘటనలు కోకొల్లలు చోటుచేసుకున్నాయి. ఎన్‌కౌంటర్లలో మావోయిస్టులు మరణించిన ప్రతిసారి ఇది ఇన్‌ఫార్మర్ల పనే అంటూ అమాయక ఆదివాసీ యువకులను మావోయిస్టులు హతమార్చారు. ఒకేసారి పదుల సంఖ్యలో ఆదివాసీలను ఛత్తీస్‌గఢ్‌లోనే చంపి మరణ మృదంగం మోగించారు. విప్లవమంటే ఇలా ఉంటుందా? ప్రజల సమాధులు పెంచడమే విప్లవమా? అన్న అనుమానం కలిగేలా మావోయిస్టుల కార్యక్రమాలుంటే ఇదంతా దేనికి సంకేతం? అద్భుతశక్తిసామర్థ్యాలు, ఆలోచనల బలిమి గలవారు ఇలా నిరర్థక, నిష్ఫల మార్గంలో ప్రయాణిస్తూ అభివృద్ధిని ఆటంకపరచడం, జరిగిన కొద్దిపాటి అభివృద్ధిని ధ్వంసం చేయడం వల్ల ఒరిగిందేమిటి? ఒరగబోయేదేమిటి అన్న ప్రశ్న మావోయిస్టు సైతం ఆత్మవిమర్శ చేసుకోవలసిన సందర్భమిది. ప్రజాస్వామ్యయుగంలో తుపాకి ద్వారా రాజ్యాధికారం కల్ల అని గమనించాలి. ఓవైపు భారతదేశం గొప్ప ఆర్థికశక్తిగా సాంకేతికరంగంలో అగ్రగామిగా నిలుస్తూ ప్రపంచాన్నే ఆశ్చర్యపరుస్తున్న సందర్భంలో వృద్ధిరేటు ఎవరూ ఊహించని రీతిలో దూసుకుపోవడాన్ని అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, నిపుణులు అభినందిస్తుంటే, చైనాను కాదని అనేక ఆధునిక పరిశ్రమలు, సంస్థలు భారతదేశంలో భారీగా పెట్టుబడులు ఉపాధిని పెంచగా మొత్తం సమాజం ఉన్నతీకరణ దిశగా బలంగా అడుగులు వేస్తున్న దృశ్యం స్పష్టంగా కనిపిస్తున్నది. మావోయిస్టులు సాయుధ పోరాటమంటూ, తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారమంటూ నినాదాలు చేస్తూ జనారణ్యానికి దూరంగా, ఉత్పత్తి శక్తులకు బహుదూరంగా దండకారణ్యంలో మకాం వేస్తే ఒరిగేది ఏమిటి? ఇంత అహేతుక పద్ధతిని అనుసరిస్తే ఎలా? అమెరికా, ఆస్ట్రేలియా జర్మనీ, జపాన్ దేశాధినేతలే భారత పలుకుబడికి, వృద్ధి తీరుకు ఫిదా అవుతుంటే మావోల మాటలకు మాన్యత లభిస్తుందా? 19-20వ శతాబ్దపు సిద్ధాంతాలు, ప్రాపంచిక దృక్పథం 21వ శతాబ్దపు కృత్రిమ మేధ ఆధారంగా సమాజం పురోగమిస్తున్న తరుణంలో అన్వయమవుతుందని విశ్వసించడం అందుకుగాను రక్తపుటేరులు పారించడం దారుణం, దుర్మార్గం. ప్రజల సాధికారత పెంచే వ్యక్తులు, శక్తులు, పార్టీలకే చరిత్రలో స్థానంలో ఉంటుంది తప్ప విప్లవం పేర విధ్వంసాలను, నరమేధాలకు పాల్పడే వారికి కాదు. మావోయిస్టులు వర్తమానాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకుని జీర్ణించుకుని కొత్త కార్యాచరణతో ముందుకొస్తారని ఆశిద్దాం. ●

# జులై 1 నుంచి అమర్‌నాథ్ యాత్ర

**న్యూఢిల్లీ, జూన్ 9:** అమర్‌నాథ్ యాత్ర షెడ్యూల్ ఖరారైంది. జులై 1 నుంచి ఆగస్టు 31, వరకు 62 రోజుల పాటు అమర్‌నాథ్ యాత్రకు కేంద్రం ఏర్పాటు చేసింది. దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయ పర్వతాల్లో, భూమికి 3,880 మీటర్ల ఎత్తులో అమర్‌నాథ్ ఆలయం ఉంది.



అమర్‌నాథ్ గుహలోని శివలింగాన్ని దర్శించుకునేందుకు యేటా లక్షలాది మంది భక్తులు దేశ నలుమూల నుంచి తరలి వెళ్తుంటారు. అనంతనాగ్ జిల్లా పహల్గామ్, గందర్‌బాల్ జిల్లా బల్టాల్ మార్గాల్లో 2023 అమర్‌నాథ్ యాత్ర కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం, సాయంత్రం ప్రార్థనలను ఈ సారి లైవ్ టెలికాస్ట్ చేసి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులు చూసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

# ప్రధాని మోడీతో చాట్‌జిపిటి రూపకర్త భేటీ



**న్యూఢిల్లీ, జూన్ 9:** ఓపెన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిఇఒ శామ్ ఆల్ట్‌మాన్ ప్రధాని మోడీతో చర్చలు జరిపారు. చాట్‌జిపిటి రూపకర్త అయిన శామ్ ఆల్ట్‌మాన్ భారత్‌తోపాటు ఈ వారంలో ఇజ్రాయిల్ జోర్డాన్, ఖతార్ , యుఎఇ, దక్షిణకొరియా దేశాల్లో పర్యటించి ఆయా దేశాల అధినేతలతో చర్చలు జరపనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చట్టపరమైన నియంత్రణలపై ప్రధానిమోడీతో కృత్రిమ మేధపరంగా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఆల్ట్‌మాన్‌తో కలిసిన తర్వాత ప్రధాని మోడీ మాట్లాడుతూ సాంకేతికపరంగా కృత్రిమ మేధకు పెరుగుతున్న ప్రాధాన్యతను పరిగణనలోనికి తీసుకోవాల్సిన తరుణం వచ్చిందని, యువతకు ప్రత్యేకించి చాట్‌జిపిటి వంటివాటిపై ఆసక్తి పెరుగుతోందన్నారు. ట్రిపుల్ ఐటి ఢిల్లీ సంస్థలో జరిగిన సదస్సులో ఆల్ట్‌మాన్ మాట్లాడుతూ కృత్రిమమేధకు ఉన్న అవకాశాలను ప్రస్తావిస్తూ భారత్ ఆధిశగా ముందుకు పోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆంక్షలు, పరిమితులపై ఆలోచనచేయాల్సి ఉందని, అయితే తమకంపెనీ ప్రస్తుతం తనకుతానుగానే నియంత్రిత వ్యవస్థతో నడుస్తోందని అన్నారు. జిపిటిపైతాము సుమారు ఎనిమిదినెలలపాటు పని చేసామని, సురక్షితం అన్న తర్వాత మాత్రమే విడుదల చేసామని, అప్పటికే కొన్ని కంపెనీలు, సంస్థలను సంప్రదింపులు జరిపామని, వాటితో కలిసి పనిచేస్తూ ఆంక్షలు, పరిమితులను కూడా నిర్ణయించి పరీక్షలుజరిపినట్లు తెలిపారు. కృత్రిమమేధ పరంగా స్వీయ నియంత్రణ ఎంతో అవసరం అవుతుందని, అన్నారు. ప్రపంచం మొత్తం కంపెనీల చేతుల్లోకి వెళ్లకూడదని అందువల్లనే కొన్ని పరిమితులు, ఆంక్షలతో కూడిన వ్యవస్థలు అమలు అవసరం అవుతుందన్నారు. భారత్‌పరంగా ఆల్ట్‌మాన్ మాట్లాడుతూ స్టార్టప్‌లకు ఆర్థికపరిపుష్టిని చేకూర్చడంపైనే ప్రస్తుతం ఫోకస్‌పెట్టామన్నారు. ఇప్పటికే పనిచేస్తున్న కొన్ని స్టార్టప్‌లతో చర్చలు కూడా జరిపినట్లు ఆల్ట్‌మాన్ చెప్పారు. భారత్‌లో పటిష్టమైన ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ రంగం పనిచేస్తోందని, కృత్రిమమేధను వినియోగంలోకి తెస్తే మరింతగా వృద్ధిలోకి వస్తుందన్నారు. నాస్కామ్ గణాంకాలప్రకారం ఈ ఏడాదిఫిబ్రవరినాటికి భారత్‌లో సుమారు 4.16 మందికి వృత్తిపరంగా ఉపాధి లభించినట్లు తేలింది.

భారత్‌లో కృత్రిమమేధ వృద్ధి 20 నుంచి 25శాతం ఉన్నట్లు ఆల్ట్‌మాన్ చెప్పారు. 2035 నాటికి భారత్ ఆర్థికవ్యవస్థకు కృత్రిమమేధ వల్ల అదనంగా 957 బిఆలియన్ డాలర్లు అందుతాయన్న అంచనాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే ప్రపంచంలోని ఎక్కువ శాతం దేశాలు కృత్రిమమేధ టెక్నాలజీలను మేలైన సేవలందించేందుకు వినియోగిస్తున్నాయి.

అయితే దీనివల్ల మానవవనరుల్లో కోతపడుతుండటం ఉద్యోగాల్లో కోత పడటం వంటివి జరుగుతున్నాయి.

## నేను అమాయకుడిని ఏ తప్పూ చేయలేదు: డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, జూన్ 9:** అగ్రరాజ్యం అమెరికాకు ప్రెసిడెంట్‌గా సేవలందించిన డొనాల్డ్ ట్రంప్‌పై తాజాగా మరో క్రిమినల్ కేసు నమోదైంది. పదవి నుంచి దిగిపోయాక వైట్ హౌస్ ఖాళీ చేస్తూ పలు కీలక డాక్యుమెంట్లను తీసుకెళ్లాడని ట్రంప్‌పై అమెరికా పోలీసులు కేసు నమోదు చేశారు. వాషింగ్టన్‌లో దాడులు చేసేందుకు అనుచరులను ప్రోత్సహించడం సహా ట్రంప్ ఇప్పటికే పలు క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారు. ఈ కేసులకు సంబంధించిన విచారణకు ఆయన కోర్టుకు కూడా హాజరయ్యారు. తనపై మరో కేసు నమోదు చేయడంపై ట్రంప్ గురువారం స్పందించారు. తాను అమాయకుడినని, ఏ తప్పూ చేయలేదని తన సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. ఓ మాజీ అధ్యక్షుడికి ఈ పరిస్థితి ఎదురవుతుందని తాను కలలో కూడా ఊహించలేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. తప్పుడు కేసులు బనాయించి తనను అధ్యక్ష పదవి రేసులో నుంచి తప్పించాలని కుట్ర పన్నారని ఆయన ఆరోపించారు. ఈ కుట్రలో అవినీతితో నిండిపోయిన బైడెన్ సర్కారు హస్తం ఉందని విమర్శించారు. అయితే 2024లో జరిగే అమెరికా ప్రెసిడెంట్ ఎన్నికలలో పోటీ పడకుండా ఏ శక్తీ తనను అడ్డుకోలేదని ఈ సందర్భంగా ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికాకు ఇదొక చీకటి రోజని ట్రంప్ వ్యాఖ్యానించారు. నిన్న మొన్నటి వరకు ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా కొనసాగుతున్న అమెరికా నేడు వేగంగా పడిపోతోందని, దీనికి బైడెన్ అవినీతి సర్కారే కారణమని మండిపడ్డారు. అయితే మనమంతా కలిసి అమెరికాకు పునర్వైభవం తీసుకు రావచ్చని ప్రజలనుద్దేశించి కామెంట్ చేశారు. ప్రెసిడెంట్ పదవి నుంచి దిగిపోయాక వైట్ హైస్ ఖాళీ చేసే సమయంలో ప్రభుత్వ పత్రాలను తనతో తీసుకెళ్లారని అధికారులు ఆరోపిస్తున్నారు. కీలక డాక్యుమెంట్లను ఆయన తన ప్రైవేట్ కార్యాలయంలో దాచేసారిన అంటున్నారు. ఈ విషయంలో ట్రంప్‌పై క్రిమినల్ కేసు నడుస్తోంది. 2021లో ట్రంప్ మద్దతుదారులు వాషింగ్టన్‌లో అల్లర్లకు పాల్పడ్డారు. ప్రెసిడెంట్ ఎలక్షన్స్‌లో ఓటమిని తట్టుకోలేక తన అనుచరులను హింసకు ఉసిగొల్పారని ట్రంప్‌పై మరో కేసు దాఖలైంది. గతేడాది పోలీసులు ఆయనను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. ఇది కూడా ఆందోళనలకు దారితీసింది.

# మణిపూర్‌లో మళ్లీ హింస

## కాల్పుల్లో మహిళ సహా ముగ్గురు మృతి, ఇద్దరికి గాయాలు

### ఎమ్మెల్యే ఇంటిపై బాంబు విసిరిన ఆగంతకులు

**ఇంఫాల్, జూన్ 9:** అల్లర్లు, హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లోశుక్రవారం కూడా హింసాత్మక సంఘటనలు చోటుచేసుకున్నాయి.ఒక మహిళతోసహా ముగ్గురు వ్యక్తులు చనిపోయారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఖోకెన్‌గ్రామంలో ఈ కాల్పులసంఘటన చోటుచేసుకుంది. కుకీలు ప్రాబల్యం అధికంగా ఉన్న కాంగ్‌పోక్పి జిల్లాలోను, మైటీ తె మెజార్టీ ఉన్న ఇంపాల్ తూర్పు జిల్లాల సరిహద్దుల్లో ఈసంఘటన చోటుచేసుకుంది. గుర్తుతెలీని సాయుధ దుండగులు గ్రామంలోకి ప్రవేశించి హాల్‌చేయడంతో స్థానికులు వారిని ఆర్మీసిబ్బందివద్దకు తీసుకెళ్లారు.



వెంటనే వారు కాల్పులకు తెగబడటంతో కాల్పుల్లు ముగ్గురుగ్రామస్తులు చనిపోగా మరో ఇద్దరు తీవ్రగాయాలపాలయ్యారు. ఖోకెన్ గ్రామంలో మైతీ మిలిటెంట్లు ఆర్మీ యూనిఫాంలలో వచ్చి ఆర్మీ వాహనాలను వినియోగించి తెల్లవారుఝామునే కుకీజో గ్రామస్తులపై కాల్పులకు తెగబడ్డారని ఐటిఎల్ఎఫ్ ప్రకటించింది. ఆర్మీ గాలింపుచర్యలుచేపడుతున్నదనట్లుగా నమ్మించారని ఐటిఎల్ఎఫ్ ప్రకటించింది. ఆర్మీ యూనిఫాంలు ధరించడం, ఆర్మీ వాహనాలను వినియోగించడంపై ఈ చర్యల్లో ఆర్మీ హస్తం కూడా ఉన్నట్లు అనుమానించాల్సివస్తోందని, ఈ కుట్రదారులను బయటికి తెచ్చి చట్టంముందు నిలపాలని ఐటిఎల్ఎఫ్ కేంద్రాన్ని డిమాండ్‌చేసింది. వేర్పాటు వాదులు, విప్లవగ్రూపులు ఇలాటి చర్యలకు తెగబడుతున్నాయని, మైతీ కులస్తుల ఆధ్వర్యంలోని ప్రభుత్వం 15రోజులపాటు శాంతి పిలుపునిచ్చినా ఆచరణలో వేరుగా ఉందని ఐటిఎల్ఎఫ్ విమర్శించింది. మైతీకులస్తులు రాష్ట్రంలో కుకీజో తెగలను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో ఉంటే ఆత్మరక్షణార్థం చర్యలకు దిగక తప్పదని ఐటిఎల్ఎఫ్ హెచ్చరించింది. ముందురోజు రాత్రికూడా ఇద్దరు బైక్‌పై వచ్చిన ఆగంతకులు ఆధునిక పేలుడు సామగ్రిని ఎమ్మెల్యే సోరైసామ్‌కేబి నివాసంపైకి విసిరారు. అయితే తక్కువ తీవ్రతతో పేలడంతో ఎలాంటి విధ్వంసం జరగలేదు.మణిపూర్ అల్లర్లలో ఇప్పటివరకూ వందమందికిపైగా చనిపోగా 35 వేలమందివరకూ నిరాశ్రయులయ్యారు. కేవలం కుకీలు, మైటీ తెగలమధ్య జరుగుతున్న హింసాకాండ రాష్ట్రాన్ని అతలాకుతలంచేస్తోంది.

## మణిపూర్ బిజెపి ఎమ్మెల్యే ఇంటిపై ఐఇడి బాంబుల దాడి!



**మణిపూర్, జూన్ 9:** మణిపూర్‌లో నౌరియా పఖాంగ్ లక్పా అసెంబ్లీ నియోజక వర్గం బిజెపి ఎమ్మెల్యే కెబి దేవి నివాసంపై బైక్‌పై వచ్చిన గుర్తుతెలియన దుండగులు ఐఇడి బాంబులతో దాడిచేశారు. ఈ బాంబుల దాడిలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పోలీసులు అంటున్నారు. హింసాత్మకమైన మణిపూర్‌లో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే కెబి దేవి నివాసం మీద బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు ఐఇడి బాంబులతో దాడి చేశారు. ఈ దాడిలో ఎమ్మెల్యే నివాసం గేటు పూర్తిగా ధ్వంసం అయ్యింది. జూన్ 8 గురువారం అర్ధరాత్రి బిజెపి ఎమ్మెల్యేని దుండగులు టార్గెట్ చేశారు. ఇంఫాల్ వెస్ట్‌లోని నింగ్థౌమ్భా కరోంగ్‌లో బిజెపి ఎమ్మెల్యే కెబి దేవి నివాసం ఉంటున్నారు. నౌరియా పఖాంగ్ లక్పా నియోజక వర్గం నుంచి బిజెపి ఎమ్మెల్యే అయిన కెబి దేశి నివాసంపై గుర్తు తెలియని దుండగులు బాంబు విసిరారని శుక్రవారం మణిపూర్ పోలీసు అధికారులు తెలిపారు. బాంబు విసిరిన తర్వాత బైక్‌పై వచ్చిన దుండగులు ఘటనా స్థలం నుంచి పారిపోయారు. ఈ పేలుడులో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని మణిపూర్ పోలీసులు తెలిపారు. అయితే పేలుడు జరిగినప్పుడు బిజెపి ఎమ్మెల్యే కెబి దేవి ఆమె నివాసంలో ఉన్నారు. ఈ మొత్తం ఘటనకు సంబంధించి సమీపంలో ఏర్పాటు చేసిన సిసిటివిల్లో రికార్డు అయిందని, సిసిటివి ఫుటేజీలు స్వాధీనం చేసుకుని విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. సిసిటివిల్లో ఇద్దరు దుండగులు దేవి ఇంటి మీద బాంబులు విసురుతున్న దృశ్యాలు రికార్డు అయ్యాయని అంటున్నారు.

# ప్రపంచంలో 69.07 కోట్లమందికి వైరస్

## 68.89 లక్షలమంది మృతి

## 66.25 కోట్లకు పెరిగిన వైరస్ రికవరీలు

**జెనీవా, జూన్ 9:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు స్వల్పంగా పెరుగుతూ వస్తున్నాయి. వ్యాక్సినేషన్‌తో సాధ్యమైనంతగా కట్టడిచేసినా కొత్తకేసులు పుట్టుకు వస్తున్నాయి. అయితే కొత్తకేసులకంటే రికవరీలు ఎక్కువ నమోదవుతుండటం కొంత ఉపశమనం కలిగించే అంశం. ప్రపంచ వ్యాప్తంగా 69.07 కోట్లమందిక కరోనాసోకి వారిలో 68.89 లక్షలమంది చనిపోయారు. మరో 35,650 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఇక రికవరీలపరంగాచూస్తే 66.25 కోట్లమందివరకూ కోలుకున్నట్లు తేలింది. మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. మొత్తం బాధితులు 69 కోట్లమందివరకూ ఉంటే రికవరీలే 66.25 కోట్లవరకూ ఉన్నాయి. అంటేవైరస్ రానురాను దూరం అవుతున్నట్లు ప్రస్తుతపరిస్థితి స్పష్టంచేస్తోంది. యూరోప్ దేశాల్లో 24.95 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20,.63 లక్షలమందిచనిపోయారు. మరో 5652 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.34 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.68కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.35 లక్షలమంది చనిపోయారు. మరో 6005 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకుపైగా నమోదు కాగా మరో 24.09 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో 21.77 కోట్లకుపైగా బాధితులుంటే 15.47 లక్షలమంది చనిపోయారు. మరో 15,239 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లకుపైగా బాధితులు ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకపైగా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,107మంది పరిస్థితి విష మించింది. రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.30 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,781 మంది చని పోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,80,110 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థకు ఆదేశాలు నివేదిక లిచ్చినట్లు సమాచారం.

# భారత్‌లో ప్రపంచ సుందరి పోటీలు!



**న్యూఢిల్లీ,జూన్ 9:** ప్రపంచ సుందరి పోటీలకు భారత్‌మరోసారి ఆతిథ్యం ఇస్తోంది. ఈ ఏడాది నవంబరులో జరిగే తుదిపోటీలు భారత్‌లో జరుగుతాయి. దీనితో సుమారు మూడు దశాబ్దాల తర్వాత మిస్ వరల్డ్‌పోటీలకు భారత్ ఆతిథ్యం ఇస్తున్నట్లయింది. మొదటిసారి 1996లో ఈ అంతర్జాతీయ పోటీలు భారత్ వేదికగా జరిగాయి. 71వ ప్రపంచసుందరి 2023 ఫైనల్‌పోటీలు నవంబరులో జరగనున్నాయి. తుది తేదీలు మాత్రం ఇంకా ఖరారుకాలేదు. ఈపోటీల నిర్వాహకులే స్వయంగా ప్రకటించారు. మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సిఇఒ జులియా మోర్లే మాట్లాడుతూ మిస్‌వరల్డ్‌పోటీలు భారత్ వేదికగా జరుగుతాయనిప్రకటించడానికి ఎంతో సంతోషంగా ఉందని, 130 దేశాల జాతీయ ఛాంపియన్లు అద్భుతమైన భారత దేశంలో నెలరోజులపాటు విడిదిచేస్తారని పలుప్రతిభా ప్రదర్శనలు, క్రీడాసవాళ్లు, సేవా కార్యక్రమాలతో ఈపోటీలు కొనసాగుతాయని ,మార్పునకు రాయబారులుగా నిలిచే పోటీదారుల ప్రత్యేకతలను ప్రదర్శించడమే వీటి ఉద్దేశ్యమని ఆమె వివరించారు. ప్రచారంకోసం భారత్‌కు వచ్చిన ప్రపంచ సుందరి విజేత కరోలినా బియెలావ్‌స్కా(పోలెండ్) మాట్లాడుతూ గొప్ప ఆతిథ్యానికి విలువలకు ప్రతిరూపమైన ఈ అందమైన దేశంలో నాకిరీటాన్ని తదుపరి విజేతకు అలంకరించేందుకు ఎంతో ఆసక్తితో ఉన్నానని, నేను ఇక్కడకు రావడం ఇది రెండోసారి అని నా సొంత ఇంటికి వచ్చిన భావన కలుగుతున్నదని చెప్పింది. మీరు విలువలకోసం నిలబడతారని, భిన్నిత్వంలో ఏకత్వం, కుటుంబసంబంధాలు, గౌరవం ప్రేమ దయ వంటి మీ ప్రధాన విలువలను మేం ప్రపంచానికి చూపించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ చూసేందుకు ఎన్నో ఉన్నాయని, నెలమొత్తంప్రపంచాన్ని ఇక్కడికి తీసుకురావడం భారత్ అందించే ప్రతి అంశాన్ని చూపించాలనేది మా ఆలోచని అని ఆమె వెల్లడించింది. ఈపోటీల్లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న మిస్ ఇండియా వరల్డ్ సినీశెట్టికూడా మాట్లాడింది. భారత్ అంటే ఏమిటో మన వైవిధ వాతావరణ ఏమిటోచూపించేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నా సోదరీమణులందరినీ భారత్‌కు స్వాగతించి వారిని కలిసేందుకు ఎంతో ఆతృతగా చూస్తున్నట్లు చెప్పింది. ఇప్పటివరకూ భారత్‌నుంచి ప్రపంచ సుందరిగా ఆరుగురు ఎంపికయ్యారు. మొదటిసారి రీటాపరియా 1966లో ఎంపిక కాగా 1994లో ఐశ్వర్యారాయ్, 1997లో డయానా హెడెన్, న1999లో యుక్తాముః, 2000వ సంవత్సరంలోప్రియాంక చోప్రా, 2017లో మానుషి చిల్లర్‌లు ప్రపంచ సుందరి కిరీటం దక్కించుకున్నారు.

# ఏక్‌నాథ్ షిండేను ట్రాప్ చేయాలన్నది మీరేగా!

## అమృతా ఫడ్నవీస్‌కు బుకీ మెసేజ్

**ముంబయి, జూన్ 9:** మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సతీమణి అమృతను డబ్బుకోసం బ్లాక్‌మెయిల్ చేసిన కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడైన క్రికెట్ బుకీ అనిల్ జైసింఘానీని అమృతా ఫడ్నవీస్ సాయంతోనే పట్టుకున్నట్లు పోలీసులు తమ చార్జిషీట్‌లో వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే అంతకుముందు అనిల్ ఆమెను బ్లాక్‌మెయిల్ చేస్తూ పంపించిన



మెసేజ్‌లను కూడా పోలీసులు చార్జిషీట్‌లో ప్రస్తావించారు.' ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ కూటమిని కూల్చింది మీరేనంటూ ఆ బుకీ అమృతకు మెసేజ్ చేసి బెదిరించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అమృతా ఫడ్నవీస్‌ను బెదిరించి బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు డిమాండ్ చేసిన కేసులో అనిల్ జైసింఘానీ, ఆయన కుమార్తె అనిక్షపై పోలీసులు ఈ యేడాది మార్చిలో అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి ముంబయి పోలీసులు ఇటీవల 793 పేజీల చార్జిషీట్‌ను దాఖలు చేశారు. ఇందులో ఫిబ్రవరి 20న అనిల్‌పై కేసు నమోదు చేయడానికి ఒకరోజు ముందు అతడు అమృతకు పంపిన మెసేజ్‌లను కూడా జత చేశారు.మహావికాస్ అఘాడీ కూటమి ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఏక్‌నాథ్ షిండే, అనిల్‌పరాబ్‌ను ట్రాప్ చేయాలని గత శివరాత్రి రోజున మీరు మీ వాళ్లకు చెప్పారు. అందుకు సంబంధించిన అన్ని రికార్డులు, ఆధారాలు నా వద్ద ఉన్నాయి. నేను పంపిన వీడియోలన్నీ నిజమైనవే. అవన్నీ తప్పుడు వీడియోలైతే అని మీరు అనొచ్చు. కానీ మీరో విషయాన్ని గుర్తుంచుకోవాలి. కెమెరాలు ఎప్పుడూ అబద్ధాలు చెప్పవు. నేను నార్కో పరీక్షలకైనా సిద్ధమే. మరి మీరు? అని అనిల్ జైసింఘానీ అమృతకు సందేశం పంపినట్లు పోలీసులు ఆ చార్జిషీట్‌లో పేర్కొన్నారు. దీనికి అమృత బదులిస్తూ ఏంటి డబ్బు? మీకు తెలియని వ్యక్తితో ఎందుకు ఇవన్నీ చేస్తున్నారు? అని బుకీని అడినట్లు తెలిపారు. కాగా ఈ కేసులో ప్రధాన నిందితుడైన అనిల్ జైసింఘానీని పట్టుకునేందుకు అమృతా ఫడ్నవీస్ సాయం తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనిల్‌పై కేసు నమోదు చేసిన తర్వాత అమృత అతడితో నిరంతరం టచ్‌లో ఉన్నారని, దీంతో అతడి లొకేషన్ పట్టుకోగలిగామని పోలీసులు చార్జిషీట్‌లో పేర్కొన్నారు. తమ సూచనల మేరకే అమృత అతడికి మెసేజ్‌లు పంపినట్లు తెలిపారు. తానొక డిజైనరంటూ అమృతా ఫడ్నవీస్‌లో పరిచయం చేసుకున్న అనిక్ష తరచూ ఆమె ఇంటికి వెళ్లేది. అలా ఓ సారి తన తండ్రి గురించి అమృతకు చెప్పింది. బుకీస్ గురించి తన తండ్రి పోలీసులకు సమాచారం ఇస్తాడని, దాంతో ఎలా డబ్బు సంపాదించవచ్చో చెప్పింది. దీంతో అమృత ఆమెను దూరం పెట్టింది. ఆ తర్వాత నుంచి అనిక్ష అమృతను బెదిరించడం మొదలుపెట్టింది. తన తండ్రిని కేసుల నుంచి బయటపడేందుకు సాయం చేయాలని, లేదంటే పరువు తీస్తానని బెదిరించింది. అమృతకు డబ్బు ఉన్న బ్యాగును ఇస్తున్నట్లు నకిలీ ఆడియో, వీడియో సృష్టించి గుర్తుతెలియని ఫోన్ నంబర్ల ద్వారా బ్లాక్‌మెయిల్ చేసింది. దీంతో అమృత పోలీసులను ఆశ్రయించారు.

# కఖోవ్కా డ్యాంను సందర్శించిన జెలెన్‌స్కీ

**కీవ్, జూన్9:** ఉక్రెయిన్‌లో జరిగిన నోవా కఖోవ్కా డ్యాం ప్రమాదం వల్ల ఇప్పటి వరకు అయిదుగురు మరణించారని రష్యా నియమించిన నోవా కఖోవ్కా మేయర్ లెంటీవ్ తెలిపారు. గల్లంతయిన మరో ఇద్దరి ఆచూకీని కనుగొన్నట్లు వెల్లడించారు. మరోవైపు ఉక్రెయిన్ అధీనంలో ఉన్న డ్యాం పశ్చిమ భాగాన్ని ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సందర్శించారు. అక్కడి ప్రజలకు అందుతున్న సహాయాన్ని పరిశీలించానని, ఈ ప్రమాదం వల్ల పర్యావరణానికి జరిగిన నష్టాన్ని అంచనావేశానని ఆయన పేర్కొన్నారు. బాధితులకు నష్టపరిహారం అందించే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. డ్యాం చుట్టు పక్కల ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచి ఉందని 600 చదరపు కిలోమీటర్ల ప్రాంతం పూర్తిగా మునిగిపోయిందని స్థానిక అధికారి ఒకరు తెలిపారు. ఈ విపత్తు వల్ల సుమారు 60 వేల మంది తమ నివాసాల నుంచి తరలిపోయారన్నారు. ఈ ఘటనపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ స్పందించారు. ఇది ఘోరమైన దాడి అని ట్వీట్ చేశారు. తక్షణమే ఉక్రెయిన్ ప్రజలకు 5 లక్షల నీటిశుద్ధి మాత్రలు, యంత్రాలు, కిట్లను పంపిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు ఉక్రెయిన్ సైన్యమే కఖోవ్కా డ్యాంపై దాడికి పాల్పడిందని రష్యా మిత్రదేశం బెలారస్ ఆరోపించింది. ఆనకట్ట తెగిపోయినందున నీట మునిగిన నగరంపై రష్యా బలగాలు దాడులకు తెగబడ్డాయని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. దీంతో సహాయ కార్యక్రమాలను కొన్ని గంటలపాటు నిలిపివేయాల్సి వచ్చిందని అధ్యక్షుడు జెలెన్‌స్కీ వచ్చి వెళ్లాక ఈ దాడులు జరిగాయని వివరించారు. దాడుల కారణంగా ఎనిమిది మంది గాయపడినట్లు తెలిపారు. పోలండ్ తీసుకొచ్చిన వివాదాస్పద చట్టానికి సంబంధించి ఐరోపా సమాఖ్య చట్టపరమైన చర్యలను ప్రారంభించింది. రష్యా ప్రభావాన్ని ఎదుర్కొనేందుకే ఈ చట్టం అంటూ పోలండ్‌లోని జాతీయవాద ప్రభుత్వం చెబుతుండగా విపక్షాలను పీడించేందుకు ఉద్దేశించిందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై స్పందించిన ఈయు కొత్త చట్టం ప్రజాస్వామ్య ప్రక్రియలో అనవసర జోక్యాలకు ఆస్కారం ఇస్తుంది. ప్రజాస్వామ్య సూత్రాలను, సమర్థమైన న్యాయ రక్షణ హక్కులను ఉల్లంఘిస్తుంది అని విమర్శించింది.



ఈ మేరకు పోలండ్‌కు ఆ తర్వాత ఇయు నిబంధనల ప్రకారం వ్యవహరించినట్లు తేలితే భారీ జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయి. క్రిమియా స్వాధీన ప్రక్రియపై తమపై ఉక్రెయిన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేయాలని అంతర్జాతీయ న్యాయస్థానానికి రష్యా సూచించింది. ఆ ఆరోపణలకు ఎలాంటి చట్టబద్ధత లేదని, కనీసం ఆరోపణలకు బలం చేకూర్చే ఆధారాలు వారి వద్ద లేవని నెదర్లాండ్స్‌లో రష్యా రాయబారి ఐసిజెకు వెల్లడించారు. మరోవైపు ఐసిజెలో విచారణ ప్రారంభం కాగానే రష్యా తన దుష్ప్రచారాన్ని ప్రారంభించిందని ఉక్రెయిన్ ప్రతినిధులు వాదించారు. ఈ కేసులో వాదనలు మరో వారంలో ముగియనుండగా తీర్పు వెలువడడానికి మరికొన్ని నెలలు పట్టనుంది.

# రాహుల్ గాంధీని టార్గెట్ చేసిన స్మృతి ఇరానీ

**న్యూఢిల్లీ, జూన్ 9:** ఇటీవల కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ యుఎస్ పర్యటనలో భాగంగా నిర్వహించిన మొహబ్బత్ కీ దుకాన్ కార్యక్రమంలో ప్రస్తుత ముస్లింల పరిస్థితి 80వ దశ కంలో దళి తులను పోలి ఉందని చేసిన వ్యాఖ్యలతో మొదలు, అదేపనిగా బిజెపి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ పర్యటనను కొనసాగిస్తున్నారు.



రాహుల్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ 'నీ ప్రేమంతా రాజకీయాలు చేయడం మీదే ఉంది తప్ప దేశం మీద కొంచెమైనా లేదు..ఇదేం ప్రేమ' అంటూ ఎద్దేవా చేశారు కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ. ఆమె మాట్లాడుతూ, ప్రేమతత్త్వం గురించి మాట్లాడేటప్పుడు అందులో సిక్కుల హత్యల గురించి మాట్లాడారా? ప్రేమ గురించి మాట్లాడేటప్పుడు మీ హయాంలో జరిగిన రాజస్థాన్ మహిళల కిడ్నాపుల గురించి మాట్లాడారా? హిందువుల జీవన విధానం అస్తవ్యస్తం చేయడం కూడా మీ ప్రేమలో భాగమేనా? దాని గురించి మాట్లాడరేం? భారత దేశం ఎదుగుదలను సహించలేని వారితో చేతులు కలపడం, మన ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా బయటవారి మద్దతు కోరడం ఇవన్నీ మీ ప్రేమలో భాగమేనా?

నీ దేశంపై కాకుండా కేవలం నీ రాజకీయ ప్రయోజనాల కోసం ఒలకబోసే ప్రేమ..ఇదేమీ ప్రేమ? అంటూ ప్రశ్నించారు. పది రోజుల యుఎస్ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను టార్గెట్ చేస్తూ అనేక ప్రశ్నలు లేవనెత్తారు.

# అక్రమ బొగ్గు గని కూలి ముగ్గురి మృతి

## శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులు

**రాంచీ, జూన్9:** ఝార్ఖండ్‌లోని ధన్‌బాద్‌లో అక్రమంగా నిర్వహిస్తున్న బొగ్గుగనిలో ప్రమాదం చోటుచేసుకుంది. బొగ్గు గనిలో అక్రమంగా తవ్వకాలు కొనసాగుతుండగా ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ఘటనలో కనీసం ముగ్గురు మృతిచెందగా అనేక మంది శిథిలాల కింద



చిక్కుకుని ఉంటారని అదికారులు వెల్లడించారు. భారత్ కోకింగ్‌కోల్ లిమిటెడ్‌లోని భౌరా కాలరీ ప్రాంతంలో చోటుచేసుకోగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై సింద్రీ డిఎస్పీ అభిషేక్ కుమా మాట్లాడుతూ సహాయక చర్యలు పూర్తయిన తర్వాతే ఎంతమంది మృతిచెందారు? గాయపడిన వారెందరు అనే వివరాలను చెప్పగలమన్నారు. గనిలోకి అక్రమంగా మైనింగ్ చేపడుతున్నప్పుడు స్థానిక గ్రామస్తులు అనేక మంది పనుల్లో ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ప్రమాదం అనంతరం స్థానికుల సహాయంతో ముగ్గురిని శిథిలాల నుంచి బయటకు తీసుకొచ్చామని, ఆ తర్వాత వారిని ఆసుపత్రికి తరలించగా వారు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించినట్లు తెలిపారు. భౌరా పోలీసులు ఆధ్వర్యంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# బాలేశ్వర్‌లో మృతదేహాలను పెట్టిన స్కూల్ కూల్చివేత

**బాలేశ్వర్, జూన్ 9:** ఒడిశాలో మూడు రైళ్లు ఢీకొని వందల మంది ప్రాణాలు కోల్పోయిన ఘోర ప్రమాదం బాలేశ్వర్ ప్రజలకు ఇంకా కళ్లముందే కదలాడుతోంది. ఆ ప్రమాదానికి సంబంధించిన వార్తలు వింటేనే వారు ఆందోళనకు గురవుతున్నారు. ఇక ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి మృతదేహాలను బహానగా ప్రభుత్వ పాఠశాలలో భద్రపర్చారు. దీంతో ఇప్పుడు ఆ స్కూల్‌కు వెళ్లేందుకు విద్యార్థులు భయపడుతున్నారు. ఈ క్రమంలోనే అధికారులు ఆ పాఠశాల భవనాన్ని తాజాగా కూల్చేశారు.



జూన్ 2న బాలేశ్వర్‌లోని బహానగా రైల్వే స్టేషన్ సమీపంలో మూడు రైళ్లు ఢీకొన్న ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదం గురించి తెలియగానే బహానగా వాసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రయాణికులను కాపాడేందుకు ప్రయ త్నించారు. ఈ ఘటనలో 288 మంది దుర్మరణం చెందగా, ఈ మృతదేహాలను తొలుత బహానగా హైస్కూల్‌కు తరలించారు. ఈ పాఠశాలను తాత్కాలిక శవాగారంగా మార్చారు. అనంతరం మృతదేహాలను ఇక్కడి నుంచి భువనేశ్వర్ ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత స్కూల్‌ను శుభ్రం చేశారు. అయితే అనేక మృతదేహాలను ఒకే చోట చూసిన స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో ఆ ప్రదేశానికి వచ్చేందుకు జంకుతున్నారు. ఈ స్కూల్‌ను జూన్ 16న తిరిగి తెరవనున్నారు. అయితే పాఠశాలకు వచ్చేందుకు విద్యార్థులు ధైర్యం చేయట్లేదని, వారి తల్లిదండ్రులు చిన్నారులను పంపించేందుకు నిరాకరిస్తున్నారని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ప్రమీలా స్వేన్ తెలిపారు. మరోవైపు 65 యేళ్ల క్రితం నిర్మించిన ఈ పాఠశాల భవనం కూడా దెబ్బతిందని ఆమె అన్నారు. దీంతో ఈ స్కూల్ భవనాన్ని కూల్చాలని పాఠశాల యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ నేపథ్యంలోనే బాలాసోర్ జిల్లా కలెక్టర్ దత్తాత్రేయ శిందే గురువారం స్కూల్‌కు వెళ్లి పరిశీలించారు. అనంతరం కూల్చివేతకు అనుమతులు మంజూరు చేశారు. దీంతో ఈ భవనాన్ని శుక్రవారం కూల్చివేశారు. ఈ ప్రదేశంలోనే మరో కొత్త భవనాన్ని నిర్మిస్తామని, అప్పుడు విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా వస్తారని స్కూల్ యాజమాన్యం తెలిపింది.



మంత్రి గంగుల కమలాకర్‌ను చెరువును సురక్షితంగా తీసుకువస్తున్న దృశ్యం

## ఊర చెరువు పండగలో అపశ్రుతి

### అదుపుతప్పిన మంత్రి గంగుల నాటుపడవ

### బావుపేట చెరువు నీళ్లలో పడిన మంత్రి

### అప్రమత్తమై రక్షించిన పోలీసులు

**కరీంనగర్, ప్రభాతవార్త :** ఊర చెరువు పండుగలో అపశృతి చోటుచేసుకుంది. రాష్ట్ర ఆవిర్బావం దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా దశాబ్ధి ఉత్సవాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం రాష్ట్రంలోని ప్రతి గ్రామంలోని ఊరి చెరువు వద్ద వేడుకలు నిర్వహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. పదేళ్ల పండుగ సందర్భంగా 20 రోజుల పాటు ఘనంగా వేడుకలు చేపట్టి గ్రామాల్లో నూతనోత్సాహం నింపాలని సీఎం నిర్ణయించారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా 20 రోజులు పాటు ఏమెం చేయాలో షెడ్యూల్ తయారు చేసి పార్టీ శ్రేణులకు అప్పగించారు. ఇందులో భాగంగా గురువారం ఊర చెరువు పండుగలు నిర్వహించాల్సి ఉండగా కరీంనగర్ నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రి గుంగుల కమలాకర్ బావుపేట గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ ఊర చెరువు పండుగకు హాజరై ఆ తరువాత స్థానిక కార్యకర్తల మాట మేరకు నాటు పడవలో బోటింగ్ చేసే ప్రయత్నం చేశారు. దీంతో నాటు పడవ నీటిలో ఓ వైపుకు వంగిపోవడంతో మంత్రి గంగుల కూడా నీటిలో పడిపోతున్న క్రమంలో అక్కడే ఉన్న పోలీసులు మంత్రి సురక్షితంగా కాపాడారు. కాగా ఈ చెరువులో నీరు అంతగా లేకున్నప్పటికి బురద నీటిలో కూరుకుపోగా నష్టం చవి చూడాల్సి వచ్చేదని, స్థానికులు అంటున్నారు. ఏది ఏమైనా మంత్రి గంగుల కమలాకర్ సేఫ్ కావడం మాత్రం పార్టీ వర్గీయుల్లో ఆనందాన్ని నింపింది.

## పాఠశాలలకు వేసవి సెలవులు పొడిగించాలి

### ప్రభుత్వానికి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** రాష్టంలో ఎండల తీవ్రత ఇంకా తగ్గలేదని కాబట్టి ప్రభుత్వ పాఠశాలలకు వేసవి సెలవులను మరో వారం పాటు పొడిగించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎండల తీవ్రత ఎక్కువ ఉండటం వల్ల పాఠశాలలకు వేసవి సెలవులు పొడిగించాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి చరణ్‌దాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎండల తీవ్రతకు పిల్లలు వడదెబ్బ బారినపడే ప్రమాదం ఉందన్నారు. తీవ్ర వడగాల్పులకు బయటకు వెళ్లే పరిస్థితి లేదని.. వెంటనే ప్రభుత్వం వేసవి సెలవుల పొడిగింపునకు సమాలోచనలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్టంలో ఈ నెల 12 నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే.



మీడియాతో మాట్లాడుతున్న ప్రొ॥ కోదండరాం

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### రుణ మాఫీ చేయాలి: టిజెఎస్ చీఫ్ ప్రొ॥ కోదండరాం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అకాల వర్షాలు, వడగండ్ల వానలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని..ప్రభుత్వం ఇప్పటీ వరకు రైతులకు ఎలాంటి నష్టపరిహారం అందివ్వలేదని తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ప్రొ॥ కోదండరాం అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో అయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం దశాబ్ధి ఉత్సవాలలో బిజీగా ఉందని మీ పండగలు పక్కనపెట్టి నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. రాష్టంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇంకా ధాన్యం అలాగే ఉందని ప్రభుత్వం పూర్తిస్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దశబ్ధి ఉత్సవాల సంతోషంలో పడి రైతులను విస్మరించొద్దన్నారు. ఇప్పటికే నైరుతి పవనాలు వస్తున్నాయని వాతావరణ శాఖ చెబుతుందని అవి తెలంగాణకు తాకి వర్షాలు పడితే రైతులు మరింత నష్టపోతారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో మిగిలిపోయిన వరి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి వెంటనే రైతులకు న్యాయం చేయాలన్నారు. లారీల కొరత ఇరత ఇబ్బందుల వలన ధాన్యం కొనుగోళ్లు వేగంగా జరగడం లేదన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. అప్పులు తెచ్చి వ్యవసాయం చేసిన రైతులకు ఈ యేడు అకాల వర్షాలు మూలంగా అప్పులే మిగిలాయన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేసి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాల మాదిరిగా సహకార సంఘాల ద్వారా రైతులకు రుణాలు అందించే విధంగా చూడాలన్నారు. సమావేశంలో తెలంగాణ జన సమితి జిల్లా కో-కన్వీనర్ అనిల్‌రెడ్డి, నీరుడు స్వామి, రమేష్, కీసర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆవిర్భవించింది బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికే

### ఎస్సీ సెల్ కార్యవర్గంచేత ప్రమాణ స్వీకారం చేయించిన సామ భూపాల్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 9:** తెలుగుదేశం పార్టీ పుట్టింది బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమేనని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామభూపాల్‌రెడ్డి అన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు పాలనలో ఈ వర్గాలకు ఎంతో మేలు జరిగిందని, ఇప్పుడు వీరంతా తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఎన్టీఆర్ భవన్‌లో టిటిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ప్రకటించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పోలంపల్లి అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సామ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారం చేపట్టాలన్నది తెలుగుదేశం మూల సిద్ధాంతమన్నారు. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారన్నారు. అదే పంథాలో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా పాలన కొనసాగించారని గుర్తు చేశారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడుతున్నారని అన్నారు. భూములు పంచుతామని చెప్పి ప్రకృతి వనాలు-స్మశాన వాటికల పేరుతో దళితులకు గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములను కెసిఆర్ ప్రభుత్వం గుంజుకున్నదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కిలి ఐలయ్య ఆరోపించారు. టిటిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బియ్యని సురేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే ఎస్సీ,ఎస్టీ,బీసీలకు రాజకీయ,ఆర్థిక స్వాతంత్ర్యం లభించిందన్నారు. టిటిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీలో పది మంది ఉపాధ్యక్షులు, ఆరుగురు ప్రధాన కార్యదర్శులు,ఇద్దరు అధికార ప్రతినిధులు, 10మంది కార్యనిర్వాహక కార్యదర్శులు, 10 మంది కార్యదర్శులను నియామకం చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై పెరిగిన విశ్వాసం

### దానిని నిలబెట్టుకునేలా చర్యలు తీసుకోవాలి

### వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు మంత్రి హరీశ్‌రావు ఆదేశం

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్టం ఏర్పడిన తరువాత రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగిందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చెప్పారు. ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ వైద్య, విధాన పరిషత్ పరిధిలోని ఆసుపత్రుల పనితీరుపై నెలవారీ సమీక్షను మంత్రి హరీశ్‌రావు నిర్వహించారు. ఈ సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, తెలంగాణ వైద్య, విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, అన్ని జిల్లాల డీఎంహెచ్‌వోలు పాల్గొన్నారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు పూర్తి ఉచితంగా అందించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ బడ్జెట్‌లో రూ. 12,364 కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. ఉన్న ఆసుపత్రుల మరమ్మతులు, పెద్ద సంఖ్యలో కొత్త హాస్పిటల్స్ నిర్మాణం, అవ సరమైన వైద్య సిబ్బంది నియామకం, అధునాతనమైన వైద్య పరికరాల కొనుగోలు మందుల కొరత లేకుండా చూడటం వంటి చర్యలకు వైద్య, ఆరోగ్య శాఖ ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

9 ఏళ్లల్లో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. వైద్య సేవలు అందించడంతోపాటు పేషంట్లతో ఆప్యాయంగా ఉండాలని సూచించారు. ముఖ్యమంగా శానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్ సిబ్బంది, పేషంట్ అటెండర్లతో గౌరవంగా ఉండాలని వారి మెప్పు పొందేలా సేవలందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కిడ్నీ బాధితులకు అండగా నిలిచేందుకు సీఎం కేసీఆర్ ప్రారంభించిన డయాలసిస్ సెంటర్లు వరంగా మారాయన్నారు. బాధితులకు బాసటగా నిలుస్తున్నాయన్నారు. తెలంగాణ ఏర్పాటు కంటే ముందు 3 డయాలసిస్ కేంద్రాలు ఉండగా.. ఇప్పటి 102 కేంద్రాలకు పెంచుకున్నామన్నారు. అన్ని డయాలసిస్ సెంటర్లలో సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. పేషంట్లకు మరింత నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు కొత్త డైట్ పాలసీ తెచ్చి అమలు చేస్తున్నామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో మందులకు బయటికి రాయకూడదన్నారు.

డిశ్చార్జ్ అయిన రోగులకు మందులు ఇచ్చి పంపించాలని మంత్రి హరీష్ అధికారులను ఆదేశిం చారు. చరిత్రలో నిలిచిపోయేలా సీఎం కేసీఆర్ పండుగ వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర అవతర దశాబ్ధి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. 9 ఏండ్ల కాలంలో రాష్టం సాధించిన అద్భుతమైన ప్రగతిని శాఖల వారీగా ప్రజల ముందు ఆవిష్కరిస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగానే ఈ నెల 14న తెలంగాణ వైద్య, ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించుకోబోతున్నామని అందరూ భాగస్వాములై ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## సబ్బండ వర్ణాల సంక్షేమానికే సర్కారు పథకాలు

### వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 9, ప్రభాతవార్త:** సబ్బండ వర్ణాల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ రకాల పథకాలను ప్రవేశ పెట్టి అమలు పరుస్తు వారి ఆర్ధికాభివృద్దికి కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఐడీవోసి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంక్షేమ దినోత్సవం వేడుకలకు జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్టం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని మంత్రి అన్నారు. వృద్దాప్య పెన్షన్‌లు 16,867 మందికి గాను రూ.340.04 లక్షలు, వితంతు పెన్షన్లు 15,718 మందికి గాను రూ.316.87 లక్షలు , వికలాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు వంటి వివిధ రకాల పెన్షన్‌లకు సంబంధించి జిల్లాలో మొత్తం 41,422 మందికి గాను రూ.902.21 లక్షలు ప్రతి నెల ఖర్చు చేస్తున్నదని కొత్తగా 24,570 మందికి గాను రూ.581.56 కోట్ల పెన్షన్‌లు అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. స్త్రీ నిధి పథకం ద్వారా 110 స్వయం సహాయక సంఘాలకు రూ.1 కోటి 85 లక్షల చెక్కులను పంపిణీ చేసినట్లు, పీఎంఎఫ్‌ఎంఈ ద్వారా 19 మందికి రూ.76 లక్షల 15వేల చెక్కులు అందించినట్లు మంత్రి తెలిపారు. ఎస్‌సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలో 9.0 పాయింట్స్ పైన ఉత్తీర్ణత సాధించిన 7 మంది విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేసినట్లు తెలిపారు. అంతకుముందు రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. 6 యూనిట్లకు సంబంధించిన 120 గొర్రెలను, 6 పొట్టేళ్లను పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. దళితబంధు పథకం ద్వారా రవాణా, డైరీ యూనిట్లు పౌల్ట్రీ, ట్రాక్టర్లు , వాహనాలు, కార్ ట్రాలీ, రిటైల్ షాపులు, సర్వీస్ సెక్టార్ విభాగాలలో మొత్తం 199 యూనిట్లకు ఒక్కొక్కటి రూ.10 లక్షల చొప్పున 19 కోట్ల 90 లక్షలు గ్రౌండింగ్ చేసినట్లు తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా 6 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున రూ.6 లక్షలు రుణాలను అందించినట్లు తెలిపారు. ఏ కారణం చేత అయిన రైతు మరణించినట్లయితే ఆ కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరాలని, ఒక్కో విద్యార్థి మీద ఏటా ప్రభుత్వం రూ.1.20లక్షలు ఖర్చు పెడుతూ లక్షల మంది పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నదని ఆయన అన్నారు. 600 పడకల ఆసుపత్రి నిర్మించుకున్నట్లు ప్రతి రెండు మూడు గ్రామాలకు ఒక పల్లె దవాఖాన ఏర్పాటు చేయడం, డయాలసిస్ కోసం వనపర్తిలోనే ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలని ఆయన అన్నారు. కళ్యాణ లక్ష్మి , కేసీఆర్ కిట్, రైతుబంధు, రైతు భీమా, దళితబంధు, ఆసరా వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి , జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ , గొర్రెల కాపరి సంఘం అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు, లబ్ధిదారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



స్త్రీ నిధి ద్వారా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన చెక్కు పంపిణీ చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## హెల్త్ స్కీమ్ కోసం ఉద్యోగుల నుంచి ఒకేసారి రూ. 500 వసూలుపై సమీక్షించాలి

### మంత్రి హరీశ్‌రావు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ కోసం ఉద్యోగుల నుంచి ఒకే స్లాబ్‌లో రూ. 500 ప్రీమియం వసూలు చేయడంపై పునఃసమీక్ష చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు లేఖ రాశారు. ఉద్యోగులు 3 కేటగిరీల్లో ఉంటారని.. 4వ తరగతి ఉద్యోగులు, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, గెజిటెడ్ ఉద్యోగులుగా ఉంటారని గుర్తు చేశారు. వారిలో ఉద్యోగుల కేటగిరీల మేరకు బేసిక్ వేతనాలు ఉటాయని తెలిపారు. ఈ నేపథ్యంలో అందరి నుంచి ఒకేస్లాబ్ రేటులో రూ. 500 ప్రీమియం వసూలు చేయడం సమంజసం కాదని మంత్రికి రాసిన లేఖలో నర్సిరెడ్డి పేర్కొ న్నారు. ఈ ప్రీమియం కాస్త 4వ తరగతి ఉద్యోగులకు వారి బేసిక్ వేత నంలో 1.5 శాతం నుంచి 2 శాతం వరకు ఉంటుందన్నారు. అలాగే నాజ్ గెజిటెడ్ ఉద్యోగులకు వారి బేసిక్ వేతనంలో 0.75 నుంచి 1.25 వరకు ఉంటుందన్నారు. ఇక గెజిటెడ్ ఉద్యోగులకు 0.3 నుంచి 0.5 వరకు అవుతుందని తెలిపారు. కాబట్టి ఉద్యోగుల నుంచి ఈహెచ్‌ఎస్ కొరకు వసూలు చేసే ప్రీమియం మూడు స్లాబ్‌లలో ఉండటం మంచిదని.. చాలా మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియున పెన్షనర్లు తమకు తెలిపారన్నారు. ఉద్యోగుల నుంచి వసూలు చేసే ప్రీమియంను 3 స్లాబులుగా నిర్ణయించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో అన్నాచెల్లెలు మృతి

### మృత్యువులోనూ వీడని బంధం

**వరంగల్ క్రైం, జూన్ 9, ప్రభాతవార్త:** హైద్రాబాద్ ప్రధాన రహదారి ధర్మాసాగర్ మండలం రాంపూర్ గ్రామం ఔటర్ రింగ్ రోడ్‌పై ఢీల్లీ పబ్లిక్ స్కూల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన అన్నాచెల్లెలు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతులు హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం నాగారం గ్రామానికి చెందిన అన్నాచెల్లెలు పోరెడ్డి సుజిత్ రెడ్డి, పూజలు హైద్రాబాద్ నుండి బయలుదేరి వారి స్వగ్రామానికి తిరిగి వస్తున్న సందర్భంలో ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ముందు వెళ్తున్న లారీని వెనక నుండి ఢీకొనడంతో ఇద్దరి తలలకి శరీర బాగాలకు తీవ్రగాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఇరువురి మృత దేహాలను వరంగల్ ఎంజిఎం మార్చురీకి తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మాసాగర్ పోలీసులు తెలిపారు.

## బిజెపి పాలనలో దేశం అస్తవ్యస్తం

- 15న రెజ్లర్లకు మద్దతుగా 'చలో జంతర్ మంతర్'
- ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ గజ్జెల కాంతం

**హైదరాబాద్, జూన్ 9,** ప్రభాతవార్త: బిజెపి పాలనలో దేశం అస్తవ్యస్తంగా తయారైందని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెలకాంతం విమర్శించారు. రాజ్యాంగబద్ద సంస్థలన్నింటినీ మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం తమ సొంత సంస్థల్లా వాడుకుంటూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తుందని దుయ్యబట్టారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి ప్రభుత్వ వైఫల్యాలపై గజ్జెలకాంతం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దేశ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్తున్న రెజ్లర్ల పట్ల బిజెపి ప్రభుత్వ తీరు ఘోరమన్నారు. నిత్యం రాముడు పేరు వాడుకునే బిజెపి నేతలు రావణుడు లాంటి బ్రిజ్‌భూషణ్‌ను ఎందుకు శిక్షించడం లేదని నిలదీశారు. వీటిన్నింటి నేపథ్యంలో బిజెపి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటానికి ప్రజాసంఘాల జేఏసీ ముందుంటుందని ఇందులో భాగంగానే ఈనెల 15న రెజ్లర్లకు మద్దతుగా ఛలో జంతర్‌మంతర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

**సెప్టెంబర్‌లో కెసిఆర్‌కు అభినందన సభ**

రాష్టంలోని అన్ని కులాల వారికి చేయూతనందిస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సెప్టెంబర్ 9న కరీంనగర్‌లో లక్షమందితో అభినందన సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశానికి ఆదర్శంగా నిలిచే కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, దళితబంధు లాంటి అద్భుతమైన పథకాలు తీసుకువచ్చి అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి దోహదం చేస్తున్నందునే భారీ స్థాయిలో సభను నిర్వహిస్తున్నట్లు కాంతం పేర్కొన్నారు. ఓయూ జేఏసీ నేత సంజీవ్‌నాయక్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేరుసంఘం అధ్యక్షులు మాధవ్,కోలా జనార్ధన్, గుంటి మంజుల , ముఖేష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ గజ్జెల కాంతం తదితరులు

## కొత్త మెడికల్ కళాశాలలకు అనుమతి ఇవ్వడం హర్షణీయం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రానికి 12 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కేంద్రం అనుమతి ఇవ్వడం హర్షణీయం అని, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం సంతోషంగా ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడికి, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుక్ మాండవీయకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిరద్శనం అన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం విషయంలో కేంద్ర ప్రత్యేక నిధులు ఇస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోయినా తెలంగాణ ప్రజల పట్ల మోడికి ఉన్న అభిమానంతో తెలంగాణ అభివృద్ధికిపై ప్రత్యేక శ్రద్ద కనబరుస్తున్నారన్నారు.

మెడికల్ కళాశాలల విషయంలో కేంద్ర సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం అబద్ధం అన్నారు. కేంద్రం నిధులతో తెలంగాణలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసేందుకు సిద్దంగా ఉన్నామని, ఈమేరకు దరఖాస్తు చేసుకోవాలని కోరుతూ నాటి ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్ స్వయంగా రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిని స్పందించలేదన్నారు. ఈ విషయంలో సైంధవుడిలా అడ్డుకున్న కెసిఆర్ తిరిగి కేంద్రం సహకరించడం లేదనడం సిగ్గు చేటు అన్నారు.

## తెలంగాణ సాహిత్య దినోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### కవులు, కళాకారులకు సమున్నత స్థానం కల్పిస్తున్న ప్రభుత్వం

**వనపర్తి ప్రతినిధి, జూన్ 9, ప్రభాతవార్త:** జూన్ 11న తెలంగాణ సాహిత్య దినోత్సవాలు వనపర్తి జిల్లాలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం సమీకృత కార్యాలయాల సముదాయం స్టేట్ ఛాంబర్‌లో సాహిత్య దినోత్సవం వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పడిన తరువాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించడం జరిగిందన్నారు. కవులు కళాకారులకు సమున్నత సహకారం అందిస్తు వారి సేవలను గుర్తించడం జరిగిందన్నారు. అందువల్ల సాహిత్య దినోత్సవ వేడుకలు ఇంతకు ముందు అనుకున్నట్లు నూతన ఆడిటోరియంలో కాకుండా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయాన్నే 9:30 గంటలకు బతుకమ్మలు, కోలాటం, డప్పు వాయిద్యాలు వివిధ సాంస్క ృతిక కార్యక్రమాలతో ప్రారంభం అయి 10 గంటలకు కవి సమ్మేళనం ఉంటుందన్నారు. మధ్య మధ్యలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలన్నారు. అన్ని ఏరానపట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ... సాహిత్య దినోత్సవం నిర్వహణకు ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించడం జరిగిందని తెలిపారు. కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి సాహిత్య దినోత్సవం ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సాహిత్య అభిమానులు, కవులు, కళాకారులుసాహిత్య దినోత్సవం రోజున సమీకృత కార్యాలయాల సముదాయానికి విచ్చేసి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, డా.కె.వీరయ్య, బైరోజు చంద్రశేఖర్, నాగవరం బలరాం, అమరనాథ్, వాకిటి శ్రీధర్, పోతుల రాము, డిఇఒ గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మచ్చ ప్రభాకర్‌రావు, కమర్తపు మురళి తదితరులు

## 'చేనేత బంధు' ప్రకటించి ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వాలి

### తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** చేనేత వృత్తిలో బతుకుబండిని భారంగా లాగిస్తున్న వారికి -చేనేత వృత్తిని కోల్పోవడం వల్ల ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలను ఎన్నుకుని జీవన పోరాటం చేస్తున్న చేనేత కుటుంబాలకు చేనేత బంధు ప్రకటించి వారికి రూ.10లక్షల ఆర్థిక సాయం అందజేయాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్‌రావు సిఎం కెసిఆర్‌ను విజప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత వృత్తుల్లో పనిచేస్తున్న కార్మికులకు గుర్తించి లక్షలాది రూపాయలు ఇస్తున్నట్లు ప్రకటించం హర్షణీయమన్నారు. సుమారు 30 లక్షల పద్మశాలీల జనాభాలో చేనేత కార్మికులు కేవలం ఐదుశాతం మందికి మాత్రమే వివిధ పథకాలు అందుతున్నాయని 95శాతం మందికి ఎలాంటి సాయం అందడం లేదన్నారు. ఇప్పటికైనా అర్హులైన వారిని గుర్తించి పథకాలు అందించాలని కోరారు.

ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 260 చేనేత సహకార సంఘాలు ఉన్నాయని, వీరిని గుర్తించి సాయం అందించాలన్నారు. సహకార సంఘాలకు ప్రొడక్షన్ ప్రోగ్రాం నిర్ణయించడం ద్వారా వారికి భరోసా చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంఘం మీడియా అధ్యక్షులు బొమ్మ అమరేందర్, భారత చేనేత విభాగం అధ్యక్షులు దుస్స యాదగిరి, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీ విద్యార్థుల మార్కుల విధానంలో మార్పులు

### ఇకపై పరీక్షల్లో వచ్చిన మార్కులతోనే పాస్ కాదు

### వాటితోపాటు అసెస్‌మెంట్ ఆధారంగా తుది ఫలితాలు

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్టంలోని యూనివర్సిటీ విద్యార్థులకు ఇకపై పరీక్షల్లో వచ్చిన మార్కులతోనే ఫైనల్ రిజల్ట్‌ను ఇవ్వరు. విద్యార్థులకు సంబంధించి అసెస్‌మెంట్ చేసిన తరువాత వారికి ఇచ్చే మార్కులను కలుపుకొని ఫైనల్ రిజల్ట్స్‌ను ప్రకటిస్తారు. ఈ విధానాన్ని ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం జరిగిన వీసీల సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రాష్టంలోని సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న విశ్వవిద్యాలయాల ఉపకులపతులతోపాటు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ) ప్రతినిధులతో ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

సమావేశంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, విద్య శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిత్తల్‌తోపాటు వీసీలు ప్రొఫెసర్ డి రవీందర్, సీహెచ్ గోపాల్‌రెడ్డి, రమేష్ కుమార్, మల్లేషం, రవీందర్ గుప్తా, విజ్జులత, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఐఎస్‌బీ వారు ఉన్నత విద్య యొక్క అసెస్‌మెంట్ ఎవాల్యుయేషన్ సిస్టమ్‌పై అధ్యయనం చేసి ఇచ్చిన నివేదికను సమావేశంలో చర్చించి వీసీలు చెప్పిన సూచనలు, సలహాలతో కలిపి ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరం నుంచే అమలు చేయాలని నిర్ణయించారు. రాష్టంలో సెక్టర్ స్కిల్ కోర్సులను ఎక్కువ మంది విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని నిర్ణయించారు. అందుగకుగాను ఎక్కువ డిగ్రీ కాలేజీల్లో ఈ కోర్సును ఈ ఏడాది నుంచే అమలు చేయనున్నట్టు తెలి పారు. ఈ విద్యా సంవత్సరం నుంచి బీఎస్సీ(హానర్స్) కంప్యూటర్‌సైన్స్ కోర్సును కూడా ప్రారంభించడానికి కావల్సిన విధి విధానాలను రూపొందించడం జరిగిందని తెలిపారు.

డిగ్రీ చదివే ప్రతి విద్యార్థికి వ్యాల్యూ అడిషన్‌లో భాగంగా 4 క్రెడిట్ల సైబర్ సెక్యూరిటీ కోర్సును ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ రాష్టంలో జరుపుకుంటున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా ఉన్నత విద్య తరపున కూడా ఈనెల 20న నిర్వహించే చదువుల సండుగను అత్యంత వైభవంగా జరపాలని సూచించారు.

# పోలీస్ శాఖలో పదోన్నతులు

### 18 మంది అడిషనల్ ఎస్పీలు.. ఎస్పీలుగా, 35 మంది డిఎస్పీలు అడిషనల్ ఎస్పీలుగా ప్రమోషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 9:** పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ చోట్ల అదనపు ఎస్పీలుగా,డిఎస్పీలుగా విధులు నిర్వర్తిస్తున్న 53 మంది పోలీసు అధికారులకు పదోన్నతులు కల్పించింది. అదనపు ఎస్పీలుగా విధులు నిర్వహిస్తున్న 18 మందికి ఎస్పీలుగా పదోన్నతి కల్పించింది. ఎస్పీలుగా పదోన్నతి పొందిన వారిలో జి.చంద్రమోహన్, కర్రోళ్ల ప్రసాద్, కిషన్ సింగ్, ఆట్ల రమణారెడ్డి, కర్రి పుష్ప, చంపలమడుగు నర్మద, తిరునగిరి ఉష, వరికుప్పల శ్రీనివాసులు, చేపూరి శృత, గంజి కవిత, రషీద్, సునితా మోహన్, ప్రసన్నరాణి, శిరీష, జడల అశోక్, అన్యోన్య, సుంకరి శ్రీనివాస్, మాలినేని శ్రీనివాస్ ఉన్నారు. 35 మంది డిఎస్పీలకు అడిషనల్ ఎస్పీలుగా పదోన్నతి కల్పించింది. అడిషనల్ ఎస్పీలుగా పదోన్నతి పొందిన వారిలో కోట్ల నర్సింహారెడ్డి, రాయల ప్రభాకర్‌రావు, వినోద్‌కుమార్, సూర్యనారాయణ, రహమాన్, నరసింహారావు, శ్రీనివాసరావు,రవికుమార్,లక్ష్మీనారాయణ, వెంకట్‌రావు, రవిచందన్‌రెడ్డి, షాకీర్ హుస్సేన్, శ్యాంబాబు,బాలాస్వామి, వెంకటరమణ, రామదాసు, ప్రసాదరావు, సంజీవరావు, నల్లమల్ల రవి, సురేందర్‌రావు,వేణుగోపాల్‌రెడ్డి, అందె శ్రీనివాస రావు, పృథ్వీధర్‌రావు, నరేశ్‌కుమార్,వీరన్న,శ్రీనివాసులు, మోహన్‌రాజా, మధుసూదన్‌రావు, జయరామ శర్మ, శ్రీనివాస్‌రెడ్డి, జహంగీర్,గూడెం శ్రీనివాస్, సి.రాజు, బి.కోటేశ్వరరావు,బి.వి సత్యనారాయణ తదితరులు ఉన్నారు. ఈమేరకు శుక్రవారం సాయంత్రం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరంతా 15 రోజుల్లోగా నూతన విధుల్లో చేరాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

### డెబిట్‌కార్డ్ చీటింగ్ కేసు..

# పరారీలో వున్న నిందితుడి అరెస్టు

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** డెబిట్ కార్డు చీటింగ్ కేసులో కోర్టుకు హాజరు కాకుండా పదేళ్లుగా తప్పించుకు తిరుగుతున్న ఓ నేరగాడిని సిఐడి పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ మహేష్ భగవత్ శుక్రవారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని లాలాగూడకు చెందిన విజయశ్రీ అనే మహిళ కు చెందిన ఆంధ్రా బ్యాంకు డెబిట్ కార్డు 2011లో బస్‌స్టాప్‌లో పడిపోతే దానిని చేజిక్కించుకున్న ఆకేళ్ల ఫణికుమార్ (ప్రస్తుతం అతని వయస్సు 42 సంవత్సరాలు) త ప్పుడు పద్ధతులతో దీనిని వాడి లక్షా 50 వేల రూపాయలను కాజేశాడు. దీనిపై బాధితురాలు అప్పట్లో ఓయు పోలీసులకు ఫిర్యాదు చేయగా, స్థానిక పోలీసులు కేసు న మోదు చేసి, విచారణ చేబట్టి ఫణికుమార్‌ను 2013 మార్చి ఎనిమిదవ తేదీన అరెస్టు చేశారు. కాకినాడకు చెందిన ఫణికుమార్ ఈ కేసులో బెయిలుపై విడుదలయ్యాక కోర్టు విచారణలకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. అనంతరం ఈ కేసు సిఐడికి బదలాయించారు. కాగా కోర్టు విచారణకు హాజరుకాని ఫణికుమార్‌పై పలు వారంట్లు జారీ అయ్యాయి. ఫణికుమార్ కోసం సిఐడి అధికారులు వాకబు చేసి కాకినాడలో వుండగా అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

# తండ్రివి పిట్టలదొర ముచ్చట్లు, కొడుకువి కల్లబొల్లి, డొల్ల మాటలు

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** తండ్రివి పిట్టల దొర ముచ్చట్లు, కొడుకువి కల్లబొల్లి మాటలని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. శుక్రవారం ఈ మేరకు ట్వీట్ చేశారు. తొమ్మిది సంవత్సరాలుగా ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగుల ఉసురు తీసుకుంటున్న మిమ్మల్ని తన్ని తరిమేసే రోజులు దగ్గరపడ్డాయన్నారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం వస్తదని పెద్ద దొర రెచ్చగొట్టి నిరుద్యోగుల ప్రాణం తీసారన్నారు. చదువుకున్నోళ్లందరికి సర్కారు కొలువులు ఇవ్వలేమని చిన్నదొర చేతులెత్తేసి, నిరుద్యోగులకు శఠగోపం పెట్టారన్నారు. కెసిఆర్ కుటుంబానికి పదవులు పోతే ఆగమేఘాల మీద మళ్లీ పదువులు తెచ్చుకోవచ్చు. అన్నారు. స్వరాష్ట్రం కోసం కొట్లాడిన నిరుద్యోగులు మాత్రం తొమ్మిదేండ్లుగా కొలువులు లేక ఆకలితో అలమంటించవచ్చా అన్నారు. కొలువులు ఇవ్వడం చేతకానప్పుడు ఇంటికో ఉద్యోగం అని యువత ప్రాణం తీసని మీకు ఏ శిక్ష వేయాలి చిన్న దొర అంటూ ప్రశ్నించారు. ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేసి, అధికారం అనుభవిస్తున్నారన్నారు.

### బహిష్కరణ వేటును ఎదుర్కొంటున్న విద్యార్థులకు

# భరోసానిచ్చిన కెనడా ప్రధాని

**కెనడా, జూన్ 9:** కెనడాలో బహిష్కరణ వేటుకు గురైన 700 మంది భారత విద్యార్థులు భరోసానిచ్చారు కెనడా ప్రధాని బస్టిన్ ట్రూడో. బహిష్కృత



విద్యార్థులకు సంబంధించిన పూర్తి సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నాను. ఇందులో వారి తప్పేమీ లేదు. వారిని మోసం చేసిన వారిని పట్టించేందుకు తగిన సాక్ష్యాధారాలను వారు సిద్ధం చేసుకోవాలని చెప్పడంతో భారత విద్యార్థులకు కొంత ఉపశమనం లభించినట్లయింది. కెనడాలో విద్యనభ్యసించి అక్కడే ఉద్యోగాల్లో చేరిన కొంత మంది విద్యార్థులు ఇటీవల శాశ్వత నివాసం కోసం దరఖాస్తు చేసుకోగా, ఈ ఫేక్ ఆఫర్ లెటర్ల ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఫేక్ కన్సల్టెన్సీల చేతిలో మోసపోయిన సుమారుగా 700 మంది విద్యార్థులు తమ చేతిలో బహిష్కృత లెటర్లను పట్టుకుని కెనడా వీధుల్లోకి వచ్చారు. భారత విదేశాంగ శాఖ చొరవతో ఈ ప్రస్తావనకు కెనడా పార్లమెంటరీ కమిటీలో ప్రవేశపెట్టగా వారంతా భారత విద్యార్థులకు ఏకగ్రీవంగా మద్దతు పలికారు. వెంటనే విద్యార్థులపై బహిష్కరణను తొలగించేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా కెనడా బోర్డర్ సెక్యూరిటీ ఏజెన్సీకి ఆదేశాలు కూడా జారీచేసింది. ఈ సందర్భంగా ఫేక్ ఆఫర్ లెటర్లను ఇచ్చి విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కన్సల్టెన్సీలపై చర్యకు తీసుకోవాలన్న బిల్లును కూడా సభ ఆమోదించింది. అంతకుముందు భారత సంతతికి చెందిన ఎంపీ జగ్మీత్ సింగ్ ఎవరో స్వార్థపరులు చేసినదానికి విద్యార్థులను శిక్షించడం సరికాదు. దీనిపై స్పందించమని కోరగా కెనడా ప్రధాని స్వయంగా మాట్లాడుతూ, విద్యార్థుల బహిష్కరణ వేటు అంశం గురించి క్షుణ్ణంగా అధ్యయం చేస్తూనే ఉన్నారు. విదేశాల నుంచి వచ్చే విద్యార్థులు మా దేశ ప్రగతికి ఎంతగానో దోహదపడుతున్నారు. బాధితులకు అండగా ఉంటామని అన్నారు.

### విభజన చట్టం ప్రకారం ఇవ్వాల్సినవేవీ

# కేంద్ర సర్కారు ఇవ్వడం లేదు

### ట్రైబల్ వర్సిటీ.. రూ.1300 కోట్లు ఇవ్వడం లేదు
### కెసిఆర్ వంటి నేత వల్లే అమలవుతున్న సంక్షేమ పథకాలు : మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర విభజన చట్టం ప్రకారం కేంద్రం ఇవ్వాల్సినవి ఏమి ఇవ్వడం లేదని.. ట్రైబల్ యూనివర్సిటీ ఇవ్వలేదు, రాష్ట్రానికి రావాల్సిన రూ.1300 కోట్లు ఇవ్వడం లేదని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బాలురుల హై స్కూల్ మైదానంలో దశాబ్ధి ఉత్స వాలలో భాగంగా శుక్రవారం నిర్వ హించిన సంక్షేమ దినోత్సవ కార్య క్రమంలో పాల్గొని బీసీ కుల వృత్తుల వారికి వివిధ సంక్షేమ పథకాలను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిఎం కెసిఅర్ పాలన పర్యాయం రాష్ట్రంలో స్వర్ణ యుగంలా మారింద న్నారు. దేశంలో 16 రాష్ట్రాలలో బీడీ కార్మికులు ఉన్నారు కానీ ఏ ఒక్క రాష్ట్రం లో తెలంగాణ లాగా బీడీ కార్మికులకు పింఛన్ ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు 200 రూపాయాలతో 29 లక్షల మందికి మాత్రమే పెన్షన్ ఇవ్వగా నేడు 2016 రూపాయాలతో 44 లక్షల మందికి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పక్క రాష్ట్రాలైన మహారాష్ట్రలో రూ.600, కర్ణాకటలో రూ.500 మించి పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. సిఎం కెసిఅర్ రాష్ట్రంలో సంపద పెంచి పేదలకు పంచుతున్నారని తెలిపారు. కళ్యాణ లక్ష్మీ, షాదిమూబారక్ ద్వారా రాష్ట్రంలో 11 వేల 130 కోట్ల ఖర్చు చేసి 12 లక్షల 71 వేల అడపిల్లల పెళ్లికి అర్థిక సహాయం అందించమన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

కెసిఅర్ లాంటి ప్రజా సంక్షేమం కోసం అలోచించే నాయకుని వలననే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 14 నుంచి బిడ్డ కడుపున పడగానే గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ అందించడం జరుగుతుందన్నారు. పిల్లల చదువుల కోసం రాష్ట్రంలో 1002, సిద్దిపేట జిల్లాలో 12 గురకులాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని రకాల చదువులను సిద్దిపేటలో ఏర్పాటు చేసుకున్నామన్నారు. సమైక్య పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 3 దయాలసిస్ సెంటర్లు ఉండగా నేడు స్వరాష్ట్రంలో 102 కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. 3 మెడికల్ కాలేజీల నుంచి 21 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం బీబీనగర్‌లో ఎయిమ్స్ నిర్మించిన అందులో సౌకర్యాలు లేవు ల్యాబ్‌లు లేవు మందులు లేవు లెలివరీలు లేవన్నారు. సిద్దిపేట ప్రజల ప్రతిష్టను పెంచే ఎన్నో కార్యక్రమాలను చేసిన..వాటిని నిలబెట్టుకునేందుకు అందరం చేయి చేయి కలుపుదామన్నారు.

**అర్థిక సహాయం అందజేత**

60 మంది బీసీలకు ఒక లక్ష చొప్పున మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా అర్థిక సహాం అందించారు. రూ.30 వేలు,రూ.50 వేల చొప్పున 27 మంది వీధి వ్యాపారులకు అర్థిక సహాయం అందించారు. రూ.20 లక్షల విలువైన అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు అందజేశారు. లేబర్ డిపార్టుమెంట్ ద్వారా 8 మందికి మ్యారేజ్, యాక్సిడెంట్ బెనిఫిట్స్ సెట్విన్ ద్వారా 40 మ ందికి కుట్టు మిషన్లు, కులాంతర వివాహం చేసుకున్న జంటలకు కళ్యాణ లక్ష్మీతో పాటు రూ.2.50 లక్షలు సహాయం అందజేశారు.

# ఆ నలుగురికి గ్రూప్-1 హాల్‌టికెట్లు ఇవ్వండి: హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 9:** టిఎస్‌పిఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో నిందితులుగా ఉన్న నలుగురికి గ్రూప్ 1 ప్రిలిమ్స్ రాసే అనుమతి లభించింది. ఈ మేరకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. షమీమ్, సురేశ్,రమేశ్, సాయి సుష్మిత అనే అభ్యర్థులు తమపై టిఎస్‌పిఎస్సీ విధించిన డీబార్‌ను ఎత్తివేయాలని కోరుతూ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్తానం... జూన్ 11న జరిగే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు అనుమతి ఇచ్చింది.
ఈ నలుగురికి హాల్ టిక్కెట్లు ఇవ్వాలని టిఎస్‌పిఎస్సీని ఆదేశించింది. కాగా... పేపర్ లీకేజీ వ్యవహారంలో నిందితులుగా తేలిన 50 మంది నిందితులు పరీక్ష రాయకుండా టిఎస్‌పీఎస్సీ శాశ్వత డీబార్ విధించిన విషయం తెలిసిందే.

**గ్రూప్-1 ప్రిలిమ్స్ వాయిదాకు హైకోర్టు ధర్మాసనం నిరాకరణ**

గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష వాయిదాకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. 11న జరుగనున్న ప్రిలిమ్స్ పరీక్షలో జోక్యానికి ధర్మాసనం నిరాకరిస్తూ... అప్పీల్‌ను కొట్టివేసింది. గ్రూప్ -1 ప్రిలిమ్స్ వాయిదా వేయాలన్న పిటిషన్లను ఇటీవల సింగిల్ జడ్జి కొట్టేయగా... ఆ ఉత్తర్వులను ధర్మాసనం వద్ద ఓ విద్యార్థి సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం విచారణ చేపట్టిన జస్టిస్ అభినంద్ కుమార్ సావిలి. జస్టిస్ వామవరపు రాజేశ్వరరావుతో కూడిన హైకోర్టు ధర్మాసనం.. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిలిపివేయడం పరిష్కారం కాదని అభిప్రాయపడింది.

# 'ఆమెది ఆత్మహత్య.. శ్రద్ధా ఘటన స్ఫూర్తితో ముక్కలు చేశా'

### ముంబై హత్య కేసులో మరో ట్విస్ట్

**ముంబై, జూన్ 9:** ఢిల్లీలోని శ్రద్ధావాకర్ హత్య తరహాలోనే మహారాష్ట్రలో సహజీవన భాగస్వామిని చంపి, ఆమె శరీరాన్ని ముక్కలుచేసిన ఘటనలో అనూహ్య విషయాలు వెలుగులోకి వచ్చాయి. తాను హత్య చేయలేదని, ఆమే ఆత్మహత్యకు పాల్పడిందని నిందితుడు మనోజ్ సానే పోలీసుల విచారణలో చెప్పినట్లు తెలిసింది. కేసులో ఇరుక్కుంటానన్న భయంతో ఆమె మృతదేహాన్ని అదృశ్యం చేసేందుకు ప్రయత్నించినట్లు అతడు చెప్పాడు. అంతేకాకుండా శ్రద్ధా వాకర్ ఘటనను చూసే తాను ఈ దారుణానికి పాల్పడినట్లు నిందితుడు అంగీకరించాడని పలు కథనాలు వెలువడ్డాయి. ముంబైలో శివారులోని మీరా- భయందర్ ప్రాంతంలో ఈ ఘోర ఘటన వెలుగు చూసింది. మనోజ్ సాను (56), సరస్వతి వైద్య (36) ఓ ఫ్లాట్‌లో అద్దెకుంటూ గత మూడేళ్లుగా సహజీవనంలో ఉన్నారు. వారు ఉంటున్న ఇంటి నుంచి బుధవారం దుర్వాసన వస్తుండడంతో గుర్తించిన పొరుగింటివారు, హౌసింగ్ సొసైటీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు ఘటనా స్థలానికి చేరుకోవడంతో సరస్వతి హత్య గురించి వెలుగులోకి వచ్చింది. ఆ ఇంట్లో మృతురాలి శరీర భాగాల ముక్కలను బకెట్, టబ్‌ల్లో పోలీసులు గుర్తించారు. పోలీసుల రాకను గమనించి మనోజ్ పారిపోయేందుకు ప్రయత్నించగా, అతడిని అరెస్టు చేశారు. విచారణలో అతడు చెప్పిన విషయాలు విని పోలీసులు కంగుతిన్నారు.



తాను హెచ్ఐవి బాధితుడినని మనోజ్ పోలీసులకు చెప్పాడు. చాలా యేళ్ల క్రితమే ఈ వ్యాధి బారినపడినట్లు తెలిపాడు. మృతురాలు సరస్వతాతో తనకు శారీరక సంబంధం లేదని, ఆమెను తాను కుమార్తెలా చూసుకున్నానని నిందితుడు చెప్పినట్లు తెలిసింది. 'సరస్వతి పదో తరగతి పరీక్షలు రాయాలనుకుంది. ఇందుకోసం నేను ఆమెకు గణిత పాఠాలు చెప్పేవాడిని. అయితే ఆమె చాలా సంకుచితంగా ఉండేది. నేను ఎప్పుడు ఆలస్యంగా ఇంటికి వచ్చినా అనుమానించేది. అయితే జూన్ 3న నేను బయటి ఉంచి ఇంటికి వచ్చే సరికి ఆమె ఆత్మహత్య చేసుకుని కనిపించింది. కేసులో ఇరుక్కుంటానన్న భయంతో ఆమె మృతదేహాన్ని మాయం చేయాలనుకున్నా.
ఢిల్లీలో జరిగిన శ్రద్ధా వాకర్ హత్య ఘటన గురించి తెలుసుకుని అదే తరహాలో మృతదేహాన్ని ముక్కలు చేశా. ఆ తర్వాత నేనూ ఆత్మహత్య చేసుకోవానుకున్నా' అని నిందితుడు పోలీసులకు తెలిపినట్లు కథనాలు పేర్కొన్నాయి. 56 యేళ్ల మనోజ్ ఐటిఐలో శిక్షణ పొందాడు. అయితే సరైన ఉద్యోగం దొరక్క గత 10 యేళ్లుగా రేషన్ షాపులో పనిచేస్తున్నాడు.
ఇక మృతురాలు సరస్వతి అనాథ. రేషన్ దుకాణంలో పరిచయమైన వీరిద్దరూ మూడేళ్లుగా ఒకే ప్లాటులో ఉంటున్నట్లు స్థానికులు తెలిపారు. నిందితుడి ఇంటి వంటగదిలో మహిళ శరీర భాగాలను గుర్తించిన పోలీసులు వాటిని ఫోరెన్సిక్ విభాగానికి పంపించారు. కేసులో దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు. నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టగా, జూన్ 16వరకు పోలీసు కస్టడీకి అనుమతించింది.

# గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్లతో సిఎస్ శాంతికుమారి టెలికాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 9:** ఈనెల 11వ తేదిన జరిగే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేసి పరీక్షను సాఫీగా జరిగే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు.
శుక్రవారం గ్రూప్-1 పరీక్షలు, సుపరిపాలన, సాహిత్య దినోత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టెలీకాన్పరెన్స్ నిర్వహించారు. గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇన్విజిలెటర్లకు సరైన శిక్షణను ఇవ్వాలని లైజన్ ఆఫీసర్లు,రూట్ ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండి పరీక్షలను సాఫీగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సెంటర్ వద్ద అభ్యర్థులను ఫ్రిస్కింగ్ చేసేందుకు పోలీస్ కానిస్టేబుల్‌తో పాటు మహిళ అభ్యర్థులను చెక్ చేసేందుకు ఏఎన్ఎం,ఆశా వర్కర్లను నియమించాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి ఎల్క్ట్రానిక్ గాడ్జెట్లు,సెల్‌ఫోన్లు ఇతర పరికరాలను అనుమతించకూడదని ఆదేశించారు.
శనివారం రోజు జరిగే సుపరిపాలన దినోత్సవం ఏర్పాట్లపై కలెక్టర్లతో సిఎస్ సమీక్షించారు. రాష్ట్రంలో కొత్త జిల్లాలు,రెవెన్యూ డివిజన్ల,మండలాలు, మున్సిపాలిటీలు,గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయడం వలన పరిపాలన,సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేర్చేందుకు సులభం అవుతుందని సిఎస్ తెలిపారు. సుపరిపాలనపై జిల్లా,రెవెన్యూ డివిజన్‌లలో,మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున సభలు ఏర్పాటు చేసి ప్రజలకు తెలియపరిచేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులను ప్రభుత్వ అధికారులను సిబ్బందిని భాగస్వామ్యం చేసి సుపరిపాలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. సాహిత్య దినోత్సవం ఆదివారం జరిగే కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి జిల్లా,మండల కేంద్రాలలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాహిత్య దినోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న కవులకు సాహిత్య వేత్తలకు శాలువ,సర్టిఫికేట్‌తో సత్కరించాలని ఆదేశించారు.





సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

# ఖమ్మంలో కమలం జెండా పాతితీరుతాం

### అమిత్‌షా సభను జయప్రదం చేయాలి
### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** తెలంగాణ రాష్ట్రానికి లక్ష్మీ కళ రావాలంటే కమలం పువ్వు వికసించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిపోయిన తెలంగాణకు కమలం పార్టీయే శ్రీరామ రక్ష అని అన్నారు. శుక్రవారం ఖమ్మం వచ్చిన బండి సంజయ్ అమిత్ షా సభ ఏర్పాట్ల గురించి స్థానిక నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యనేతలతో ఆయన మాట్లాడుతూ అమిత్‌షా మొదటిసారి ఖమ్మం వస్తున్నారని అన్నారు. ఇక్కడ పువ్వు వికసించాలి, అప్పుడే మనం మాట నిలబెట్టుకున్నవాళ్లమౌతాం అని అన్నారు. బీజేపీకి తిరుగులేదు. ప్రజల్లో ఆధరణ ఉంది. మనం బీజేపీ విధానాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలి అన్నారు. కమ్యూనిస్టుల గురించి ప్రస్తావిస్తూ అవి దాల్బా పార్టీలని వ్యంగ్య బాణాలు సంధించారు. వారు కూరగాయలు అమ్మేవారిని, కూలీలను పార్టీ ధర్నాలకు, సభలకు తీసుకొని వస్తారని, దాల్బా అంటే తెల్బా టోకెన్ ఇచ్చి హోటల్‌లో భోజనం పెట్టించి ప్రజలను ధర్నాలకు తీసుకొని వస్తారని, వారి పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. వాటిని సూది దబ్బుడం లేని పార్టీలు అని కేసీఆర్ అన్న విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ సిగ్గు లేకుండా కేసీఆర్‌తో కలిసి వెళ్లేందుకు సిద్ధపడుతున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఎదుగుదలను చూసి అనేక పార్టీలు ఓర్వలేక పోతున్నాయని, ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. దేశానికి నరేంద్రమోడీ, అమిత్‌షాల నాయకత్వం అవసరమని దేశ ప్రజలే కాకుండా ప్రపంచమే గుర్తించిందని అన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న భారత్‌వైపు ప్రపంచం చూస్తున్నదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు, తమిళనాడు కో ఇంచార్జ్ డాక్టర్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీ గరికపాటి మోహన్‌రావు, జిల్లా నాయకులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, సీనియర్ నాయకులు గెంటెల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సుపరిపాలన

### ప్రజలకు మరింత చేరువ

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** ప్రభుత్వ పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం కోసం సర్కార్ పరిపాలనా సంస్కరణలు అమలు చేసింఇ. ఏక కాలంలో పరిపాలనా విభాగాల పునర్విభజన చేపట్టింది. కొత్త పరిపాలనా విభాగాలను కూడా ఏర్పాటు చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. జిల్లా కేంద్రాలకు 250 కిలోమీటర్ల దూరంలో జిల్లా కేంద్రాలు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడేవారు. అలాగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ కష్టతరం అయింది. ఇటువంటి సమస్యలను అధిగమించేందుకు రాష్ట్ర సర్కార్ జిల్లాల పునర్వవస్థీకరణ చేసి తెలంగాణలో మరో 23 కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి మొత్తం 33కు వాటి సంఖ్యను పెంచింది. ఇందువల్ల పరిపాలనా విభాగాల్లో సమర్థవంత పాలన జరుగుతోంది. అంతేకాకుండా రెవెన్యూ డివిజన్ల సంఖ్యను 43 నుండి 74 వరకూ , మండలాలను 459 నుండి 612 వరకూ, పంచాయితీలను 12,769 వరకూ పెంచింది. దీంతో గంట సేపట్లోనే జిల్లాలోని ఏ ప్రదేశానికైనా వెళ్లే అవకాశం కలిగింది. ప్రభుత్వ కార్యక్రమాల అమలు, పర్యవేక్షణ సులభతరం అయింది. జిల్లా కలెక్టర్ పరిధిలో రెండు, మూడు లక్షల కుటుంబాలు ఉండడటం వల్ల పేదరికి నిర్మూలన చేపట్టేందుకు వీలవుతుంది. అటవీ రక్షణ, గిరిజనుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు సులభతరం అవుతుందని తెలిపింది.

# తెలంగాణ విత్తన రంగ కార్యక్రమాలు దేశానికే ఆదర్శం

### సీడ్స్ కార్పొరేషన్ పునరుద్ధరణ కమిటీ

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ విత్తన రంగ అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శమని జాతీయ సీడ్స్ కార్పొరేషన్ పనితీరును పున రుద్ధ రించడానికి నియమించిన కమిటీ కితాబునిచ్చింది. ఈ కమిటీ తెలం గాణ లో గురువారం, శుక్రవారం పర్యటించింది. ఇందులో భాగంగా తెలంగాన విత్తన ధృవీకరణ సంస్థ, విత్తనాభివృద్ధి సంస్థ, అంతర్జాతీయ విత్తన పరీక్ష ల్యాబ్‌ను సందర్శించింది. దీన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని విత్తన ధృవీకరణ సంస్థలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయరంగ సమగ్ర అభివృద్ధికి అమలు చేస్తున్న వివిధ పథకాలు, రాష్ట్రాన్ని విత్తన భాండాగారంగా తీర్చిదిద్దటం కోసం చేపట్టిన సీడ్ బౌల్ కార్య క్రమాలు, విత్తన ధృవీకరణ, విత్తనాభివృద్ధి సంస్థల పురోగతి గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలంగాణ విత్తనసంస్థల ఎండి కేశవులు వివరించారు.

# వచ్చే నెల నుండి అంగన్వాడీ గుడ్లకు ముద్ర

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** తెలంగాణలోని అంగన్వాడీలకు సరఫరా చేసే కోడి గుడ్లకు రంగులతో కూడిన ముద్ర వేయాలని సర్కార్ నిర్ణయించింది. దీన్ని వచ్చే నెల నుండి అమలు చేయనున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో భాగంగా కోడిగుడ్లను సరఫరా చేస్తున్నారు. ఏడు నెలల నుండి 3 ఏళ్ల వయస్సున్న పిల్లలకు నెలకు 16 చొప్పున, గర్భిణులు, బాలింతలకు రోజుకు ఒకటి చొప్పున, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు రోజుకు ఒకటి చొప్పున గుడ్లను అందిస్తున్నారు.

# శరద్‌పవార్‌ను 'చంపేస్తామ'ంటూ బెదిరింపు పోస్టు

### పోలీసులకు ఎన్సీపి ఎంపి ఫిర్యాదు

**ముంబై, జూన్ 9:** ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్‌పవార్‌ను చంపుతామని బెదిరిస్తూ సోషల్ మీడియాలో పోస్టు వచ్చిందని ఆ పార్టీ శుక్రవారం పేర్కొన్నది. అయితే పార్టీ శ్రేణులంతా ఎటువంటి ఉద్రేకాలకు లోనుకావద్దని ఎట్టి పరిస్థితుల్లోనూ శాంతియుతంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ముంబై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసే పనిలో ఉన్నారని సీనియర్ పోలీసు అధికారి ఒకరు చెప్పారు. ఎన్‌సిపి అధినాయకుడు పవార్ కుమార్తె, ఎంపి సుప్రియా సూలే నేతృత్వంలో పార్టీ ప్రతినిధి బృందం ముంబై పోలీస్ చీఫ్ వివేక్ ఫన్‌సాల్కర్ కలిసి విషయంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. 'నీకు కూడా నరేంద్ర దభోల్కర్‌కు పట్టిన గతే పడుతుంది' అంటూ ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్‌పవార్ (82)కు సోషల్ మీడియాలో ఒక సందేశం వచ్చిందని ఆ పార్టీ నేతలు తెలిపారు. అయితే మూఢనమ్మకాలకు వ ్యతిరేకంగా పోరాటం చేసిన నరేంద్ర దభోల్కర్‌ను 2013లో ఆగస్టు 20న పుణేలో ఆయన ఉదయం నడకకు వచ్చినప్పుడు బైక్‌పై వచ్చిన దుండగులు కాల్చిచంపారు. చంపుతామని బెదిరిస్తూ పెట్టిన పోస్టు స్క్రీన్‌షాట్స్ ప్రింట్లు తీసి సుప్రియాసూలే పోలీసులకు సమర్పించారు. కాగా, ఎన్‌సిపి ఛీఫ్‌ను హతమారుస్తామని సోషల్ మీడియా వేదిక ద్వారా వచ్చిన సమాచారాన్ని తమకు తెలిపారిన సీనియర్ పోలీసు అధికారి ఒకరు మీడియాకు తెలిపారు. దీనిపై దృష్టి సారించామని, దర్యాప్తు ప్రారంభించామని ఆయన అన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయడానికి ఎన్‌సిపి పార్టీ తన ప్రతినిధిని పంపిందని ఆ అధికారి చెప్పారు. ఈ అంశానికి సంబంధించి దక్షిన ప్రాంతానికి చెందిన సైబర్ పోలీసు స్టేషన్‌లో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసే పనిలో ఉన్నారని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా.. సోషల్ మీడియాలో సౌరవ్ పింపాల్కర్ పేరిట ప్రొఫైల్ కలిగివున్న వ్యక్తి ఈ బెదిరింపు మెసేజ్ పంపారని, సదరు వ్యక్తి బిజెపి మద్దతుదారుడని సీనియర్ ఎన్‌సిపి నేత అజిత్‌పవార్ అన్నారు.

# బ్యానర్లపై కండక్టర్ల ఫొటోల వివాదం

### ఆర్టీసి అధికారుల తీరుపై విమర్శలు
### రూట్‌మ్యాప్‌చేసే అధికారిదే ఆదాయ బాధ్యత
### అభ్యంతరం వ్యక్తంచేస్తున్న కార్మికులు

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** ఆర్టీసీ చక్రాల మనుగడకు కార్మికుదే కీలక పాత్ర. కార్మికులే తమ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్లని ఆర్టీసీ ఎండి ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో స్పష్టం చేశారు. అయితే సంస్థలో పనిచేసే అధికారులు కొందరు కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరు వివాదాస్పదమవుతోంది. రెండు తెలుగు రాష్ట్రాల ఆర్టీసీ సిబ్బందితో పాటు, సోషల్ మీడియాలోనూ చర్చకు కారణం అయింది. మే నెలలో తక్కువ టికెట్లు అమ్మిన బస్ కండక్టర్ల ఫొటోలను ఫ్లెక్సీపై ముద్రించి ప్రదర్శించడంతో కార్మికులు, ఇతర వర్గాల నుండి తీవ్ర వ్యతిరేక రావడంతో ఎట్టకేలకు ఆ ఫ్లెక్సీని తొలగించారు. ఉన్నతాధికారులు చెప్పాలో లేక ఆ అధికారి అత్యుత్సాహమో తెలియదు కాని తక్కువ ఆదాయం తెచ్చారనే నెపంతో కొందరు కండక్టర్లను అప్రదిష్టపాల్చేసేందుకు ప్రయత్నించారు. ఆదాయం తీసుకువచ్చే విషయంలోను, ఆక్యుపెన్సీ పెంచే బాధ్యలు వంటి వాటి విషయంలో ఉద్యోగులకు లక్ష్యాలను నిర్ణయించడం సర్వసాధారణం. అటువంటి వారికి ఆదాయం పెంచే మార్గాలను సూచించాల్సిన అధికారులు దాన్ని అమలు చేయకపోగా, కండక్టర్లను మిగిలిన సిబ్బందిలో నవ్వులపాలు చేయడం పట్ల సర్వత్రా కార్మికుల్లో ఆగ్రహం వ్యక్తమంవుతున్నాయి. ఆదాయ లక్ష్యాలను అధికమించిన కండక్టర్లను అవమానకర రీతిలో ఆర్టీసీ అధికారులు వ్యవహరించడం సంస్థలో చర్చనీయాంశమైంది. మేడ్చల్ డిపో పేరుతో వెలసిన ఫ్లెక్సీల్లో తక్కువ ఆదాయం తెచ్చినట్లు చెబుతూ కొందరు కండక్టర్ల ఫొటోలు, పేర్లు వేయించిన సంఘటన జరిగింది. తక్కువ బస్ టికెట్‌లు అమ్మి ఆదాయం తక్కువ తీసుకువచ్చారనే కారణంతో 15 మంది కండక్టర్ల ఫొటోలను ఫ్లెక్సీలో ప్రింట్ చేసి ప్రదర్శించారు. మే నెలలో తక్కువ టికెట్లు విక్రయించిన కండక్టర్లు వీరే అంటూ ఏకంగా ఫొటోలు, పేర్లతో సహా ఫ్లెక్సీలు వేసి వాటికి పబ్లిసిటీ కల్పించారు. అంతేకాకుండా ఏ కండక్టరు ఎన్ని టికెట్లను అమ్మారనే సంఖ్యను కూడా కన్పించేలా ఫ్లెక్సీలో ప్రస్తావించారు. దీంతో అధికారుల వ్యవహారశైలి పట్ల కార్మికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇది సరికాదని ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు.

**మరి డిపో మేనేజర్ల ఫొటోలు ఎందుకు పెట్టరు?**

సంస్థకు ఆదాయం రావడం అనేది వివిధ అంశాలతో ముడిపడి ఉంటుంది. ఇందులో ఆదాయానికి కండక్టర్ బాధ్యత చాలా తక్కువ. అయినా కండక్టర్లు, డ్రైవర్లు తమ బస్సు ఎక్కడకు వెళుతుందో అనే విషయాన్ని స్టేజీలు, బస్టాండ్లలో చెబుతూ ప్రయాణీకులను ఎక్కించుకునే ప్రయత్నం చేస్తుంటారు. ఈ నేపథ్యంలో సీట్లు నిండకపోతే బస్సు బయలు దేరే సమయం అయిపోయినా మరికొంత సేపు వేచి ఉండి అధికారులు పెట్టిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేస్తుంటారు. అయితే నష్టల్లో ఉన్న డిపోలకు సంబంధించి వాటి మేనేజర్ల ఫొటోలను కూడా ఇలా ఎందుకు పెట్టరని పలువురు కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఆర్టీసీలో కీలకమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసేది అధికారులే తప్ప కార్మికులు కారని అంటున్నారు. ఒక్కొక్కరూ 12 గంటలకు పైగా కష్టపడి పనిచేస్తున్నా అధికారుల వేధింపులు మాత్రం ఎక్కువ అవుతున్నాయని అంటున్నారు.


# బాలయ్య అభిమానుల నుంచి వచ్చిన సాంగ్ 'మాస్ మంత్ర' : బి.గోపాల్

మా బాలయ్యబాబు బంగారు కొండ..ఫ్యాన్స్ అంటే బాలయ్యబాబుకి చాలా ఇష్టం.. అభిమానుల మనసులోంచి వచ్చిన పాట మాస్ తంత్ర అని ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ అన్నారు.నటసింహ నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు (ఈనెల 10) సందర భ్ంగా రూపొందించిన మాస్ మంత్ర స్పెషల్ సాంగ్ లాంచింగ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. అనంతపురం జగన్ సమర్పణలో రూపొందిన ఈ పాట లాంచింగ్ ఈవెంట్‌లో బ్లాక్‌బస్టర్ దర్శకుడు బి.గోపాల్, గోపీచంద్ మలినేని, అనిల్ రావిపూడి, నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్, సాహుగారపాటి, ప్రసన్న



తదితరులు పాల్గొన్నారు. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు బి.గోపాల్ మాట్లాడారు.. గ్రేట్ హీరో బాలయ్యకు అడ్వాన్స్ హ్యాపీ బర్త్‌డే అన్నారు.. రామారావుఆరంటే నాకు చాలా అభిమానమని, అలాగే బాలయ్యబాబు అంటే అంత అభిమానం అన్నారు. ఆయనతో తానుచేసిన మొదటి సినిమా లారీడ్రైవర్ అందులో బాలయ్య బాలయ్య ..అనే లిరిక్‌తో పాట ఉండాలని ముందే నిర్ణయించుకున్నానని అన్నారు. బాలయ్య అంటే అంత ఇష్టం అన్నారు. ఏపాత్ర చేసినా బాలయ్య అద్భుతంగా ఉంటారన్నారు. మా బాలయ్య బంగారు కొండ, ఫ్యాన్స్ అంటే ఆయనకు చాలా ఇష్టం అన్నారు. ఈ పాట అద్భుతంగా ఉందన్నారు. బాలయ్యబాబు వ్యక్తిత్వాన్ని అద్భుతంగా చూపించారన్నారు.. అనిల్ రావిపూడి బాలయ్యబాబుతో భగవంత్ కేసరి చేస్తున్నాడని, టైటిల్ అద్భుతంగా ఉందన్నారు. బాలయ్య లుక్ అదరిపోయేలా ఉంటుందన్నారు. కచ్చితంగా ఈసినిమా పెద్ద హిట్ అవుతుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు గోపీచంద్ మలినేని మాట్లాడుతూ, బాలయ్యగారితో వీరసింహారెడ్డి సినిమా చేసే అదృష్టం దక్కిందన్నారు. ఆయన మనసు బంగారమని, చాలా మంచి మనిషి అని అన్నారు. ఆయన నుంచి చాలా నేర్చుకున్నానని అన్నారు. బాలయ్యగారికి తాను ఒక అభిమానిని అని అన్నారు. దర్శకుడు అనిల్‌రావిపూడి, నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్, సాహుగారపాటి, అనంతపురం జగన్ తదితరులుమాట్లాడారు.. మాస్ మంత్ర పాటకు ఈశ్వర్ దత్ సంగీతం అందించారు.. రాంబాబు గోసాల సాహిత్యం అందించారు. కరిముల్లా, చైతు, సబిహా కలిసి ఆలపించారు.

# ముగ్గురు ముద్దుగుమ్మలు ప్రధానపాత్రల్లో 'కార్తీక'



అందాల భామలు కాజల్, రెజీనా, జనని అయ్యర్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'కార్తీక'.. తమిళంలో కరుంగాపియం పేరుతో ఇది తెరకెక్కింది.. డి.కార్తికేయన్ (డీకే) ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. వెంకట సాయి ఫిల్మ్స్ పతాకంపై ముత్యాల రామదాసు సమర్పణలో టి.జనార్ధన్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు.. హారర్ సస్పెన్స్ థ్రిల్లర్ కథాంశంతో సాగే ఈ చిత్రంలో అయిదుగురు వ్యక్తుల జీవితాలను చూపించే క్రమంలో రెజీనా ఒకసారి లైబ్రరీకి వెళ్లి వందఏళ్ల క్రితం నాటి కాటుక బొట్టు అనే బుక్ చదువుతుంది.. భవిష్యత్‌లో ఏం జరుగుతుందో చెప్పే పుస్తకం అంది.. అందులోని పాత్రల గురించి ఆమె చదువుతుంటే అవి దెయ్యాలుగా మారి ఆమె ముందుకు రావటం ఎంతోథ్రిల్‌ను కల్గిసు ంది.. ఈ నేపథ్యంలో తనకు హాని కల్గించే వ్యక్తులపై దెయ్యంగా మాని పగ తీర్చుకునే పాత్రను కాజల్ పోషించారు.. అలాగే మిగతా కథా నాయికలు రెజీనా, జననీ అయ్యర్ పాత్రలు కూడ ప్రేక్షకులను అలరిస్తాయి. హారర్ సస్పెన్స్ థ్రిల్లర్‌చిత్రాలు తీయటంలో స్పెషలిస్టు అయిన దర్శకుడు కార్తికేయన్ అద్భుతంగా చిత్రాన్ని తీశారు.. అనువాద కార్యక్రమాలు పూర్తి అయ్యాయి.. త్వరలో విడుదలకానున్న ఈచిత్రంలోని ఇతర ప్రధానపాత్రల్లో రైజా విల్సన్ (బిగ్‌బాస్ తమిల్ ఫేం), ఇరానియన్ నటి నోయిరికా నటించా.. ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# షూటింగ్ పూర్తిచేసుకున్న 'రేవ్ పార్టీ'

యువతకు నచ్చేలా వినూత్నమైన సినిమాలను అలరించే ప్రేక్షకుల కోసం ఎంతో వైవిధ్యభరితమైన కొత్త కథతో తెరకెక్కుతున్న తాజా చిత్రం రేవ్‌పార్టీ.. బొనగాని ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రాజు బొనగాని దర్శకత్వంలో తెరకెక్కుతోంది.. రేవ్‌పార్టీ నేటితో దిగ్విజయంగా షూటింగ్ పూర్తిచేసుకుంది. క్రిష్ సిద్ధపల్లి, రతిక చక్రవర్తి, ఐశ్వర్య గౌడ, సుచంరద ప్రసాద్, తారక్ పొన్నప్ప తదితరులు నటిస్తున్నారు..మైసూర్, ఉడిపి, బెంగళూరు, మంగళూరు తదితర ప్రాంతాల్లో 35 రోజులు ఏకధాటిగా షూటింగ్ జరుపుకుంది.. రేవ్‌పార్టీ సినిమాను



పాన్‌ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్నారు. క్రిష్ సిద్ధిపల్లి హీరోగా, రితిక చక్రవర్తి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఐశ్వర్యగౌడ రేవ్‌పార్టీ చిత్రం ద్వారా తెలుగుతెరకు పరిచయం అవుతోంది.. షూటింగ్ పూర్తిచేసుకున్న సందర్భంగా డైరెక్టర్ రాజు బొనగాని మాట్లా డారు.. ఒకే ఒక షెడ్యూల్లఓ దాదాపు 35 రోజుల్లో రేవ్‌పార్టీ సినిమాను పూర్తిచేయటం సంతోషంగా ఉందన్నారు. ఒకే షెడ్యూల్‌లో సినిమా పూర్తి అవ్వటానికి సహకరించిన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు ధన్యవాదాలు అన్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగున్నట్టు దర్శకుడు రాజు బొనగాని తెలిపారు. రేవ్ పార్టీలు ఎలా జరుగుతాయని. ఆ రేవ్ పార్టీల వెనుక ఎవరెవరు ఉంటారు.. వాటి వల్ల యువతకు జరిగే నష్టం ఏంటన్నది ఈచిత్రంలో స్పష్టంగా చూపించినట్టు తెలిపారు. యువతకు,ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని అన్నారు.. ఆగస్టులో చిత్రాన్ని విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# సూపర్‌స్టార్ స్టైలిష్ లుక్స్ వైరల్

సూపర్‌స్టార్ మహేష్‌బాబు.. తాజాగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది.. దీని తర్వాత ఆయన రాజమౌళి దర్శకత్వంలో పాన్ ఇండియా మూవీ నచేయబో తున్నారు. అంతేకాకుండా ఈసినిమాతో ఆయన హాలీవుడ్ దృష్టిని కూడ ఆకర్షించ టానికి రాజమౌళి ఓ ప్రయత్నమేచేస్తున్నారు. ఈచిత్రం వరల్డ్ అడ్వంచర్ ట్రావెలర్‌గా ఉండబోతుందని తెలి సింది..మహేష్‌బాబు ఓ వైపు సినిమాలుచేస్తూనే మరోవైపు కమర్షియ ల్



యాడ్స్‌లోఅడపాదడపా కన్పిస్తున్నారు.. ఈ యాడ్స్ కోసం ఎప్పటికపుడు సరికొత్త లుక్స్‌లో సూపర్ స్టార్ అలరిస్తూనే ఉన్నారు. తాజాగా సూపర్ స్టార్ మహేష్‌బాబు ట్విట్టర్‌లో సరికొత్త లుక్స్‌లో ఫొటోలను పంచు కున్నారు. ఈ ఫొటోలు ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.. సూపర్‌స్టార్ అభిమా నులకు అయితే పండగే అయ్యింది.. ఈఫొటోలను ట్రెండ్ చేస్తున్నారు. ఇలాంటి స్టైలిష్ లుక్స్ కేవలం సూపర్ స్టార్‌కు మాత్రమే సాధ్యమని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.



## బాలీవుడ్‌లో బ్యూటీ పాగా!

స్టార్ బ్యూటీ సమంత రూత్‌ప్రభు.. తాజాగా బాలీవుడ్‌పై ఫోకస్ పట్టినట్టు తెలుస్తోంది.. ఇదిలా ఉండగా ఆమె ప్రస్తుతం తెలుగులోఖుషి సినిమాచేస్తున్న సంగతి విదితమే.. హిందీ, ఇంగ్లీషుసినిమాలు చేస్తూ వస్తోంది. ప్రస్తుతం రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో 'సిటాడెల్' వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.. త్వరలో ఈ వెబ్‌సిరీస్ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ సిరీస్ తర్వాత సమంత పలు పాన్‌ఇండియా రేంజ్ సిరీస్‌ల్లో నటించేందుకు ఆసక్తి చూపినట్టు తెలిసింది. ఇప్పటికే ఒకటి రెండు కమిట్ అయ్యిందనే టాక్ విన్పిస్తోంది.. ఇదిలా ఉండగా బాలీవుడ్‌లో ఆమెతో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు చేసేందుకు మేకర్స్ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం.. తనకు ఉన్న డిమాండ్‌కు తగ్గట్టుగా హీరోయిన్ సమంత భారీగానే పారితోషికం డిమాండ్ చేస్తుందని తెలిసింది.. ప్రస్తుతం ఒక్కో పాన్‌ఇండియా ప్రాజెక్టుకు ఏకంగా రూ.10 కోట్లు డిమాండ్ చేస్తున్నందని అనధికారిక సమాచారంగా ఉంది.. ప్రస్తుతం విజయ్ దేవరకొండతో చేస్తున్న ఖుషి మూవీ విజయం సాధించినట్లయితే ఆమె క్రేజ్, డిమాండ్ మరింత పెరగటం ఖాయం అనే వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి.

# మరో వివాదానికి దారితీసిన వైనం!



తాజాగా మరో సెలబ్రిటీ కపుల్ ఓ పవిత్రస్థలంలో చేసిన పని ఇపుడు తీవ్ర విమర్శలకు దారితీసింది.. గదర్2 మూవీ నటీనటులు అమీషా పటేల్, సన్నీడియోల్ ఇటీవల గురుద్వా ర్‌కు వెళ్లారు.. మూవీ షూటింగ్ లోభాగంగా యూనిట్ అక్కడకు చేరుకున్నారు. ఆ సమయంలో హీరో హీరోయిన్ల మధ్య కౌగిలింతలు, లిప్‌లాక్ సన్నివేశాలు చిత్రీకరించారు.. దీనికి సంబంధించిన వీడియోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గామారాయి.. దీంతో సోషల్ మీడియాలో పలు విమర్శ లు వ్యక్తమవుతున్నాయి. సిక్కులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.. తమ పవిత్ర ప్రదేశంలో ఇలాంటి సీన్లు ఎలా తీస్తారని వారు ఫైర్ అవుతున్నారు. ఈ ఘటనపై గురుద్వారా మేనేజర్ సత్బీర్‌సింగ్ , సెక్రటరీ శివ కన్వర్ సింగ్ సంధుస్పందించారు.. అమీషా పటేల్, సన్నీడియోల్‌పై కొన్ని సన్ని వేశాలు చిత్రీకరిస్తామని యూనిట్ తమను కోరిందని, అయితే మూవీ షూటింగ్ చేసేటపుడు ఎలాంటి దురద్దేశ పూర్వక సన్నివేశాలు తీయటం లేదని వారుచెప్పారని అన్నారు. భైసాఖి పండుగ ప్రాముఖ్యత దృష్ట్యా కొన్ని సన్నివేశాలు తెరకెక్కిస్తామని చెప్పారు అయితే ఇపుడు ఇలాంటి సన్ని వేశాలు తీయటమేంటని ఆయన మండిపడ్డారు. శిరోమణి గురుద్వార్ పర్బంధక్ కమిటీ కార్యదర్శి గురుచరణ్ సింగ్‌గ్రేవాల్ కూడ ఈ విషయంపై స్పందించారు. గురుద్వారలో నమస్కరించే దృశ్యాన్ని చిత్రీకరిస్తామని యూనిట్ చెప్పిందన్నారు. కానీ ఆ తర్వాత రొమాంటిక్ సన్నివేశాలు చిత్రీకరించటం తమకు తెలీదన్నారు. ఇది కరెక్ట్ కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు దర్శకుడు,నటీనటులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# సెల్‌ఫోన్ కథ ఆధారంగా 'మాయా పేటిక'

విరాజ్ అశ్విన్, పాయల్‌రాజ్‌పుత్, సిమ్రత్‌కౌర్, రజత్ రాఘవ్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'మాయాపేటిక' రమేష్ రాపర్తి దర్శకత్వంలో జస్ ఆర్డినరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై మాగుంట శరత్‌చంద్రారెడ్డి, తారక్‌నాథ్ బొమ్మిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈచిత్రాన్ని జూన్30న విడుదల చేస్తున్నారు.. ఈసినిమా రిలీజ్ డేట్‌ను స్టార్‌హీరోయిన్ కీర్తిసురేష్ రివీల్ చేశారు.. ఈసందర్భంగా దర్శకుడు రమేష్ రాపర్తిమాట్లాడారు. మాయా పేటిక సినిమా రిలీజ్ డేట్‌ను



రివీల్ చేసి సపోర్ట్ అందించిన స్టార్‌హీరోయిన్ కీర్తిసురేష్‌గారికి థంక్స్ అన్నారు. ఓ సెల్‌ఫోన్ కథ ఆధారంగా రూపొందిన చిత్రమన్నారు. సాధారణంగా మన సెల్‌ఫోన్‌లో ఏయే ఫీచర్లు ఉన్నాయో ఈసినిమాలోనూ మంచి విజువల్స్, మంచి సాంగ్స్, మంచి కామెడీ ఉన్నాయన్నారు. ఫుల్ ప్యాకేజీ లా అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ సినిమా అన్నారు. జూన్ 30న సినిమాను రిలీజ్ చేస్తున్నా మని అన్నారు. ఆడియెన్స్‌కు సినిమా తప్పకుండా నచ్చుతుందన్నారు.. నిర్మాతలు మాగుంట శరత్ చంద్రారెడ్డి, తారకనాథ్ కొమ్మిశెట్టి మాట్లాడుతూ, రొటీన్‌కు భిన్నంగా ఈచిత్రం ఉంటుంద న్నారు. కరోనా సమయంలో థ్యాంక్ యూ బ్రదర్ చిత్రం ద్వారా కొత్త కథను, కొత్తసినిమా ను మీ ముందుకు తీసుకొచ్చామని, అపుడు సినిమాను ఆదరించి ప్రేక్షకులకుఓ ధైర్యానిచ్చారన్నారు. అదే నమ్మకంతో ఇపుడు మాయా పేటికను నిర్మించామన్నారు. ఓ సెల్‌ఫోన్ కథ ఆధారంగా తెరకెక్కించిన చిత్రమన్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన పాటలు, టీజర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. జూన్ 30న ఈచిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేస్తున్నామని తెలిపారు.



# 'ఐక్యూ'కు అనూహ్య స్పందన

సాయిచరణ్,పల్లవి జంటగా నటించిన చిత్రం 'ఐక్యూ'.. జిఎల్‌బి శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. కెఎల్‌పి మూవీస్ పతాకంపై కాయగూరల లక్ష్మీపతి నిర్మించారు.. ఇటీవల విడుదలైన ఈచిత్రం విజయవంతంగా రెండోవారం పూర్తిచేసుకుంది. ఈసందర్భంగా సక్సెస్‌మీట్ నిర్వహించారు. అంతేకాకుండా నటసింహ నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుక కూడ జరిపారు. నిర్మాత మాట్లాడుతూ, సరైన థియేటర్లు దొరుకుతాయో లేదో అన్న డైలామాలో ఉన్నామని, బాలకృష్ణగారు ట్రైలర్‌ను విడుదల చేశాక మా సినిమాకు క్రేజ్ పెరిగిందన్నారు. 99 థియేటర్లు దొరికాయని అన్నారు. సినిమా కథ జనాలకు బాగా కనెక్ట్ అయ్యిందన్నారు.. రెండోవారం కూడ సక్సెస్‌ఫుల్‌గా నడుస్తోందన్నారు..




ఇదంతా బాలయ్యగారి వల్లే సాధ్యమైందన్నారు. త్వరలోనందమూరి ఫ్యామిలీ హీరోలతో ఓ సినిమా చేస్తానని అన్నారు. మా సినిమాకు సహకరించిన బాలయ్యగారికి, ప్రసన్నకుమార్‌గార్లకు కృతజ్ఞతలు అన్నారు.. తమ రెండో సినిమా విశేషాలు త్వరలో తెలియజేస్తానని అన్నారు. కార్యక్రమలో ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, చిన్న సినిమా సకె స్ అయితే ఇండస్ట్రీ బాగుంటుందన్నారు. లక్ష్మీపతి లాంటి నిర్మాతలు వస్తారని అన్నారు. ఆయనకు సినిమా అంటే చాలా ఇష్టం అన్నారు. ఈసినిమా సకె స్‌తో మరిన్ని సినిమాలు ప్లాన్ చేస్తున్నారని అన్నారు.. బాలయ్యగారు ఈసినిమాకు ఇచ్చిన సపోర్ట్ మరవలేని దని అన్నారు. డిఓపి సురేందర్‌రెడ్డి, అనంతపురం జగన్, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# 'తలకోన' షూటింగ్ కంప్లీట్

అక్షర క్రియేషన్ పతాకంపై , స్వప్న శ్రీధర్‌రెడ్డి సమర్పణలో దేవర శ్రీధర్‌రెడ్డి (చేవెళ్ల) నిర్మాతగా, నగేష్ నారదాసి దర్శకుడిగా, అప్సరరాణి ప్రధానపాత్రలో రూపొందిన సస్పెన్స్‌థ్రిల్లర్ తలకోన.. ఈ చిత్రం ఇటీవలే తలకోనలో షూటింగ్ పూర్తిచేసుకుని, ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఉంటూ డబ్బింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దర్శకుడు నగేష్ నారదాసి మాట్లాడారు.. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈ కథాంశం మొత్తం ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండబోతోందని అన్నారు. అయతే ఫారెస్ట్ అనగానే కేవలం ప్రకృతి అందాలే కాదు.. అందులో ఇంకో కోణం కూడ ఉంటుందని తెలిపారు. అదేవిధంగా పాలిటిక్స్‌ను కూడ మిక్స్ చేసి



చూపించటం జరిగిందని అన్నారు. అంతేకాకుండా ప్రకృతికి విరుద్ధంగా వెళితే జరిగే పరిణామాలు కూడ తెలిపే ప్రయత్నాలు చేశామన్నారు. మెయిన్ కథాంశం ఏంటంటే.. తలకోన ఫారెస్ట్‌లోకి హీరోయిన్ కొంతమంది స్నేహితులతో కలిసి వెళ్తుంది.. ఎంత మంది వెళ్లారు ఎంతమంది తిరిగొచ్చారు. అనేది ప్రధానాంశంగా హీరోయిన్ ఓరియెంటెండ్ సినిమాగా రూపందిస్తున్నామని తెలిపారు. అందుకు తగ్గ టీంను, టెక్నికల్ టీంను కూడ సినిమాకు తీసుకోవటం జరిగిందన్నారు. అంతేకాకుండా కంప్లీట్‌గా ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌గా ఈసినిమా రాబోతోందని తెలిపారు. నిర్మాత దేవర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, మొదటిసారి సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టానని అన్నారు. మంచి స్టోరీ కుదిరిందని, షూటింగ్ తలకోనలో అద్భుతంగా జరిగిందన్నారు.. అప్సరరాణి యాక్షన్ సన్నివేశాలు అద్భుతంగా ఉంటాయన్నారు. ఈ సినిమా తప్పక విజయం సాధింస్తుందని అన్నారు.కార్యక్రమంలో అప్సర రాణి మాట్లాడుతూ మంచి స్క్రిప్టుకు నేను ఫ్యాన్‌ని అని అన్నారు. అదే ఇపుడు తలకోన చేయాటానికి కారణమని అన్నారు. ఈచిత్రం మంచి విజయంతోపాటు పేరును తీసుకొస్తుందని ఆశిస్తున్నానని అన్నారు.



# దక్షిణాసియా మహిళల సాధికారత కోసం ..

ఆడపిల్లనంటూ నాన్న కట్టుబాట్లు.. ఆంక్షలను ధిక్కరించి అమ్మమ్మ మహిళోద్ధరణ కోసం చేసిన సాహసాలు.. నిష్ఠాను ఆలోచింపజేశాయి. లింగ వివక్ష జర్నలిస్టుని కానివ్వకుండా అడ్డుపడినా.. దాన్ని అదుపు చేయడానికి, సాధికారత సాధించడానికి తనదైన ప్రయత్నాలెన్నో చేశారామె. అవే ఆమెను ఐక్యరాజ్యసమితి తరఫున ఒక దేశంలో మహిళా కార్యాలయానికి అధిపతిని చేశాయి. ఆ పదవిలో ఉన్న పిన్న వయస్కురాలు తనే! అదెలాగో తెలుసుకుందాం.

నాకు చిన్నప్పుడు స్త్రీవాదం, సమానత్వ సూత్రాలనెవరూ బోధించలేదు. తెలియకుండానే ఆంక్షల మధ్య పెరిగినా.. అది వివక్ష అని అర్థం చేసుకునే వయసు కాదు.. దాన్ని కాలక్రమంలో తెలుసుకోగలిగా. వాటికి అడ్డుకట్ట వేయగలిగినప్పుడే.. మహిళలు స్వేచ్ఛగా ఎదగగలరు' అంటారు నిష్ఠా సత్యయం. ఢిల్లీలో స్థిరపడిన సంప్రదాయ తమిళ కుటుంబం ఆమెది. చిన్నప్పుడు అందరు పిల్లలూ ఆదివారం చిత్రలహారి, చాలా చౌదురి చూస్తూ కాలం గడిపేవారు. నిష్ఠా మాత్రం నున్నగా తలకు నూనె రాసుకుని.. బస్సెక్కి నాన్న సభ్యత్వం తీసుకున్న బ్రిటిష్-అమెరికన్ గ్రంథాలయాలకు వెళ్లేది. ఆడపిల్ల అనే ఆంక్షలూ, ఆచారాల మధ్య పెరిగిన ఆమె 'స్కూలు వయసులో అప్రకటిత, అలిఖిత వివక్షను చవిచూశా' అంటారామె. 'స్కూలు వయసులో ఓసారి 'తూ చీజ్ బడీహై మస్త్ మస్త్' అని పాడుతూ ఉంటే నాన్న నన్ను మోకాళ్ల మీద మూడుగంటలు నిలబెట్టారు. అసు నేనేం తప్పు చేశానో అర్థం కాలేదు. ఇంత పెద్ద శిక్ష నాకెందుకు విధించారని ఎంత ఆలోచించినా తట్టలేదు. ఆ కట్టుబాట్లు మొదట నన్ను కట్టడి చేసినా.. వాటి నుంచి బయటపడి ఉన్నతస్థాయిలో నిలబడే స్థైర్యాన్నిచ్చాయి. ఇందుకు మా అమ్మమ్మ బృహదా వెంకట్రామన్ కూడా ఓ స్ఫూర్తి. కుష్ఠువ్యాధి నిర్మూలన, వితంతు వివాహాల గురించి మాట్లాడాలంటే భయపడే కాలంలోనే.. ఆవిడ వాటికోసం పోరాడారు. అదంతా తెలిసి నేను జర్నలిస్ట్ కావాలనుకున్నా' అంటారామె. అయితే ఆ రోజుల్లో వసంత్‌కుంజ్ ప్రాంతంలో ఓ మహిళా జర్నలిస్టుని దుండగులు కాల్చి చంపిన సంఘటన నిష్ఠా ఆశలపై నీళ్ల చల్లింది. ఆడపిల్ల కాబట్టే అలా జరిగిందని భయపడ్డ తన తల్లిదండ్రులు తనకి ఏ మాత్రం ఇష్టం లేని ఆర్థికశాస్త్రం చదివించారు. తర్వాత్తర్వాత కూడా పనిచేసే చోట, సమాజంలోనూ ఇలాంటి సంఘటనలెన్నో గమనించారామె. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి బ్యాచిలర్స్, యూకెలోని నాటింగ్‌హామ్ విశ్వవిద్యాయలం నుంచి ఇంటర్నేషనల్ బిజినెస్ మాస్టర్స్ చేశారామె.

**దక్షిణాసియా మహిళల సాధికారత కోసం ...** ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్‌ల పరిమాణం నుంచి ఆడపిల్లల ట్రౌజర్లకు ప్యాకెట్లు ఇవ్వకపోవడం వరకూ ఎన్నో విషయాలను గుర్తించారు. మరోపక్క ఈ తరహా అంశాలపై తన పోరాటం సాగిస్తూనే.. కేపీఎంజీ, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ వంటి ప్రముఖ సంస్థల్లో ఆర్థికవేత్తగా పనిచేశారు. తర్వాత యూఎన్ రెసిడెంట్ కోఆర్డినేటర్‌కి ప్రైవేట్ సెక్టార్ అడ్వైజర్‌గా నియమితురాలయ్యారు. తైమూర్ లెస్టే దేశంలోని యూఎస్ ఉమెన్ కార్యాలయానికి ఇప్పుడు నిష్ఠా అధిపతి. లింగ సమానత్వాన్ని, మహిళా సాధికారతనూ సాధించడానికి 2021 సెప్టెంబర్‌లో ఈ పదవిలో నియమితురాలయ్యారు. అంతకుముందు ఇక్కడ డిప్యూటీ కంట్రీ రిప్రజెంటివ్‌గానూ పనిచేశారు. 193 దేశాల్లో యూఎన్ మహిళల కోసం నిర్వహిస్తోన్న కార్యాలయానికి బాధ్యత వహించిన అతి చిన్న వయస్కురాలు. తర్వాత దక్షిణాసియాలో మహిళా సాధికారత, భవిష్యత్తు అవకాశాలను మెరుగుపరచడానికి వివిధ కార్యక్రమాలెన్నో చేపడుతున్నారు. ఆమె సుదీర్ఘ కెరియర్‌లో ఇండియా, భూటాన్, మాల్దీవులు, శ్రీలంక.. వంటి దేశాల్లో యూఎన్ మహిళా కార్యాలయాల నిర్వహణలో కీలక బాధ్యతలు చేపట్టారు. చిన్నప్పుడు నాకు ఎదురైన ఎన్నో ప్రశ్నలకు తర్వాత కాలమే సమాధానం చెప్పింది. ఆ పరిస్థితి మరెవరికీ రాకూడదనే నా తాపత్రయం' అని చెబుతారు నిష్ఠా. ❑

# ఈ ఆహారంతో మేని మెరుపు



చర్మ సంరక్షణ అంటే కేవలం సౌం దర్య ఉత్పత్తులు వాడడం మాత్రమే కాదు. పోషకాహారానికీ ప్రాధాన్యమివ్వాలి. అప్పుడే అందంగా, యవ్వనంగా కనిపిచచ్చు. అసలు చర్మ ఆరోగ్యం కోసం ఎలాంటి పదార్థాలు తీసుకోవాలో చూద్దాం..

**చేపలు..** చేపల్లో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు ఎక్కువ. తరచూ చేపలు తినడం చర్మానికి ఎంతో మంచిది. మృతకణాలు తొలగిపోయి కొత్త కణాలు ఏర్పడతాయి.

**డార్క్ చాక్లెట్..** డార్క్ చాక్లెట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చార్మన్ని మెరిపించి, మృదుత్వాన్ని అందిస్తాయి.

**గ్రీన్ టీ..** అందాన్ని కాపాడుకోవాలనుకునే వారు మామూలు టీ, కాఫీల కంటే గ్రీన్‌టీకి ప్రాధాన్యమివ్వాలి. ఈ టీలో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు యాంటీ ఏజింగ్ కారకాలుం టాయి. ప్రతిరోజూ కనీసం మూడు కప్పులైనా గ్రీన్ టీ తీసుకుంటే శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి. చర్మం యవ్వనంగా కనిపిస్తుంది.



**బాదం ...** బాదం పప్పులో విటమిన్ 'ఇ' పుష్కలంగా లభిస్తుంది. రోజూ కొన్ని బాదం గింజల్ని తీసుకు న్నట ్లయితే చర్మం ఆరోగ్యంగా మారుతుంది. వయసు పైబడిన ఛాయలు త్వరగా దరిచేరవు.

**పాలకూర :** పాలకూరలో ఖనిజాలు, విటమిన్లు ఎక్కువ. ఇవన్నీ ఆరోగ్యానికి మేలు చేయడంతోపాటు చర్మాన్ని మెరిపిస్తాయి. అందుకే వారంలో మూడు నాలుగు సార్లు తపాలకూరను తీసుకోవడానికి ప్రాధాన్య మివ్వాలి. ❑



# చీరకు తగ్గ అందమైన జడ

దుస్తులకు తగ్గట్టు నగలు, చెప్పులు, బ్యాగ్ అన్నీ మ్యాచ్ అయ్యేలా చూసుకోవడం ఇప్పుడు మామూలైంది. పూలజడ విషయంలో మాత్రం ఆ సంప్రదాయాన్ని ఎందుకు వదలాలనుకున్నారీ తరం అమ్మాయిలు. అందుకే చీరకు తగ్గ వేణీలూ, పూలజడలను తయారు చేయించుకుంటున్నారిలా. పెళ్లికూతుళ్లనూ ఆకర్షిస్తున్న ఈ ఫ్యాషన్ మీకెలా తోచింది మరి?


















**చెలి చిట్కా**

చాలా కాలంపాటు టప్పర్‌వేర్ వాటిని వాడకపోతే ఒకరకమైన వాసన వస్తాయి కదా! ఈసారి వాటిలో వార్తాపత్రికల్ని ఉండగా చుట్టి పక్కపెట్టిండి. తిరిగి వాడుకునేప్పుడు ఈ సమస్య రాదు.

## ఆరోగ్య భాగ్యం

# బుద్ధిమాంద్యత-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

గర్భధారణలో రక్తపోటు, డయాబెటిస్, ప్రసవానికి ముందు సంభవించే రక్తస్రావాలు, మావి సంబంధిత ఇబ్బందులు, గుండె, కిడ్నీ, ఫిట్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే గర్భిణీల్లో గర్భధారణ సమయంలో పిండంపై ఏర్పడే దుష్ఫలితాల వల్ల పిల్లల్లో బుద్ధి మాంద్యత ఏర్పడే అవకాశం ఉంది. ప్రసవ సమయంలో కాన్పు కష్టంగా కావడం, నెలలు నిండకుండా కాన్పు కావడం, పుట్టిన బిడ్డ తక్కువ బరువుండడం, పుట్టుకలో ఊపిరాడకపోవడం, వయస్సుకు తగిన ఎదుగుదల లేకపోవడం, తక్కువ బరువుండడం వంటి లోపాలున్న వారిలో బుద్ధిమాంద్యత వచ్చే అవకాశాలున్నాయి.

**పిల్లల వ్యాధులు-** మెదడుకు అంటువ్యాధులు రావడం, మెనింజైటిస్, మెదడు వాపు, క్షయ, ఆక్సిడెంట్స్ కోరింతదగ్గు, మీజిల్స్, థైరాయిడ్ లోపం, గ్రోత్ హార్మోన్ లోపం, లెడ్‌పాయిజనింగ్, పోషకాహార లోపాలు, ఫిట్స్, తలకుగాయాలు కావడం ముఖ్యమైనవి

**నివారణ :** పిల్లలకి వినికిడి, దృష్టిలోపాలు, ఆటిజం, డిప్రెషన్, స్కిజోఫ్రెనియా వంటి సమస్యలున్నప్పుడు బుద్ధి మాంద్యతకు గురైన వారిగా తప్పుగా నిర్ధారించే అవకాశం ఉంది. కాబట్టి రోగి చరిత్ర కుటుంబ చరిత్ర, రోగిని శారీరక, మానసిక స్థితిని పరీక్షించడం, ఐ.క్యూ టెస్ట్, ఇంటర్వ్యూ, ఎమ్ఆర్ఐ, సిటి స్కాన్, ఇఇజి ద్వారా బుద్ధి మాంద్యతని స్థాయిని నిర్ధారించవచ్చు. అసంపూర్ణ మానసిక వికాసం కల్గిన వీరిని పూర్తిగా నయం చేయలేము. కొంత వరకు ఆరికట్టవచ్చు. వీరికి మెడికల్, సైకలాజికల్ సర్వీసెస్ అవసరం. పేరెంట్స్ కౌన్సిలింగ్ ముఖ్యం. ఎర్లీ డిటెక్షన్ గర్భిణీలు తగిన జాగ్రత్తలు తీసుకోవడం, హాస్పిటల్‌లోనే కాన్పు కావడం మంచిది. మేనరికాలు చేసుకోకపోవడం మంచిది. వైద్య సలహా లేకుండా ఇష్టం వచ్చినట్లు మందులు, మూఢాచారాలు పాటించడం పిల్లలను గర్భిణీలు చేయరాదు. 18 సంవత్సరాల లోపు, 35 సంవత్సరాల తర్వాత గర్భం ధరిస్తే జన్యు పరమైన లోపాలు కల్గే అవకాశం ఉంది. పిల్లల్లో ప్రాణాంతక వ్యాధులు రాకుండా వాక్సిన్స్ వేయించాలి. గర్భిణీలు, పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా చూడాలి. పిల్లలు పుట్టిన తర్వాత సాధ్యమైనంత వరకు తల్లిపాలు ఇవ్వడం మంచిది. బుద్ధిమాంద్యతను తగ్గంచే మందులు లేవు. కాని వీరిలో ఉన్న కొద్దిపాటి తెలివితేటల్ని, ఎదుగుదల లోపాలు, సమర్థతను పూర్తిస్థాయిలో ఉపయోగించుకు నేలా తల్లిదండ్రులకి, పిల్లలకి శిక్షణ ఇప్పించాలి.

సెల్ఫ్ ట్రెనింగ్, సోషల్ , ప్రాక్టికల్ స్కిల్స్‌డెవ లప్ చేయాలి. స్పీచ్ థిరపీ, వొకేషనల్ ట్రెనింగ్, టాయిలెట్ ట్రైనింగ్, తినడం, దుస్తులు వేసుకోవ డంలో ట్రైనింగ్, వారి ఫీలింగ్స్, ఎమోషన్, తెలివితేటలు బట్టి సంజ్ఞ ల ద్వారా, చిన్న పదాల ద్వారా ట్రెనింగ్ ఇవ్వాలి. ఇంట్లో ప్రత్యేక కేర్ అవసరం. వ్యక్తి గతంగా ఫ్యామిలీ అటాచ్‌మెంట్ అవసరం. వారి పనులు వారు స్వంతంగా చేసుకునేలా తీర్చి దిద్దాలి. మాట్లాడడం, చదువులో ప్రోత్సహించాలి. వీరికి ప్రత్యేక శిక్షణ ఇచ్చే సంస్థలు, స్కూల్స్ ఉన్నాయి. బుద్ధి మాంద్యత గల పిల్లల్ని వారిస్థాయిని బట్టి శ్రద్ధ, సరైన శిక్షణ, చికిత్స అందించడంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల సహకారం, నిపుణులైన వారి సలహాలు చాలా అవసరం.

బుద్ధిమాంద్యత గల వారిలో ప్రవర్తన లోపాలు- దుడుకు స్వభావం ఆటిజం, ఎడిహెచ్‌డి, స్కిజోఫ్రెనియా, తలబాదుకోవడం, తమనుతాముగాయపరుచుకోవడం, కొట్టడం వంటివి లేకుండా తగిన చికిత్స అవసరం.

**హోమియోచికిత్స :** బైరాటకార్బ్ : మెడనిలబెట్టడం, కూర్చోవడం, పళ్ళు రావడం, నడక, మాటలు అన్నీ ఆలస్యం గా వస్తాయి. మెడలో గ్రంథులు వాచి ఉంటాయి. తరుచు జలుబుచేస్తుంది. పాదాల్లో దుర్వాసన గల చెమటలు ఎవరితో కలవక దాక్కొంటారు. పాలు పడవు జ్వరం ఫిట్స్ వస్తాయి. మల బద్ధకం, విరేచనాలు తరుచు వస్తుంటాయి.

**అయోడం :** వారసత్వ లోపాలుంటాయి. వంశంలో టి.బి.సిఫిలిస్, బుద్ధిమాంద్యత ఉంటుంది. మేనరికాలు చేసుకున్నవారి పిల్లలు బుద్ధిమాంద్యతతో శరీరం ఎండుకుపోయి గ్రంథులు వాచి ఉంటాయి. వెర్రిగా తిన్నా ఒంటికి పట్టదు.

**లైకోపొడియం :** కొత్తచోటన్నా, కొత్తమనుషులన్నా స్కూల్‌అన్నా భయం. వారి వస్తువులు ఎవ్వరికి ఇవ్వరు. కోపం, చిరాకు, ఎవ్వరిలో కలవరు. శారీరకంగా మానసికగ్గా బలహీనంగా ఉంటారు. నాడీమండల వ్యాధులు, లివర్ వ్యాధులు, బిహేవియర్ లోపాలుంటాయి. ఇవేగాక ట్యూబల్‌కులినం, గయస్యామస్, కాల్కేరియాఫాస్, సైలీషియా, ఆర్జెంటం నైట్రికం, ఎబ్రోటినం మందుల్ని లక్షణాల్ని బట్టి వైద్య పర్యవేక్షణలో దీర్ఘకాలం పాటు వాడాల్సి ఉంటుంది.

**కాత్కారియాకార్బ్ :** పిల్లలు చూడటానికి బొద్దుగా ఉంటారు. తల పొట్టపెద్దగా ఉండి అధిక చెమటలు, దంతాలు, నడక ఆలస్యం అవుతుంది. ❑



# వంటిల్లు సర్దుతున్నారా?

ఎంత పొందిగ్గా పెట్టుకున్నా.. వంటిల్లు మాత్రం త్వరగా గజిబిజిగా మారిపోతుంది. అన్నీ వంటింటి గట్టుపైకే చేరతాయి. చూడ్డానికీ చిరాకు. ఈ సారి ఇలా సర్ది చూడండీ.



- ముందు ర్యాకుల్లో ఉన్న వన్నీ బయట పెట్టేయండి. ఆశ్చర్య పోకండి. సర్దడ లో మొదటి దశ ఏమున్నాయో తెలుసుకోవడమే. అలా తెలియాలంటే అన్నీ కళ్ల ముందుకు రావాల్సిందే. ర్యాకులన్నీ శుభ్రం చేసుకున్నాక. సామానంతటినీ అత్యవసరం. అవసరం తక్కువ అవసరంగా విభజించుకోండి.
- సరుకుల ప్యాకెట్లు వగైరా ఉంటే డబ్బాలోకి చేర్చేయండి. గడువు ముగిసినవి పడేయండి. బయటకు తీసిన బ్యాటరీలు సహా అన్నీ పనిచేస్తున్నాయి అనిపిస్తేనే ఉంచండి.
- అత్యవసరం అన్నవి త్వరగా అందేలా, తీసుకోవడానికి అనువుగా ఉండే చోట ఉంచండి. అవసరం అన్నవాటిలోనూ ఎక్కువ ఉంటే రెండు, మూడు దగ్గరకొని మిగతావి కదిలించని ప్రదేశంలో మూలగా ఉంచండి. ఒక తక్కువ అవసరం ఉన్నవి. అంటే ఎక్కువ మంది వచ్చినపుడు వండటానికి కావాల్సినవీ వగైరా వాటిని పైన పెట్టేయండి. ఇక కొన్నుం టాయి. వాడం, తీసెయ్యాలంటే మనసొప్పుదు వాడేలేదనిపిస్తే పక్కన పెట్టేయడమే మంచిది వీలైతే ఎవరికైనా ఇచ్చేయొచ్చు వేరే గదుల్లో పెట్టగలిగినవి. ఉదాహారణకు స్క్రూడ్రైవర్, కత్తెర లాంటి వాటిని స్థానాలు మారొచ్చు.
- సర్దేటప్పుడే ఖాళీ లేకుండా పెట్టద్దు. అప్పటికి ఒపంగ్గానే కపిస్తాయి. తిరిగి పెట్టేటప్పుడు తీసేటప్పుడే సమస్య కొద్దిరోజులకే మళ్లీ అంతా తందరగోళ స్థితే. కాబట్టి ముందుగానే ప్రతి అరలోనూ కొత్త స్థలం ఉండేలా చూసుకుంటే గజిబిజికి ఆస్కారం ఉండదు. ❑

# బ్రహ్మచర్య ప్రభావం



సంవర్తుడు బృహస్పతి తమ్ముడు, జ్ఞాని, మంచివాడు ఆ తమ్ముడంటే బృహస్పతికి అసూయ. సోదరుడు తెచ్చిపెట్టే ఉపద్రవాలకి తట్టుకోలేక సంవర్తుడు పిచ్చివాడిలా నటించేవాడు. ఇక్ష్వాకు వంశస్థుడైన మరుత్తు యాగం చేయదలచి బృహసత్పతిని ఆధ్వర్యం వహించమన్నాడు. ఆ యాగం చేస్తే మరుత్తు మహిమాన్వితుడవుతాడని బృహస్పతి ఒప్పుకోలేదు. సంవర్తుణ్ణి అడిగితే అంగీకరించాడు. బృహస్పతి అసూయతో రగిలిపోయి ఇంద్రుడి సాయం అడిగాడు. ఇంద్రుడు అగ్ని దేవుణ్ణి పిలిచి, మరత్తు యాగాన్ని అపమన్నాడు. అగ్ని తనవద్దకు రావటం చూసి మరుత్తు ఆనందనరవశుడై అర్ఘ్య, పాద్యాదులు సమర్పించాడు. అప్పుడు అగ్ని సంవర్తుణ్ణి వదిలిపెడతే బృహస్పతిని తీసుకొస్తానని ఆశపెట్టాడు. సంవర్తుడు అది తప్పని, ఇంకి కోపం తెప్పిస్తే కంటిమంటతో భస్మీపటలం చేస్తానన్నాడు. అగ్నిదేవుడు భయపడి మరుత్తు వెనుక దాక్కుని బయట పడ్డాడు. ఇంద్రుడది నమ్మలేదు. అప్పుడు అగ్ని బ్రహ్మచర్యానికి అంత మహత్తు ఉందని చెప్పాడు. ఇంద్రుడు సంవర్తుణ్ణి వదలమంటే అది మిత్రద్రోహం అవుతుందన్నాడు మరుత్తు. ఇంద్రుడు వజ్రాయుధం ప్రయోగించగా మరుత్తు భయపడి పోయాడు. సంవర్తుడు రాజుని ధైర్యంగా ఉండమని తన తపోబలాన్ని ప్రయోగించాడు. సంవర్తుడి బ్రహ్మచర్య వ్రతమహిమ వల్ల యుద్ధానికి సిద్ధపడిన ఇంద్రుడు కాస్తా శాంతించాడు. బ్రహ్మచర్యమే కాదు, ఏ నియమం అయినా నిష్ఠగా పాటిస్తే అపూర్వ ఫలితాన్నిస్తుందని తెలిపే ఉదంతమిది. ❑

ఆధ్యాత్మికం

# గుడ్డు తినడం లేదా ?



ప్రొటీన్లతో పాటు శరీరానికి కావాల్సిన పోషకాలెన్నో అందించే గుడ్లంటే కొందరు పిల్లలు మూతి ముడుస్తారు. బదులుగా ఏం పెట్టాలా అని తలపట్టుకుం టున్నారా? ఇదిగో వీటిని ప్రయత్నించ మంటున్నారు నిపుణులు.

**బ్రకలీ..** విటమిన్లు మినరల్స్, యాంటీ కాన్‌సడెంట్లు పుష్కలం. కొవ్వు, కెలోరీలూ తక్కువే అధిక ప్రొటీన్‌తోపాటు అదనంగా ఫొలేట్, మాంగనీస్, పొటాషియం, ఫాస్ఫరస్, కె,సి విటమిన్లు అందుతాయి. దీనిలోని గ్లుకోజినోలేట్స్ క్యాన్సర్‌కీ వ్యతిరేకంగా పోరాడతాయి.

**బఠాణి..** ఫైబర్, ప్రొటీన్‌తోపాటు మాంగనీస్, కాపర్, ఫాస్ఫరస్, జింక్, ఐరన్ అధిక మొత్తంలో అందుతాయి. స్నాక్స్, కూరలు ఏ రూపంలో తీసుకున్నా మంచిదే.

**స్వీట్‌కార్న్..** తక్కువ కొవ్వు, ఎక్కువ ప్రొటీన్ దీని ప్రత్యేకత. థయామిన్, సి, బి6 విటమిన్లు, ఫొలేట్, మెగ్నీషియం, ఫాస్ఫరస్ పుష్కలంగా లభిస్తాయి. ఉడకబెట్టి.. కాస్త ఉప్పు, మిరియాల పొడి చలి ఇవ్వొచ్చు. సూవ్వులు, శాండ్‌విచ్‌ల్లో పెట్టిచ్చినా చక్కగా తినేస్తారు.

**క్యాలిఫ్లవర్, పాలకూర..** ప్రొటీన్లతోపాటు శరీరానికి అవసరమైన అమైనో యాసిడ్లు పుష్కలంగా లభిస్తాయి. ఎ,సి,కె విటమిన్లు రోగ నిరోధకతను పెంచుతూనే కంటి ఆరోగ్యాన్నీ సంరక్షిస్తాయి.

# ముగిసిన టీమిండియా తొలి ఇన్నింగ్స్

## 296 పరుగులకు ఆలౌట్



**లండన్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో టీమిండియా తొలి ఇన్నింగ్స్ పోరాటం ముగిసింది. ఐదు వికెట్ల నష్టానికి 151 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో మూడోరోజు ఆటను కొనసాగించిన టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 296 పరుగులకే కుప్పకూలింది. అజింక్యా రహానె 129 బంతుల్లో 11 ఫోర్లు సిక్స్‌తో 89 పరుగులుచేసాడు. శార్దూల్ ఠాకూర్ 109 బంతుల్లో ఆరుఫోర్లతో 51పరుగులుచేసిఅర్ధసెంచరీలతో జట్టును ఆదుకోగా రవీంద్రజడేజా 51 బంతుల్లో ఏడుఫోర్లు, సిక్స్‌తో 48 విలువైన పరుగులుచేసాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో ప్యాట్‌కమిన్స్ మూడు వికెట్లు తీయగా మిచెల్‌స్టార్క్, స్కాట్ బోలాండ్, కామెరూన్‌గ్రీన్ రెండేసి వికెట్లుతీసాడు. నాథన్ లయన్ ఒక వికెట్‌తీసాడు. మూడో రోజు ఆట రెండో బంతికే ఓవర్‌నైట్ బ్యాటర్‌కెఎస్‌భరత్ ఐదు పరుగుకే ఔట్ అయ్యాడు. బోలాండ్ వేసిన బంతికి భరత్‌క్రీజులో నిలబడలేక క్లీన్‌బౌల్డ్ అయ్యాడు.


అనంతరం క్రీజులోకి వచ్చిన శార్దూల్‌ఠాకూర్‌తోకలిసి అజింక్యా రహానె ఇన్నింగ్స్ ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో ఆతను 92 బంతుల్లో అర్థసెంచరీపూర్తిచేసు కున్నాడు. రో ఎండ్‌లో శార్దూల్‌ఠాకూర్ కూడా అద్భుతంగా బ్యాటింగ్ చేయడంతో టీమిండియా 260/6 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కువెళ్లింది. రెండో సెషన్‌ప్రారంభంలోనే రహానెను కామెరూన్‌గ్రీన్ స్టన్నింగ్ క్యాచ్‌సాయంతో కమిన్స్ పెవిలియన్‌కు చేర్చాడు. దాంతో ఏడో వికెట్‌కు నమోదయిన 109 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత క్రీజులోకి వచ్చిన ఉమేస్ యాదవ్‌ను ఐదు పరుగులతోనే కమిన్స్ బౌల్డ్‌చేయగా మహ్మద్ షమీ సాయంతో శార్దూల్‌ఠాకూర్ 108 బంతుల్లో అర్థసెంచరీ పూర్తిచేసుకున్నాడు.



## టీమిండియా ఆపద్బాంధవుడు రహానె

**లండన్:** టీమిండియా స్టార్ అజింక్యా రహానె టెస్టు పునరాగమనం ఘనంగా చాటాడు. సుమారు 512 రోజుల తర్వాత నేరుగా డబ్ల్యుటిసి ఫైనల్‌ద్వారా టెస్టు ఆడుతున్న రహానె అద్భుత ఇన్నింగ్స్‌తో మెరిసాడు. ఆస్ట్రేలియాతో డబ్ల్యుటిసి ఫైనల్‌లో టీమిండియా కష్టకాలం ఎదుర్కొంటున్న సమయంలో రహానె ఆపద్బాందవుడి పాత్రపోషిస్తూ సూపర్‌ఫిఫ్టీతో మెరిసాడు. ఆసీస్ పేసర్ల ధాటికి బ్యాటింగ్‌చేయడానికి ప్రతికూలంగా ఉన్న పరిస్థితుల్లో రహానె 92 బంతుల్లో అర్థసెంచరీ మార్క్‌సాధించాడు. రహానె టెస్టు కెరీర్‌లో ఇది 26వ అర్థశతకం. ఈక్రమంలోనే అజింక్యా రహానె టీమిండియా తరపున డబ్ల్యుటిసి ఫైనల్‌లో అర్థసెంచరీ నమోదుచేసిన తొలి ఆటగాడిగానిలిచాడు. 2021లో టీమిండియా కివీస్‌తో తొలి డబ్ల్యుటిసి ఫైనల్ ఆడినప్పటికీ ఆ మ్యాచ్‌లో ఒక్కభారత్ బ్యాటర్‌కూడా అర్థసెంచరీ అందుకోలేకపోయాడు. అప్పటి మ్యాచ్‌లోనూ రహానె 49 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలవడం విశేషం. తాజాగా ఆసీస్‌తో జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్‌లోనూ టీమిండియా బ్యాటింగ్ లైనప్ కుదేలయినా రహానె ఒక్కడే ఒంటరిపోరాటంచేస్తూ టీమిండియాకు రక్షణగా నిలిచాడు. ఐపిఎల్‌లో సిఎస్కేతరపున మంచి ప్రదర్శనతో ఆకట్టుకున్న రహానె అదే ఫామ్‌ను ఇక్కడా కంటిన్యూచేస్తున్నాడు. టి20ల్లో తన వేగవంతమైన ఆటతో అలరించిన రహానె టెస్టులకు వచ్చేసరికి తనలోని టెస్టు స్పెషలిస్టును బైటికి తీసాడు. అలాగే టెస్ట్ మ్యాచ్‌ల్లో ఐదువేల పరుగులుతీసిన క్రికెటర్‌గా అజింక్యా రికార్డుసాధించాడు. తన కెరీర్‌లో 83వ టెస్టు ఆడుతున్న రహానె 49.70 సగటుతో 5020 పరుగులుచేసాడు. ఈ ఘనతసాధించిన 13వ భారత క్రికెటర్ అజింక్య రహానె.టెస్టుల్లో 12 సెంచరీలు చేయగా సెంచరీచేసిన ఏ టెస్టులోనూ భారత్ ఓడిపోలేదని తెలుస్తోంది.

## లబుషేన్ మత్తు వదిలించిన సిరాజ్



**లండన్:** టీమిండియా, ఆస్ట్రేలియా జట్లమధ్య జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్‌లో లబుషేన్‌కు నిద్రమత్తు వదిలించాడు మన పేసర్ మహ్మద్‌సిరాజ్. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్‌కు 173 పరుగులు ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లోనే ఫీల్డింగ్‌చేసి అలిసిపోయిన లబుషేన్ డ్రెస్సింగ్‌రూమ్‌లో కునుకు తీసాడు. కూర్చున్న కుర్చీలోనే రిలాక్స్ అయ్యాడు. కళ్లుమూసుకు పోతుండటంతో చిన్నకునుకు తీసాడు. కానీ సిరాజ్ లబుషేన్ మత్తును వదిలించాడు. మైదానంలో సిరాజ్ డేవిడ్ వార్నర్‌ను ఔట్‌చేసాడు. ఇన్నింగ్స్ మూడో ఓవర్ సిరాజ్ వేసాడు. ఆ ఓవర్‌మూడో బంతిని వార్నర్ ఫ్లిక్‌చేసే క్రమంలో బ్యాట్ ఎడ్జ్ తాకి కీపర్‌భరత్‌చేతుల్లోపడింది. నిద్రకళ్లతోనే చూసిన లబుషేన్ వార్నర్ ఔట్ అయ్యాడని తెలియ గానే ఉలిక్కిపడి లేచాడు. మంచిగా రెస్టుతీసుకుందామనుకుంటే సిరాజ్ మొత్తం మత్తు వదిలించాడు. వార్నర్ తర్వాత క్రీజులోకి వచ్చిన లబుషేన్ నిద్రమత్తును సిరాజ్ తన బౌలింగ్‌తో పూర్తిగా వదిలించాడు. అదే ఓవర్‌లో ఐదో బంతిని సిరాజ్ బౌన్సర్ వేసాడు. లబుషేన్ ఫ్రంట్‌ఫుట్ వచ్చి షాట్ ఆడే క్రమంలో విఫలం అయ్యాడు. అంతే బంతి వేగంగావచ్చి వేలుకు బలంగాతాకింది. ఆదెబ్బకు బ్యాట్ వదిలేసి లబుషేన్ నొప్పితో విలవిల్లాడాడు. కొన్ని సెకన్లముందు ఉన్న నిద్రమత్తును సిరాజ్‌పూర్తిగా వదిలించాడని నెటిజన్లు జోకులు పేల్చారు.

## ఫ్రెంచ్ ఓపెన్‌లో ఫైనల్‌కు ముకోవా



పారిస్: చెక్‌రిపబ్లిక్‌కు చెందిన అన్‌సీడెడ్ క్రీడాకారిణి కరోలినా ముకోవా ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో ఫైనల్‌లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్ తొలతి సెమీఫైనల్‌లో ప్రపంచ 43వ ర్యాంకర్ ముకోవా 7-6(7-5),6-7(5/7),7-5 స్కోరుతో ప్రపంచ రెండో ర్యాంకర్ రెండో సీడ్ బెలారస్ క్రీడాకారిని సబలెంకాపై సంచలన విజయం సాధించింది. తన కెరీర్‌లో 17వ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆడుతునన 26 ఏళ్ల ముకోవా తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ఫైనల్ బెర్త్‌ను ఖరారుచేసుకుంది. సబలెంకాతో మూడు గంటల 13 నిమిషాలపాటు సెమీఫైనల్ పోరులో నిర్ణాయక మూడోసెట్‌లో ముకోవా 2-5 స్కోరువద్ద తన సీరిస్‌లో 30-40 పాయింట్లవద్ద ఓటమి ముంగిట నిలతిచింది. ఈ కీలక తరుణంలో ముకోవా ఫోర్‌హ్యాండ్ విన్నర్‌తో 40-40తో సమం చేసింది. అనంతరం సబలెంకా రెండు అనవసర తప్పిదాలుచేయడంతోముకోవా తన సర్వీస్‌ను నిలబెట్టుకుంది. అనంతరం సబలెంకా తన సర్వీస్‌ను బ్రేక్‌చేసింది. ముకోవా తన సర్వీస్‌ను కాపాడుకు 5-5 స్కోరుతో సమంచేసింది. 11వ గేమ్‌లో సబలెంకా సర్వీస్‌ను మళ్లీబ్రేక్‌చేసిన ముకోవా 12వ గేమ్‌లో తన సర్వీస్‌ను నిలబెట్టుకుని సెట్‌తోపాటు చిరస్మరణీయ విజయం దక్కించుకుంది. రెండో సెమీఫైనల్‌లో డిఫెండింగ్ చాంపియన్ టాప్‌సీడ్ ఇగా స్వియాటెక్‌తో, 14వ సీడ్‌బీట్రిజ్ హదాద్‌మయా బ్రెజిల్‌క్రీడాకాటిణిపై గెలిచి మూడోసారి ఫైనల్‌లోకి ప్రవేశించింది. 2020, 2022లలో విజేతగా నిలిచిన స్వియాటెక్ శనివారం జరిగే ఫైనల్‌లోముకోవాతో తలపడుతుంది.



## ఇంటివాడైన యువపేసర్ ప్రసిద్‌కృష్ణ

**బెంగళూరు:** టీమిండియా యువపేసర్ ప్రసిద్‌కృష్ణ ఇంటివాడయ్యాడు. ఇరుకుటుంబాల సభ్యులు, పరిమితఅతిథుల మధ్య దక్షిణాది సాంప్రదాయం ప్రకారం వివాహంచేసుకున్నాడు. తన స్నేహితురాలు రచనాకృష్ణను ప్రసిద్ వివాహంచేసుకున్నాడు. ఇటీవలే హాల్దీ వేడుకను ఈ జంట ఘనంగా జరుపుకుంది. ప్రసిద్ భార్య పేరు రచనాకృష్ణ. ఈమె సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్‌మేనేజర్‌గా అమెరికాలోపనిచేస్తున్నట్లు సమాచారం. ఈ వివాహ వేడుకకు పలువురు భారత క్రికెటర్లు హాజరయ్యారు. జస్ప్రీత్‌బుమ్రా, శ్రేయస్ అయ్యర్, మయాంక్ అగర్వాల్, కృష్ణప్పగౌతమ్‌సహా పలువురు ఆటగాళ్లు ప్రసిద్‌పెళ్లికి హాజరయ్యారు. కర్ణాటకకు చెందిన 27 ఏళ్ల ప్రసిద్‌కృష్ణ. 2021లో టీమిండియా తరపున వన్డేల్లో అరంగేట్రంచేసాడు. ఇప్పటివరకూ 14 మ్యాచ్‌లు ఆడి 5.32 సగటుతో 25 వికెట్లు తీసాడు. దేశవాళీ సీజన్లఓ అద్భుత ప్రదర్శన చూపించిన ఈపేసర్ ఐపిఎల్‌లోనూ రాణించాడు. 2018లో కోల్‌కత్తానైట్‌రైడర్స్ తరపున లీగ్‌లోకి అడుగుపెట్టాడు. ముంబయి ఇండియన్స్‌తోజరిగిన ఆ మ్యాచ్‌లో నాలుగుఓవర్లువేసి వికెట్‌లు ఏమీ తీయకుండా 39 పరుగులు ఇచ్చాడు. ఐపిఎల్‌లోప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఐపిఎల్ 2023 సీజన్‌కు గాయం కారణంగా దూరం అయ్యాడు. ఐపిఎల్‌లోమొత్తంగా 51 మ్యాచ్‌లాడిన ప్రసిద్ 49 వికెట్లు తీసాడు.

## ఐసిసి టోర్నీల్లో భారత్‌కు లోపించిన ధైర్యం: హార్భజన్‌సింగ్

**లండన్:** టీమిండియాలో ఐసిసి టోర్నీలను సాధించే ధైర్యం లోపించిందని టర్బోనేటర్ హార్భజన్‌సింగ్ అన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్స్‌కు నలుగురుపేసర్లతో బరిలోకి దిగడం కొంచెం ఎక్కువచేసినట్లయిందన్నాడు. నైపుణ్యం లేకపోవడం అనేప్రశ్నేలేదు. ఎన్నికీలక మ్యాచ్‌లు ఆడితే అంతగా మెరుగవుతారు. ఈ పెద్దమ్యాచ్‌ల్లో మరింత స్వేఛ్ఛగా ఆడాలని భావిస్తున్నా. భారత్‌జట్టు ఒత్తిడికి గురైందని, పలితం కోసం ఆలోచించకుండా మన ఆటగాళ్లు స్వేఛ్ఛగా ఆడాలని సూచించాడు. ప్రస్తుతం హార్భజన్ డబ్ల్యుటిసి ఫైనల్స్‌లో వాఖ్యాతగా ఉన్నాడు. 2013 తర్వాత ఐసిసిట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌ల్లో విజయం అందుకోలేకపోతున్న భారత్ ఈమ్యాచ్‌లో మొదటినుంచే రక్షణలో పడింది. అత్యంత నాణ్యమైన పేసర్లధాటికి భారత్ టాపార్డర్ కుప్పకూలడంతో మ్యాచ్‌పై ఆసీస్‌కు బలమైన పట్టు లభించింది. ఆస్ట్రేలియాకు 469 పరుగులభారీ స్కోరు ఇచ్చిన భారత్ అనంతరం తొలి ఇన్నింగ్స్‌లో రెండోరోజు ఆట చివరికి 151/5తోనే నిలిచింది. టాపార్డర్ వైఫల్యంతో ఒకదశలో పీకల్లోతు కష్టాల్లోపట్ట జట్టును జడేజా రహానె,శార్ధూల్ ఠాకూర్‌లు ఆదుకున్నారు.

# టాప్ ఎగ్జిక్యూటివ్‌ల జీతాల పెంపు

**ముంబై, జూన్ 9:** దేశంలోని టాప్ ఐటి సేవల కంపెనీల్లో పనిచేస్తున్న అనేక మంది ఉద్యోగులు జీతాల పెంపు కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో దిగ్గజ సంస్థ టిసిఎస్ కంపెనీలోని టాప్ ఎగ్జిక్యూటివ్‌ల కోసం జీతం స్కేల్ వివరాలను స్టాక్ మార్కెట్ ఫైలింగ్స్‌లో వెల్లడించింది. ఒకపక్క ఐటి కంపెనీలకు కీలకమైన అమెరికా, యూరప్ మార్కెట్లలోని ఆర్థిక పరిస్థితులు దిగజారుతున్న తరుణంలో ఈ సంవత్సరం జీతాల పెంపులు సాధారణం కంటే తక్కువగా ఉండొచ్చని పరిశ్రమ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే మరోపక్క కంపెనీలో పెద్ద స్థానాల్లో పనిచేసే ఉద్యోగులకు మాత్రం టిసిఎస్ యాజమాన్యం వేతనాలను భారీగా పెంచిందని వెల్లడైంది. ఇన్ఫోసిస్ ఇటీవల విడుదల చేసిన వార్షిక నివేదికలో ఇన్ఫోసిస్ సిఇఒ సలీల్ పారిఖ్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో తన వార్షిక వేతనాన్ని 21శాతం తగ్గించి రూ.56.4 కోట్లకు తగ్గించారు. 2022 ఆర్థిక సంవత్సరంలో సలీల్ పారిఖ్ 71 కోట్ల రూపాయల వేతనం పొందడం విశేషం. ఇటీవల టిసిఎస్ మాజీ సిఇఒ రాజేష్ గోపీనాథన్ మార్చి మధ్యలో తన రాజీనామాను ప్రకటించారు. ఆయన స్థానంలో కె కార్తివాసన్ జూన్ 1 నుంచి బాధ్యతలు చేపట్టారు. అయితే గత సిఇఒ రాజేష్ గోపీనాథన్ 2023 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.30 కోట్ల వేతనాన్ని అందుకున్నారు. ఇది అంతకు ముందు యేడాది జీతం రూ.25.76 కోట్లతో పోలిస్తే దాదాపు 13 శాతం అధికం. గోపీనాథన్ జీతం రూ.1.73 కోట్లు, అలవెన్సులు ఇతరాలు రూ.2.43 కోట్లు, కమీషన్ రూపంలో దాదాపు రూ.25 కోట్లను అందుకున్నారు. వీటన్నింటితో కలిపి వార్షిక వేతనం రూ.30 కోట్ల ప్యాకేజీని పొందారు. అలాగే టిసిఎస్‌కూ ఎన్ గణపతి సుబ్రమణ్యం 2023లో రూ.24 కోట్లను జీతంగా పొందుతున్నారు. ఇది గతంలో ఆయన పొందిన వేతనం కంటే ఎక్కువ కాగా దీనిని దాదాపు 19.50 కోట్లను కమిషన్ రూపంలో అందుకుంటున్నారు. 2017లో రాజేష్ గోపీనాథన్ వేతనం కేవలం రూ.13.37కోట్లు మాత్రమే. చివరిగా ఆయన 120 శాతం అధిక వేతనాన్ని పొందారు.




## నిధుల కోసం ఎస్‌బిఐ మెగా వేట..

**న్యూఢిల్లీ, జూన్ 9:** గత యేడాదిగా రిజర్వ్ బ్యాంకు దేశంలో వడ్డీ రేట్లను పెంచడం బ్యాంకులకు కొంత మేర ఇబ్బందులను కలిగిస్తోంది. ఈ చర్య వారి వద్ద ఉండే లిక్విడిటీని దెబ్బతీసింది. ఈ క్రమంలో అనేక బ్యాంకులు తమ మూలధన అవసరాల కోసం నిధుల వేటలోపడ్డాయి. అప్రమత్తమైన దేశీయ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంకు తన అవసరాల కోసం నిధుల సమీకరణకు ప్లాన్ చేస్తోంది. ఈ క్రమంలో 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ ప్లేస్‌మెంట్ పద్ధతిలో డెట్ ఇన్‌స్ట్రుమెంట్ల జారీ ద్వారా రూ.50వేల కోట్ల వరకు నిధుల సమీకరించాలని నిర్ణయించింది. తాజాగా బ్యాంకు బోర్డ్ కూడా ఇందుకు ఆమోదం తెలిపింది. అయితే ఇవి భారత ప్రభుత్వ ఆమోదానికి లోబడి ఉంటుందని స్టాక్ ఎక్ఛేంజీకి అందించిన వివరాల్లో వెల్లడించింది. శుక్రవారం ఎస్‌బిఐ స్టాక్ ఎన్‌ఎస్‌ఇలో 1.69 శాతం తగ్గి రూ.578.55 వద్ద ట్రేడవుతోంది. గత నెలలో దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ రుణదాత అయిన ఎస్‌బిఐ తన విదేశీ వ్యాపార వృద్ధికి నిధులు సమకూర్చడానికి 10 బిలియన్ డాలర్ల గ్లోబల్ మీడియం నోట్ ప్రోగ్రామ్ కింద 750 మిలియన్ డాలర్లను సేకరించింది. గ్లోబల్ ఇన్వెస్టర్ల నుంచి గాంధీనగర్ లోని ఐఎన్ఎక్స్ గ్లోబల్ సెక్యూరిటీస్ మార్కెట్ (జిఎస్ఎం), జిఐఎఫ్‌టి ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ (ఐఎఫ్ఎస్‌సి) వద్ద ఈ ఫండ్ సేకరించబడింది. ఆఫ్‌షోర్ వ్యాపార వృద్ధికి నిధులు సమకూర్చడానికి ఎస్‌బిఐ తన లండన్ బ్రాంచ్ ద్వారా బాండ్‌లను జారీ చేసింది. ఇది ఇండియాలోని అతిపెద్ద బ్యాంకుపై బలమైన పెట్టుబడిదారుల విశ్వాసాన్ని ప్రదర్శించింది. ఇది ఈ యేడాది చేపట్టే విదేశీ కరెన్సీ బాండ్ జారీకి బలమైన పైప్‌లైన్‌కు మార్గం సుగమం చేస్తుందని బ్యాంకు భావిస్తోంది.




## విడుదలకు రెడీ అవుతున్న మారుతి 'ఎంపివి'

**ముంబై, జూన్ 9:** రోజు రోజుకి దేశీయ మార్కెట్లో విడుదలవుతున్న కొత్త వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇటీవల జిమ్నీ ఆఫ్-రోడర్ విడుదల చేసిన మారుతి సుజుకి వచ్చే నెలలో మరో ఎంపివి విడుదల చేయడానికి సన్నద్ధమవుతోంది. మారుతి సుజుకి 2023 జులై 5న విడుదల చేయనున్న సరికొత్త ఎంపివి పేరు 'ఎంగేజ్'. ఇది ఇప్పటికే ప్రజాదరణ పొందుతున్న టయోటా ఇన్నోవా హైక్రాస్ మాదిరిగానే తప్పకుండా మంచి అమ్మకాలు పొందే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇది జులై చివరి నాటికి నెక్సా డీలర్‌షిప్‌ల ద్వారా అమ్మకానికి రానున్నట్లు తెలిసింది. మారుతి సుజుకి విడుదల చేయనున్న ఎంగేజ్ భిన్నమైన డిజైన్ కలిగి చూడగానే ఆకర్షించే విధంగా ఉంటుంది. ఈ ఎంపివి ముందు భాగంలో హానీ కూంబ్ మెష్ గ్రిల్, గ్రిల్ మధ్యలో క్రోమ్ బార్‌లు, ఇరువైపులా హెడ్‌ల్యాంప్‌లు ఉండనున్నాయి. ఫ్రంట్ బంపర్ ట్వీక్‌చేసిన విధంగా కనిపిస్తుంది. స్కిడ్ ప్లేట్ మాదిరిగా కనిపించేలా చేయడానికి ఫాక్స్ బ్రష్డ్ అల్యూమినియం ఫినిషింగ్ పొందుతుంది. కంపెనీ దీనికి సంబంధించిన చాలా వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. మారుతి సుజుకి కొత్త ఎంపివి టిఎన్‌జిఎ-సి ఆర్కిటెక్చర్ ఆధారంగా తయారవుతుంది. కావున ఇన్నోవా హైక్రాస్‌లో కనిపించే నాచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ అండ్ స్ట్రాంగ్-హైబ్రిడ్ పెట్రోల్ ఇంజిన్‌లు ఇందులో ఉండే అవకాశం ఉంటుంది. పెర్ఫామెన్స్ కూడా ఉత్తమంగా ఉంటుందని భావిస్తున్నాం.



# యూరోజోన్‌లో మాంద్యం..

## వాణిజ్యం

**యూరోజోన్, జూన్ 9:** మొన్నటి వరకు అమెరికా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను వణికించగా, ఇప్పుడు ఐరోపా వల్ల ఆందోళనలు మొదలయ్యాయి. తాజాగా యూరోపియన్ జోన్‌లోని 20 దేశాలు మాంద్యంలోకి జారుకున్నాయి. ఐరోపా ఆర్థిక వ్యవస్థ జనవరి నుంచి మార్చి మధ్యకాలంలో దాదాపు 0.1శాతం క్షీణించటం ఇప్పుడు ప్రపంచ దేశాలను కుదిపేస్తోంది. ఇదే సమయంలో అక్కడ ద్రవ్యోల్బణం కారణంగా పెరుగుతున్న ధరలతో ప్రజలు తన డబ్బు ఖర్చు చేయడాన్ని తగ్గించారని తెలుస్తోంది. ఇది రానున్న కాలంలో మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. వరుసగా రెండో త్రైమాసికంలో ఆర్థిక తిరోగమనం ఇబ్బందులను సూచిస్తోందని వారు అంటున్నారు. ప్రధానంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ప్రపంచ బ్యాంకింగ్ సంక్షోభం, భారీగా పెరిగిన ద్రవ్యోల్బణం, పెరిగిన ఇంధన వ్యయాలు వంటి అంశాలు యూరోపియన్ దేశాలకు అతిపెద్ద సవాళ్లను తెచ్చిపెట్టాయి. ఇవి వారి ఆర్థిక వ్యవస్థను భారీగా దెబ్బతీస్తున్నాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, యూరోపియన్ దేశ్శాల మాంద్యం ప్రభావం భారత్‌పై కూడా ఉండడం. యూరోజోన్‌లో డిమాండ్ తగ్గితే దేశ ఎగుమతులు కూడా తగ్గుతాయి. దీని ప్రభావం ఉపాధి కల్పనపై కూడా కనిపిస్తుంది.



యూరోపియన్ మాంద్యం వల్ల దేశంలోని కాన్పూర్ లెదర్ ఉత్పత్తులకు డిమాండ్ రెండు నెలలుగా దాదాపు 25శాతం పడిపోయింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.7వేల కోట్ల విలువైన లెదర్ ఎగుమతులు జరిగాయి. ఇదే క్రమంలో ఇంజినీరింగ్, ప్లాస్టిక్, టెక్స్‌టైల్, రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు కూడా 20శాతం మేర క్షీణించాయి. అలాగే మీరట్ నుంచి ఎగుమతయ్యే చేనేత, హస్తకళ మరియు క్రీడా వస్తువుల ఎగుమతులు 25-30శాతం మేర ప్రభావితమ య్యాయి. అలాగే సహరాన్ పూర్ చెక్క బొమ్మల వ్యాపారం 25శాతం, మొరాబాద్ హస్తకళల వ్యాపారం 30 శాతం, ఆగ్రా రాతి హస్తకళల వ్యాపారం 30శాతం, జార్ఖండ్ నుంచి జరిగే వస్త్ర పరిశ్రమ ఉత్పత్తుల ఎగుమతి 5-8శాతం మేర ప్రభావితం అయ్యాయి. వీటన్నింటితో పాటు ప్రధానంగా భారత ఐటి పరిశ్రమ ఎక్కువ శాతం ఎగుమతులను యూరోపియన్ మార్కెట్లకు అందిస్తుంది. ఐటి ఎగుమతుల్లో 90శాతం అమెరికా, యూరప్ దేశాలకు ఉన్నందున ఇప్పుడు అక్కడి ఆర్థిక వ్యవస్థలు దిగజారడం ఇక్కడి వారిని ఆందోళనలకు గురిచేస్తోంది. ఇప్పటికే గడ్డుకాలం ఎదుర్కొంటున్న టెక్కీలు రానున్న కాలంలో మరిన్ని ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుందని అంచనాలు చెబుతున్నాయి.

## వారాంతంలో స్టాక్ సూచీలకు నష్టాలే

**ముంబై, జూన్ 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల మధ్య మార్కెట్లు లాభాలతో ప్రారంభమయ్యాయి. కానీ కాసేపటికే ఊగిసలాట ధోరణిలోకి జారుకున్నాయి. మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు ఎక్కువవడంతో పూర్తిగా నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 223.01 పాయింట్లు క్షీణించి 62,625.63 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 71.15 పాయింట్లు నష్టపోయి 18,563.40 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎల్అండ్‌టి, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్‌సిమెంట్స్, టాటామోటార్స్, ఎన్‌టిపిసి, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. టాటాస్టీల్, ఎస్‌బిఐ, హిందుస్థాన్‌యూనిలీవర్, ఇన్ఫోసిస్,ఐటిసి, ఏసియన్‌పెయింట్స్, టిసిఎస్, కోటాక్‌మహీంద్రాబ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు క్షీణించాయి. తమిళనాడులో కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించినట్లు గ్రీన్‌ల్యామ్ ప్రకటించింది. పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకుంటే ఇక్కడ యేటా రూ.400కోట్ల ఆదాయం సమకూరుతుందని పేర్కొంది. కంపెనీ షేరు శుక్రవారం 20శాతం పెరిగి రూ.482.45 వద్ద నిలిచింది.



## రిటర్న్ టు ఆఫీస్.. గూగుల్ వార్నింగ్

**న్యూఢిల్లీ, జూన్ 9:** వారానికి మూడు రోజులు ఆఫీసులకు వచ్చి తీరాల్సిందే అంటూ సెర్చింజన్ దిగ్గజం గూగుల్ ఉద్యోగులకు ఆదేశాలు జారీచేసిన విషయం విదితమే. అయితే ఈ ఆదేశాల పట్ల ఉద్యోగులు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఉద్యోగులు ఒక ప్రకటన విడుదల చేశారు. రాత్రికి రాత్రే ఉద్యోగుల పనితీరు వృత్తి నైపుణ్యాన్ని అవమానపరిచేలా అస్పష్టమైన అటెండెన్స్ ట్రాకింగ్ పద్ధతులకు అనుకూలంగా మారిపోవడం విచారకరం అంటూ గూగుల్ ఉద్యోగి క్రిస్ ష్మిత్ పేర్కొన్నారు. గూగుల్ మాతృ సంస్థ అల్ఫాబెట్‌కు చెందిన కొంతమంది కాంట్రాక్ట్, ప్రత్యక్ష ఉద్యోగుల తరపున ఆయన ఈ ప్రకటన జారీచేశారు. వారానికి కనీసం మూడు రోజులు ఆఫీసులో భౌతికంగా హాజరయ్యేలా మార్చిలో గూగుల్ తన హైబ్రిడ్ వర్క్ పాలసీకి అప్‌డేట్ చేసింది. తాజాగా వారానికి మూడు రోజులు ఆఫీస్‌కు రాకుంటే చర్యలు తప్పవని గూగుల్ ఇటీవల ఉద్యోగులకు గూగుల్ హెచ్చరించింది. అంతేకాకుండా రిటన్ టూ ఆఫీస్ పాలసీకి విరుద్ధంగా వ్యవహరించే ఉద్యోగులకు పేలవమైన పెర్ఫామెన్స్ రివ్యూ ఇవ్వనున్నామని, హైబ్రిడ్ వర్క్ మోడల్‌ను అనుసరించని ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవని అల్టిమేటం జారీ చేసింది.




## 2వేల నోట్ల మార్పిడికి గడువు పెంచలేం..

**ముంబై, జూన్ 9:** రూ.2వేల నోట్లపై ఆర్‌బిఐ మరోసారి కీలక ప్రకటన చేసింది. 50 శాతం రూ.2వేల నోట్లు వెనక్కి వచ్చాయని తెలిపింది. 85శాతం డిపాజిట్ల రూపంలో, 15 శాతం క్యాష్ బదలీ రూపంలో వెనక్కి వచ్చాయని పేర్కొంది. మార్పిడికి గడువు పెంచే అవకాశాలు లేవని మరోసారి స్పష్టం చేసింది. కేవలం ఎన్ఆర్ఐలకు మాత్రమే వెసులుబాటు కల్పించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కాగా రెండు వేల రూపాయల నోట్లను మార్కెట్ చలామణీ నుంచి ఉపసంహారించుకుంటున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించాక, పింక్ నోట్ డిపాజిట్లు బ్యాంకులను ముంచెత్తాయి. మార్చుకోవడానికి ఈ యేడాది సెప్టెంబరు 30వ తేదీ వరకు ఆర్‌బిఐ గడువు ఇచ్చింది. అయితే ఇటీవల గడువు పెంచే అవకాశాలు ఉన్నాయని పలు మీడియా ఛానళ్లలో వార్తలు ప్రచురితం అవుతుండడంతో ఆర్‌బిఐ స్పందించి ఎట్టి పరిస్థితుల్లో గడువు పెంచే అవకాశం లేదని తేల్చి చెప్పింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.